Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 233 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,గురువారం18-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# దంచికొట్టిన వాన.. హైదరాబాద్ ఆగమాగం

**హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా 9సెం.మీ.లకుపైగా కురవడంతో నగర రోడ్లు జలాశయాలుగా మారాయి. ము ఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, బేగంపేట్, శేరిలింగంపల్లి, బాలానగర్ ప్రాంతాల్లో 9 సెం.మీ.లకు పైగా వర్షం భారీగా కురిసింది.దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయా యి. ట్రాఫిక్ తీవ్ర సమస్యగా మారింది. సా.4గంటల నుంచి శివారు ప్రాంతాల్లో వర్షం కురవగా, కోర్ సిటీలో 6.30 గంటల నుంచి కురుస్తూ.. రాత్రి 9 గం.ల నుండి భారీ వర్షం కారణంగా రోడ్లను వరదనీరు ముంచెత్తింది. వాహనాలు భారీగా నిలిచి ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని ప్రాంతాల్లో జనం ఇండ్లకే పరిమితమయ్యారు. ప్రధాన రహదారులు మొదలుకొని అంతర్గత రహదారులు చెరువులను తలపించాయి. అత్యధికంగా శేరిలింగంపల్లిలో 12.6సెం.మీ.లు కురియగా సికింద్రాబాద్‌లో 10.2 సెం.మీటర్లు, బేగంపేటలో 8.7 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సికింద్రాబాద్ మనోహర్ థియేటర్ వద్ద రహదారిపై వరద నీరు పొంగిపొర్లింది. ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లోని గాంధీనగర్‌లో వరద నీటిలో ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. మియాపూర్ 6.65 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. వర్కింగ్ డే కావడంతో కార్యాలయాల నుండి ఇండ్లకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కెబిఆర్ పార్కు, లింగంపల్లి, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, బోయిన్‌పల్లి, అల్వాల్, కొంపల్లిలో భారీగా వర్షం కురవడంతో వాహనదారులు గంటల తరడఃబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. మాదాపూర్, హైటెక్ సిటీ మార్గంలో భారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ సమస్య తలెత్తింది.**

- గ్రేటర్‌లో అనేక చోట్ల భారీ వర్షం
- శేరిలింగంపల్లిలో అత్యధికంగా 12.6 సెం.మీటర్ల వర్షపాతం
- కొన్ని గంటల్లోనే కురిసిన కుండపోతతో జలమయమైన రహదారులు
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

మియాపూర్ రైల్ అండర్ బ్రిడ్జీ వద్ద వరదనీరు చేరడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. డీఆర్ఎఫ్ మాన్సున్ టీమ్స్ రంగంలోకి దిగాయి. వర్షపునీరు చేరిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. వర్షం కారణంగా అత్యవరమైతే హైడ్రా హెల్ప్ లైన్ నెంబర్ కి 9000113667 సంద్రించాలని అధికారులు చెబుతున్నారు. అలాగే జీహెచ్ఎంసీ హెల్ప్ లైన్ నెంబర్ 040౹21111111 ని కూడా సంప్రదించాలని కోరారు.

**అప్రమత్తంగా ఉండండి : సిఎం**

హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. చాలా చోట్ల రోడ్లపై నీళ్లు నిలిచాయని, ట్రాఫిక్‌కు అంతరాయం ఉన్న చోట్ల వెంటనే పోలీస్ హైడ్రా, ట్రాఫిక్ విభాగాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, నాలాలు ఉన్న చోట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని



సిఎం సూచించారు. జిహెచ్ఎంసి, విద్యుత్ విభాగాల అధికారులు వర్షం ఎక్కువ కురిసిన ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు.వాతావరణ శాఖ లెక్కల ప్రకారం, నగరంలో అత్యధికంగా మియాపూర్‌లో 9.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత లింగంపల్లిలో 8.2 సెం.మీ., హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో 8.1 సెం.మీ., గచ్చిబౌలిలో 6.6 సెం.మీ., చందానగర్‌లో 6.4 సెం.మీ. వర్షపాతం కురిసినట్లు అధికారులు తెలిపారు.పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతోనే ఈ భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. మరోవైపు, జీహెచ్ఎంసీ యంత్రాంగం అప్రమత్తమైంది. అత్యవసర సహాయక బృందాలు రంగంలోకి దిగి, రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను చేపట్టాయి. ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని, మ్యాన్‌హోల్స్ వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పి కొట్టాలి

హైదరాబాద్: రజాకార్ల ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ రాజ్యం భారత్ లో కలిసిందని, ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం అని కొనియాడారు. సర్దార్ పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకున్నారని, ఆపరేషన్ పోలో సర్దార్ పటేల్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించారని ప్రశంసించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మమార్గంలోనే నడుస్తామని, జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పి కొట్టాలని రాజ్ నాథ్ సింగ్ సూచించారు.పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్



సిందూర్ లో మన సైనికులు సత్తా చాటారని, పహల్గాంలో మతం పేరు అడిగిమరీ చంపిన వారికి బుద్ధి చెప్పామని అన్నారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చామని, ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని

మిగతా 2లో

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

- 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం
- పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం



తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్

మిగతా 2లో

# ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి : నిర్మలా సీతారామన్



ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08

మిగతా 2లో



# వారిని జైలుకు పంపండి..

న్యూఢిల్లీ : ఏటా శీతాకాలంలో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుతోన్న విషయం తెలిసిందే. అదే సమయంలో పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడం దీనికి ఓ కారణమనే వాదనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీనికి పాల్పడుతున్న కొంతమందిని జైలుకు పంపితేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టు అవుతుందని వ్యాఖ్యానించింది. ఈ అంశంపై అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ మాట్లాడుతూ పంట వ్యర్థాలను తగలబెట్టకుండా ఉండేందుకు రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు తెలిపారు. అయినప్పటికీ ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల మీదుగా వెళ్లే సమయంలో కాకుండా మిగిలిన సమయాల్లో

మిగతా 2లో

# అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం: పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రతేక్య రాష్ట్రం కోసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అని అన్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు



# నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎన్నో దారుణాలు: మోడీ

భోపాల్: నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్రమోడీ గుర్తు చేశారు. బుధవారం మధ్యప్రదేశ్ లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచనదినం నిర్వహిస్తున్నాం " అని మోడీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు.ఆపరేషన్ సిందూర్‌పై

మిగతా 2లో

# జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పి కొట్టాలి

హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు.సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైనిక అమరవీరుల స్తూపానికి, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ, నిజాం పాలనలో రజాకార్ల దుశ్చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసిన చారిత్రాత్మక సందర్భానికి సెప్టెంబర్ 17వ తేదీ ఒక గుర్తుగా నిలుస్తుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సమర్థ నాయకత్వం కారణంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని ఆయన గుర్తుచేశారు. నిజాం పాలనలో రజాకార్లు పాల్పడిన అకృత్యాలు అసంఖ్యాకమని, వారి ఆగడాలతో విసిగిపోయిన ప్రజలు తిరుగుబాటు చేశారని ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' దేశ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయమని, ఆనాడు నిజాం రాజు ఓటమిని అంగీకరించి సర్దార్ పటేల్ ముందు తలవంచారని ఆయన గుర్తు చేశారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అనేక రాజ్యాలు ఉండటం వల్ల దేశ సమైక్యతకు ఆటంకం ఏర్పడిందని రాజ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. అయితే, అఖండ భారత్ నినాదంతో సర్దార్ పటేల్ ముందుకు సాగి సంస్థానాలను విలీనం చేశారని ఆయన కొనియాడారు.

# నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎన్నో దారుణాలు: మోడీ

అణుముప్పులకు నవ భారతం భయపడదని మోడీ అన్నారు. "ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మనబలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదు" అని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్టు నాడు కథనాలు వచ్చాయి.తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించారు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోడీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోడీ.. స్వస్థ్ నారీసశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్యసేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. మధ్య ప్రదేశ్ లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ పథకం మహిళలకు గొప్ప వరమని, ఈ పథకం మధ్యప్రదేశ్‌లోని వివిధ వర్గాలకు చాలా ఉపయోగమని, ఈ పథకం వల్ల చేనేత కార్మికులు ఎంతో లబ్ధి పొందుతున్నారన్నారు. పిఎం మిత్ర పార్కుతో రైతులూ పలు విధాలుగా ప్రయోజనం పొందుతున్నారని, ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని మోడీ వివరించారు. మహిళ సాధికారత కోసమే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం తీసుకొచ్చామన్నారు. ప్రమాదకరమైన వ్యాధుల నుంచి మహిళలను రక్షించాలన్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని, సర్దార్ వల్లబాయ్ పటేల్ ఎంతో ధైర్యసాహసాలు చూపించి దేశంలో విలీనం చేశారన్నారు. నిజాం అకృత్యాల నుంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించిందన్నారు. దేశాన్ని ఐక్యం చేసేందుకు హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నామని, దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని మోడీ కొనియాడారు.

# అక్రమాస్తుల కేసు..
# చంచల్‌గూడ జైలుకు చేవెళ్ల విద్యుత్ శాఖ ఎడిఇ

కి 14 రోజుల రిమాండ్, చంచల్‌గూడ జైలుకు తరలింపు

అక్రమాస్తులు 200 కోట్లకు పైనే.. రిమాండ్ రిపోర్టులో వెల్లడి

మన తెలంగాణ/హైదరాబాద్: విద్యుత్తు శాఖ ఎడిఇ అంబేద్కర్ సన్నిహితులు, బినామీల ఇళ్లలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. చేవెళ్ల విద్యుత్తు శాఖ ఎడిఇ రాజేష్ ఇంట్లో ఎసిబి అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. అయితే ఈ సోదాల్లో రాజేష్ ఇంట్లోని బాత్ రూంలో ఇరవై లక్షల రూపాయల నగదును ఎసిబి అధికారులు కనుగొన్నారు. వాటిని సీజ్ చేశారు. నిన్న విద్యుత్తు శాఖ ఎడిఇ అంబేద్కర్ ఇంట్లోనూ, ఆయన కుటుంబసభ్యులు, సన్నిహితులు, బినామీల ఇళ్లలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిం చిన నేపథ్యంలో అనేక అక్రమాస్తులు బయటపడ్డాయి. కోటి రూపాయల నగదు బినామీ ఇంట్లో పట్టుబడింది. దీంతో ఎసిబి అధికారులు మరికొం దరు బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు.మణికొండ విద్యుత్ శాఖ ఎడిఇ అధికారి అంబేద్కర్‌ను ఎసిబి అధికారులు నాంపల్లి ఎసిబి కోర్టు జడ్జి ఎదుట హాజరుపర్చారు. అంబేద్కర్‌కు న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధిం చడంతో ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అంబేద్కర్ ఆయన బంధువుల ఇళ్లలో 15 చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహిం చారు. అంబేద్కర్‌కు హైదరాబాద్‌లో ఆరు ప్లాట్లు, గచ్చిబౌలిలో ఐదంతస్తుల భవనం, వెయ్యిగజాల స్థలం, సూర్యాపేటలో పదెకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. అంబేద్కర్ ఇంట్లో బంగారం, బ్యాంకులో రూ.78 లక్షల ఉన్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అంబేద్కర్‌ను మంగళవారం అరెస్టు చేశారు. బుధవారం ఉదయం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు.



ఎడిఇ అధికారి అంబేద్కర్ రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలను పోలీసులు పొందుపర్చారు. ఎడిఇ అంబేద్కర్ అక్రమాస్తులు 200 కోట్లకు పైగా ఉన్నట్టు గుర్తించినట్లు స్పష్టపర్చారు. అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్ల 2.58 కోట్ల రూపాయల నగదు లభ్యం కావడం ఎసిబి చరిత్రలో ఇంత మొత్తం లో డబ్బు దొరకటం మొదటిసారని పోలీసులు వెల్లడిం చారు. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అంబేద్కర్ కెమికల్ ఫ్యాక్టరీని నెలకొల్పాడని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

సూర్యాపేటలో అమ్ధర్ కెమి కల్స్‌ను రెండు సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేసి కెమికల్స్ పేరుతో ఇథనాల్ తయారీ చేస్తున్నారు. దీనికి అంబేద్కర్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్నారు. అంబేద్కర్ అధిక పనులు బినామీలతోనే చేయించారు. బినామీలకు కాంట్రాక్టులు పనులు ఇప్పించి పని మొత్తం తానే చూసుకున్నాడు. కొన్ని నెలల క్రితమే అంబేద్కర్ పై విజిలెన్స్ విచారణ కూడా జరిగింది. గతంలో జిహెచ్ఎంసిలో ఎఇగా పనిచేసిన అంబేద్కర్ డిస్కంలో పటాన్ చెరు, కెపిహెచ్‌బి, గచ్చిబౌలిలో పనిచేయటంతో అధిక మొత్తంలో అక్రమ ఆస్తులు కూడా అర్జించారని ఆరోపణలున్నాయి. ఐటి కారిడార్‌లో వైరస్ బిల్డిం గ్‌లకు విద్యుత్ కనెక్షన్ల జారి సమయంలో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నట్లు ఫిర్యాదులొచ్చాయి. కనెక్షన్ ఇచ్చేందుకు లోడ్ సరిపోదని సాకు చెబుతూ వారి వద్ద నుంచి కోట్లలో లంచం తీసుకున్నట్టు ఆరోపణలున్నాయి. పలుమార్లు అంబేద్కర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. వట్టినాగులపల్లిలో వివాదంలో ఉన్న వెంచర్కు కనెక్షన్ ఇవ్వద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్న బేఖాతారూ చేసినట్లు ఫిర్యాదులొచ్చాయి.

# అమెరికా నేతలు అవినీతిపరులు..
# పాక్ మంత్రి షాకింగ్ కామెంట్స్

ఇస్లామాబాద్: ఓ పక్క పాక్ ప్రధాని సెహబాజ్ షరీఫ్ అమెరికా పర్యటనకు రంగం సిద్ధం చేసుకుంటుంటే.. మరోవైపు ఆయన మంత్రివర్గ సభ్యులు మాత్రం అగ్రరాజ్యాన్ని ఇరుకున పడేస్తున్నారు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా నేతలు అవినీతి పరులని, వారు ఇజ్రాయెల్ నుంచి లంచాలు స్వీకరిస్తున్నారని ఆరోపించారు. పాక్‌కు చెందిన జియో టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ " మేము లంచాలు స్వీకరించామని తీవ్ర అపవాదులు ఎదుర్కొన్నాం. కానీ అమెరికా రాజకీయ నాయకులు ఇజ్రాయెల్ నుంచి బహిరంగంగానే లంచాలు తీసుకున్నారు. అదే నేను లంచం స్వీకరించాల్సి వస్తే%ో% ఎక్కడో చాటుగా తీసుకుంటాను. మేము నిందలు మోశాం. కానీ వారు బహిరంగంగానే చేస్తున్నారు" అని అన్నారు. అమెరికా మిలిటరీ అధికారులు, ప్రతినిధుల సభ సభ్యులు, ఉన్నత స్థాయి పాలకులు తాము ఇజ్రాయెల్ నుంచి నిధులు అందుకున్నట్టు అంగీకరించారన్నారు.

మరోవైపు పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్‌దార్ ఏకంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకే షాక్ ఇచ్చారు. భారత్ ఎప్పుడూ మూడోదేశం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదన్నారు. ఆయన అల్ జజీరాతో మాట్లాడుతూ " మూడో పక్షం పాత్ర ఉన్నా మేము ఏమీ అనుకోం. ఇది ద్వైపాక్షిక అంశమే అని భారత్ పేర్కొంది. సరే ఏ చర్చలు జరిగినా ఉగ్రవాదం, వాణిజ్యం, జమ్ముకశ్మీర్‌పై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉంది " అని పేర్కొన్నారు. " మే 10వ



తేదీన సీజ్ ఫైర్ ఆఫర్ వచ్చిన వేళ.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్ పాక్ చర్చలు తటస్థ వేదికగా జరుగుతాయన్నారు. కానీ జులై 25న దీనిపై నేను మళ్లీ ఆయనను ప్రశ్నించాను. దీనికి రూబియో స్పందిస్తూ భారత్ ద్వైపాక్షిక అంశంగానే దీనిని చూస్తోందని తేల్చి చెప్పింది " అని పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసి మునీర్ త్వరలోనే అమెరికాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో పాక్ మంత్రుల ప్రకటనలు వారిని ఇబ్బందుల్లో పడేసే అవకాశం ఉంది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సర్కార్ సంకల్పం: పిసిసి చీఫ్

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ప్రకాశం హాలులో జరిగిన మహిళా సాధికారత సమావేశానికి మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పరంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి కార్పోరేషన్ల నుంచి కుట్టు మిషన్ల ఇప్పించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు మదర్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఇలాంటి సంస్థలను నడిపించడం అంత తేలికైన విషయమేమీ కాదని ఆయన తెలిపారు. హైదరాబాద్ విలీనం రోజున ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టినందుకు అభినందిస్తున్నానని అన్నారు. జనహిత పాదయాత్రలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల, మహిళల కళ్ళలో చూసిన ఆనందం గురించి తాను మాటల్లో చెప్పలేనని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ఆయన చెప్పారు. చదువుకున్న వారి జీవితం కలర్ టివీ వంటిదని, నిరక్షరాస్యుల జీవితం బ్లాక్ అండ్ వైట్ వంటిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

కృష్ణా హెూటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయపార్టీని ప్రారంభించారు. తన పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్‌పి)ని ఏర్పాటుచేశారు. తాజ్ కృష్ణా హెూటల్‌లో నిర్వహించిన సభా కార్యక్రమంలో పలువురు బిసి ప్రముఖుల సమక్షంలో కొత్త రాజకీయ పార్టీ పేరును ప్రకటించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని కూడా ముద్రించారు. కాషాయం, ఆకుపచ్చ రంగుల్లో ఉన్న జెండాపై రెండు కంకుల మధ్య కార్మిక చక్రంలో పిడికిలి గుర్తు ఉంది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టిఆర్‌పి విధి విధానాలు, పార్టీ జెండా ప్రాధాన్యతను సభకు వివరించారు. ఈ సమావేశానికి రిటైర్డ్ డిజిపి, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ(ఎఐబిఎస్పీ) జాతీయ సమన్వయకర్త డాక్టర్ జె.పూర్ణచంద్రరావు, ప్రొఫెసర్ మురళీ మనోహర్, విజిఆర్ నారగోని తదితరులు పాల్గొన్నారు.స్థాపించిన కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావం ఒక సంచలనమని, తమిళనాట పెరియార్ తరహాలో సంచలనాత్మక రాజకీయాలు చేస్తారని రిటైర్డ్ డిజిపి, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ(ఎఐబిఎస్పీ) జాతీయ సమన్వయకర్త డాక్టర్ జె.పూర్ణచంద్రరావు అన్నారు. బుధవారం తాజ్ కృష్ణ హెూటల్‌లో తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్‌పి) ఆవిర్భావ సభలో ఆయన పాల్గొన్నారు. టిఆర్‌పి పార్టీ జెండా ఆవిష్కరించి విధి విధానాలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సభకు వివరించారు. ప్రొఫెసర్ మురళీ మనోహర్, విజిఆర్ నారగోనితో పాటు పలువురు ప్రముఖులు పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భావజాలం, బ్రాహ్మణవాదం, అగ్రకుల ఆధిపత్యాలకు వ్యతిరేకంగా ద్రావిడ కళగాన్ని పెరియార్ ఎనబై ఏళ్ల క్రింత ప్రారంభించారని, దాని నుంచే డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలు పుట్టాయని తెలిపారు. ఈ పార్టీల నేతృత్వంలో బిసిల ఏలుబడిలో తమిళనాడులో పాలన జరుగుతుందన్నారు. అందుకే తమిళనాట ఆపార్టీల నేతృత్వంలో బిసిల ఏలుబడిలో సమర్ధవంతమైన పరిపాలన జరుగుతుందన్నారు. బిసిల నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వంలో అన్ని కులాలకు ప్రాతినిధ్యం లభించిందని తెలిపారు. తమిళనాట పెరియార్ సృష్టించిన సంచలనాత్మక రాజకీయాలను తీన్మార్ మల్లన్న తెలంగాణలో తీసుకువస్తారన్న విశ్వాసం తనకెంతో ఉందన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్రంలో స్థితిగతులను మారుస్తుందన్న నమ్మకం ఉందని తెలిపారు. ఏ ఒక్కరినీ తక్కువగా చూడడంలేదని, అదే తెలంగాణ రాష్ట్రాన్ని చూస్తే కేవలం వందకు ఐదుగురు మాత్రమే ఉన్న కులాల వారే పాలకులుగా ఉన్నారని వివరించారు. మనం ఎవ్వరికీ వ్యతిరేకం కాదంటే రాజకీయం నడవదు, 95 శాతం ఉన్న ప్రజానీకం ఏకం కావాల్సిన అవసరం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఒక పార్టీ మరొక పార్టీకి వ్యతిరేకం, ఒకరినొకరు యుద్ధం చేసుకుంటూ సంక్షేమం, అభివృద్ధి పేరుతో రాష్ట్ర సంపదను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. మన దేశానికి అసలైన సమస్య కుల పెత్తందారీతనమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే మనం ఎవరి మీద పోరాటం చేస్తున్నామో అనేది స్పష్టంగా ప్రజలకు చెప్పగలగాలి, చెప్పే ధైర్యం మన తీన్మార్ మల్లన్నకు ఉంది అని ఆయన వెల్లడించారు.

## ప్రజలపై భారం తగ్గించేందుకే
## జిఎస్టి : నిర్మలా సీతారామన్

లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పు, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టుకున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

## వారిని జైలుకు పంపండి..

పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పారనే కథనే రైతులు మళ్లీమళ్లీ చెప్తున్నారని న్యాయస్థానానికి వెల్లడించారు. దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఫలితం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు రైతులకు శిక్ష, జరిమానా విధించాలనే కోణంలో ఎందుకు ఆలోచించట్లేదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారు కాబట్టి వారు ప్రత్యేకమైనవారని, అలా అని పర్యావరణాన్ని పాడు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా అని ప్రశ్నించింది. కొంతమందిని జైలుకు పంపితేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టు అవుతుందని తెలిపింది. పర్యావరణాన్ని కాపాడాలనే నిజమైన ఉద్దేశం మీకు ఉంటే ఇటువంటి చర్యలకు ఎందుకు దూరంగా ఉంటారని అధికారులను ప్రశ్నించింది. కొన్ని రాష్ట్రాల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపై న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో శీతాకాలంలో గాలి నాణ్యత దారుణంగా పడిపోతుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారుతోంది. దీనిపై కొంతకాలంగా సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది.

## హైదరాబాద్‌లో ఐటి దాడుల కలకలం

**బంగారం దుకాణ దారులే లక్ష్యంగా హైదరాబాద్, వరంగల్‌లో ఐటీ సోదాలు**

**వాసవి రియల్ ఎస్టేట్ సంస్థలోనూ ఐటీ సోదాలు**




హైదరాబాద్: హైదరాబాద్ లో ఐటీ దాడులు కలకలం రేపాయి. బంగారం హెూల్‌సేల్ వ్యాపారం చేసే బిజినెస్‌మెన్‌లే టార్గెట్‌గా ఐటి దాడులు నిర్వహించారు. బుధవారం ఉదయమే నగరంలోని పలు ప్రాంతాలలో బంగారు వ్యాపారాల ఇండ్లపై ఐటి శాఖ అధికారులు దాడులు చేశారు. బంగారం హెూల్‌సేల్ లావాదేవీలపై ఆరాతీశారు. కొనుగోలు అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బంగారం వ్యాపా రంపై దాఖలు చేసిన ఐటీ రిటర్న్ వివరాలు తీసుకున్నారు. గత ఐదేళ్లుగా దాఖలు చేసిన ఐటీ రిటరన్స్ పై పలు అనుమానాలు అధికారులు క్యాప్స్ గోల్డ్ కంపెనీలో సోదాలు నిర్వహించారు. మొత్తం పదిహేను చోట్ల ఈ తనిఖీలను బృందాలుగా విడిపోయి ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయపు పన్ను భారీగా ఎగవేశారన్న ఆరోపణలపై ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలిసింది.హైదరాబాద్, వరంగల్, విజయవాడ ప్రాంతాల్లో ఉన్న క్యాప్స్ గోల్డ్ కంపెనీల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏకకాలంలో పదిహేను ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. భారీగా పన్ను ఎగవేతకు పాల్పడటమే కాకుండా తప్పుడు లెక్కలను చూపుతూ ఆదాయ పన్ను రిటర్న్ దాఖలు చేశారన్న ఆరోపణలపై ఈ సోదాలు చేశారు. బంజారా హిల్స్ లోని క్యాప్స్ గోల్ ప్రధాన కార్యాలయంలో ఐటీ సోదాలలో పెద్ద ఎత్తున ఐటీ చెల్లింపుల్లో అవకతవకులు పాల్పడ్డట్టు అధికారులు గుర్తించారు. బ్లాక్ మార్కెట్ నుంచి బంగారం కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నట్లు ఐటి సంస్థ గుర్తించింది. పెద్ద మొత్తంలో బంగారం బ్లాక్ మార్కెట్లో అమ్ముతు న్నట్లు గుర్తించింది. క్యాప్స్ స్పాట్ పేరుతో బులియన్ ట్రేడింగ్ చేస్తున్న క్యాప్స్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బంగారం, వెండి హెూల్ సేల్ మార్కెట్లో క్యాప్స్ గోల్డ్ ది అత్యధిక వాటా. సికింద్రాబాద్‌లోని సోమసుందరం స్ట్రీట్‌లోని క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న ఐటి సోదాలు జరిపింది.క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో ఐటి శాఖకు చెందిన మూడు టీమ్ లు డైరెక్టర్ శ్రీనివాస్ నిర్వహిస్తున్న క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో సోదాలు చేసింది. గతంలో నోట్ల మార్పిడి సందర్భంలోనూ ఐటీ శాఖ సోదాలు నిర్వహించింది. క్యాప్స్ గోల్డ్ చైర్మన్ చంద్ర పరమేశ్వర్ ఇంట్లో కూడా ఐటి శాఖ సోదాలు నిర్వహించింది. మరోవైపు వాసవి రియల్ ఎస్టేట్ సంస్థపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వాసవి సంస్థ క్యాప్స్ గోల్డ్ అనుబంధంగా ఉన్నట్లు ఐటి గుర్తించింది. ఈ క్రమంలోనే సోదాలు జరిగాయి. వాసవి సంస్థలో డైరెక్టర్‌గా ఉన్న అభిషేక్, సౌమ్య కంపెనీలపై కూడా ఐటి సిబ్బంది దాడులు నిర్వహించింది. క్యాప్స్ గోల్డ్‌కు కూడా అభిషేక్, సౌమ్య డైరెక్టర్‌గా ఉన్నారు. వాసవికి సంబంధించిన 40 కంపెనీలకు సంబంధించిన దానిపై ఆరా తీస్తున్నారు. వాసవి రియల్ ఎస్టేట్ గ్రూప్స్ పైన ఏకకాలంలో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు.

సత్యమేవ జయతే

గురువారం18 సెప్టెంబర్ 2025

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ...

### జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు నర్సంపల్లి రాజిరెడ్డి..



సత్యమేవ జయతే - గుమ్మడిదల రాష్ట్ర విమోచన దినోత్సవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు నర్సంపల్లి రాజిరెడ్డి పాఠశాల విద్యార్థులకు పళ్ళ పంపిణీ కార్యక్రమం చేపట్టారు అనంతరం మున్సిపల్ దోమడుగు పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వంలో అమలు చేస్తున్నప్పుడు వారి ఫోటోను ముద్రించాలని రాష్ట్ర ప్రభుత్వ పదాధికారులకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు రాఘవరెడ్డి, కిషోర్, కృష్ణ, పెంటారెడ్డి, సంజీవ, గణేష్, విజయ్, వీరారెడ్డి, హరికృష్ణ, సత్యనారాయణ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## 17 సెప్టెంబర్ జాతీయ జెండా ఆవిష్కరణ...



సత్యమేవ జయతే - గుమ్మడిదల తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆయా కార్యాలయాల పదాధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఉమాదేవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఆదేశాల మేరకు 17 సెప్టెంబర్ రోజున జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనందదాయకమన్నారు. పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు హాజరయ్యారు కార్యక్రమంలో తహసిల్దార్ ఏం పరమేశం, మున్సిపల్ కమిషనర్ దశరథ్ ఎస్సై లక్ష్మీకాంత రెడ్డి, ప్రభుత్వ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు....





సత్యమేవ జయతే - గుమ్మడిదల విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని విశ్వకర్మ భగవానుకు బుధవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ఆయా గ్రామాల విశ్వకర్మలు భక్తిశ్రద్ధలతో యజ్ఞం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ భగవానును దర్శించుకోవడానికి వచ్చిన భక్తులందరికీ శాలువాతో సత్కరించి భోజన తాంబూలాన్ని అందజేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విశ్వకర్మ భగవానును దర్శించుకొని ఆయన ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించామన్నారు. గ్రామ విశ్వకర్మల సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నిర్మాణానికి గ్రామ పెద్దలతో సంప్రదించి సుమారు 500 గజాల స్థలము కేటాయించే దిశగా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రవీందర్ చారి, మల్లేష్ చారి, రమేష్ చారి, దామోదర్ చారి, ఆంజనేయులు చారి, లక్ష్మణ చారి, భాస్కర్ చారి, సత్యనారాయణ చారి, బాలచారి, కృష్ణ చారి, నరసింహ చారి, భాస్కర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు: మెతుకు ఆనంద్.



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..బుధవారం జాతీయ సమైక్యతా దినోత్సవాన్నిలి పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి లో గల బి ఆర్ ఎస్ భవన్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం)లో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

# ప్రజా ఉద్యమాల పోరాట యోధుడు

# మా మెదక్ జిల్లా ముద్దు బిడ్డ.. మక్దూమ్

తెలంగాణ చరిత్రలో ప్రజా చైతన్యానికి, సామాజిక జాగృతికి, ఉద్యమ ప్రేరణకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ప్రజానాయకుడు మగ్దూం మోహియుద్దీన్. ఆయన్ని "స్ఫూర్తి ప్రధాత మగ్దూం" అని ఎందుకు పిలుస్తారో, ఆయన జీవితం పరిశీలిస్తే తేలిపోతుంది. నిజాం పాలనలో భూస్వామ్య వ్యవస్థ వల్ల నలిగిపోతున్న తెలంగాణ ప్రజలకు ఆయన గొంతుక అయ్యాడు. మతపరమైన, రాజకీయపరమైన అణచివేతల మధ్య చీకటి సమయాల్లో ప్రజలలో వెలుగుగా, ఉద్యమాలుగా మారిన వ్యక్తిత్వం మగ్దూం మోహియుద్దీన్.

మగ్దూం 1908 ఫిబ్రవరి 4న మెదక్ జిల్లా ఆందోల్ గ్రామంలో జన్మించాడు. ఆయన పూర్తి పేరు అబూసయీద్ మహ్మద్ మగ్దూం మోహియుద్దీన్. తండ్రి గౌసుద్దీన్. కుటుంబ వేరులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అజంగఢ్ ప్రాంతానికి చెందాయి. మగ్దూం ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ఆందోల్ లో, హైస్కూల్ విద్యను సంగారెడ్డిలో పూర్తిచేశాడు. అనంతరం ఇంటర్మీడియట్ ను హైదరాబాద్ లో చదివి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "ఉర్దూ నాటకాలు" అనే అంశంపై పరిశోధన వ్యాసం రాసి ఎం.ఎ. పట్టాను పొందాడు.

అంతటి విద్యాభ్యాసం సాధించడానికి మగ్దూం చేసిన కృషి అపురూపం. ఆయన తల్లిదండ్రులు పెద్దగా సంపన్నులు కాదు. కానీ చదువు మీద నమ్మకంతో, ట్యూషన్‌లు చెప్పడం, పత్రికలు అమ్మడం లాంటి పనులు చేస్తూ తన విద్యను కొనసాగించాడు. ఈ క్రమంలోనే రచనా వ్యాసంగం పట్ల మక్కువ పెరిగింది. 1933లో "పచ్చశాలువ" అనే కవితా ఖండికతో ఆయన సాహిత్య ప్రస్థానం మొదలైంది.

మగ్దూం కేవలం కవిగా మాత్రమే కాకుండా నాటక రచయితగా, నటుడిగా, పత్రికా రచయితగా పేరొందాడు. బెర్నార్డు షా నాటకం ఆధారంగా "హోష్ కె నారూన్" అనే ఉర్దూ అనువాద నాటకాన్ని రచించి, స్వయంగా నటించాడు. ఆ నాటకాన్ని రవీంద్రనాథ్ టాగూర్ ఎదుట ప్రదర్శించడం, ఆయన నుండి శాంతినికేతన్‌కు ఆహ్వానం అందుకోవడం మగ్దూం ప్రతిభకు అద్దం పడుతుంది.

విద్యార్థి దశ నుంచే మగ్దూం వామపక్ష భావజాలం పట్ల ఆకర్షితుడయ్యాడు. మార్క్సిజం, లెనినిజం వంటి సిద్ధాంతాల ప్రభావం ఆయన ఆలోచనలపై బలంగా నిలిచింది. 1939లో నాగపూర్‌లో ఏర్పాటైన హైదరాబాద్ విద్యార్థి యూనియన్‌లో మగ్దూం కీలక పాత్ర పోషించాడు. అదే సమయంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు తెలంగాణలో బలంగా పాదం మోపుతున్నాయి. నిజాం పాలనలో పల్లెల్లో శోషణకు గురవుతున్న ప్రజలకు మగ్దూం తన మాటలతో, రచనలతో, కార్యకలాపాలతో చైతన్యం నింపాడు.

మగ్దూం సిటీ కాలేజీలో ఉర్దూ లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తుండగా, తన ఉద్యోగానికి రాజీనామా చేసి, పూర్తిస్థాయిలో ఉద్యమాల వైపునకు మొగ్గు చూపాడు. గ్రామాల మధ్య తిరుగుతూ, భూస్వామ్యుల దమనానికి వ్యతిరేకంగా ప్రజలను మేల్కొలిపాడు. నిజాం ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ సాగించిన ప్రసంగాలకు ప్రజలు వేల సంఖ్యలో హాజరవుతుండేవారు. ఆయన ప్రజా వ్యాపారం చూసిన బ్రిటిష్ మరియు నిజాం ప్రభుత్వాలు భయబ్రాంతులకు లోనయ్యాయి.

మగ్దూం రజాకార్ సంస్థకి సూటిగా వ్యతిరేకంగా నిలిచాడు. నిజాం పాలనకు మద్దతుగా, మతాధారితంగా ఏర్పడిన రజాకార్లు పలు హిందూ గ్రామాలపై దాడులు చేస్తూ, సామాన్యులను భయపెట్టే ప్రయత్నాలు చేస్తుండగా, మగ్దూం ధైర్యంగా ఎదురుదీశాడు. రజాకార్ వ్యవస్థను బహిరంగంగా విమర్శించాడు. ఈ ధైర్యవంతమైన పోరాటానికి ప్రతిఫలంగా ఆయనను 3 నెలల పాటు జైలులో బంధించారు. జైలు జీవితం మగ్దూం ఆత్మవిశ్వాసాన్ని చెక్కు చెదరనిది చేసింది.

1944%-%46 మధ్యకాలంలో కార్మికుల హక్కుల కోసం విశేషంగా శ్రమించాడు. కార్మిక సంఘాలను స్థాపించి వారి సంక్షేమానికి పెద్దపీట వేశాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించిన ఉద్యమంలో ఆయన ముఖ్యపాత్ర పోషించాడు. చివరికి 1948 సెప్టెంబర్ 17న జరిగిన "పోలీస్ యాక్షన్"తో సంస్థానం భారతదేశంలో విలీనం అయింది.

స్వాతంత్ర్యానంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మగ్దూం కమ్యూనిస్టు పార్టీ తరఫున హుజూర్‌నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. తర్వాత 1957లో శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా ఎంపికయ్యాడు. అసెంబ్లీలో ఆయన ప్రసంగాలు తీవ్రమైన విమర్శలను హాస్యంతో చేర్చి చెప్పేలా ఉండేవి. ఆరోగ్య శాఖ మంత్రి పూల్‌చంద్ గాంధీకి వ్యతిరేకంగా చేసిన "పూల్‌చంద్ కాంటే బహుత్" అనే వ్యాఖ్య ప్రసిద్ధి చెందింది.

కవి, జర్నలిస్టు, నాటక రచయిత, ఉద్యమకారుడు, రాజకీయ నాయకుడు %-% ఇలా మగ్దూం అన్ని రంగాల్లో విశిష్ట సేవలు అందించాడు. ముఖ్యంగా ఆయన జర్నలిస్టిక్ రచనలు ం సామాజిక విమర్శలకు అద్దం పడతాయి. ప్రజల పక్షాన నిలిచి జర్నలిజాన్ని ఆయుధంగా వాడిన యోధుడు మగ్దూం.

మగ్దూం మోహియుద్దీన్ "షాయరే ఇంక్విలాబ్" అనే బిరుదుతో సుపరిచితుడు. విప్లవ కవిత్వానికి, ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకుడు. నీతి, నిస్వార్థత, నిబద్ధతకు నిలువెత్తు ఉదాహరణ. తెలంగాణ ప్రజా చరిత్రలో ఆయన స్థానం అపూర్వమైనది. నేటి యువత, నాయకులు ఆయన జీవితాన్ని అధ్యయనం చేసి, ప్రజాస్వామిక విలువల పట్ల నిబద్ధత పెంచుకోవాలి. మగ్దూం చూపిన మార్గమే నేటి సమాజాన్ని న్యాయం, సమానత్వం వైపుగా నడిపించే దీపశిఖ.



– బీరయ్య యాదవ్
సెల్
నెం.9177757440
నేటివ్ ఇండియన్స్ ఫోరం
జాతీయ అధ్యక్షులు

## సెప్టెంబర్ 17 విలీన దినమే: కిల్లె గోపాల్







సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన "తెలంగాణ విలీనం వాస్తవాలు వక్రీకరణలు" సెమినార్‌లో సీపీఎం ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి కిల్లె గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని తెలిపారు. 1946 నుండి 1951 వరకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ప్రజలు మహోన్నత పోరాటం సాగించారని, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 3000 గ్రామాల్లో స్వరాజ్యాన్ని నెలకొల్పారని గుర్తుచేశారు.

ఈ పోరాటం ద్వారా 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని, దొడ్డి కొమరయ్య, షోయబుల్లాఖాన్, చిట్యాల ఐలమ్మ, పుచ్చలపల్లి సుందరయ్యల వంటి నేతలు కులమతాలకు అతీతంగా నాయకత్వం వహించారని చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి నేతలు నేడు కుల, మతాల గొడవలా చిత్రీకరిస్తుండటం సిగ్గుచేటని ఆయన అభిప్రాయపడ్డారు.

అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఉప్పేర్ నరసింహ, అతికుర్ రెహమాన్, స్వామి, బాలకృష్ణ, గగారిన్, మల్లేష్, రఘు చింతరేవుల, రామకృష్ణ, బీమేష్, తిమ్మప్ప, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ : జెండా, ఎజెండా ఇదే..!

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లోకి మరో పార్టీ పుట్టుకొచ్చింది. బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం కోసం కొత్త పార్టీని స్థాపిస్తానని ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్..

బుధవారం (2025, సెప్టెంబర్ 17) హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్ లో పార్టీని ప్రకటించారు. పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ గా ప్రకటించిన మల్లన్న.. పార్టీ విధివిధానాలు, లక్ష్యాలు ప్రకటించారు.

బీసీల ఆత్మగౌరవమే ప్రధాన ఎజెండాగా ఈ పార్టీని స్థాపిస్తున్నట్లు మల్లన్న స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొస్తున్నారు. బీసీల ఆత్మగౌరవ జెండా రేపటి నుంచి రెపరెపలాడబోతోందని ఈ సందర్భంగా మల్లన్న అన్నారు.

– పార్టీ జెండా.. అజెండా:

పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగులో తీసుకొచ్చారు. జెండా మధ్యలో పడికిలి బిగించిన చేయితో పాటు.. కార్మిక చక్రం, వరి కంకులతో జెండా రూపొందించారు. జెండా పై భాగంలో ఆత్మ గౌరవం, అధికారం, వాటా నినాదాలను పేర్కొన్నారు. అదే విధంగా పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేర్కొన్నారు. బీసీ మేధావి నారా గోని చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆకుపచ్చ రంగు అంటే రైతులు.. ఎర్ర రంగు అంటే పోరాటం అని ఈ సందర్భంగా ప్రకటించారు మల్లన్న. డిజైనర్ రాజేశం పార్టీ జెండాను రూపొందించినట్లు తెలిపారు.

తాజ్ కృష్ణ హోటల్ లో జరిగిన పార్టీ ఆవిష్కార సభకు బీసీలు, వివిధ కుల సంఘాల నేతలు తరలి వచ్చారు. బీసీల రాజ్యాధికారం కోసం కలిసి రావాలని ఈ సందర్భంగా తీన్మా్ర మల్లన్న పిలుపునిచ్చారు. తెలంగాణలో 90 శాతం ఉన్న బీసీల రాజ్యాధికారం కోసం.. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఈ పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు ఎమ్మెల్సీ మల్లన్న.





– బీఫాం లు అడుక్కునే పరిస్థితి ముగిసింది:

తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఫాం లు అడుక్కునే పరిస్థితి ఈ రోజు నుంచి ముగిసిందని పార్టీ ఆవిష్కరణ సందర్భంగా మల్లన్న అన్నారు. సెప్టెంబర్ 17 కు ఎంతో గొప్ప చరిత్ర ఉందని.. పెరియార్ జయంతి, విశ్వ కర్మ జయంతి అయిన రోజున బీసీల తలరాత మరే రోజుగా పార్టీ ప్రకటిస్తున్నట్లు చెప్పారు. పార్టీ ప్రకటన అంటే బీసీ మేధావులని పిలిచి ప్రోగ్రాం నడపాలని కోరినట్లు తెలిపారు. బీసీలకు రాజకీయ పార్టీ అవసరం అని మేధావులు, బీసీల డిమాండ్ ఎప్పట్నుంచో ఉందని అన్నారు. పార్టీ అంటే పాన్ డబ్బా కాదు అని విమర్శించారని.. కానీ బీసీల హక్కులు, రాజ్యాధికారం కోసం పార్టీ పెడుతున్నానని ఈ సందర్భంగా మల్లన్న అన్నారు. ఎమ్మెల్సీ గా గెలిచిన తరువాత ఏమీ చేయలేదని చెప్పండి.. రాజీనామా చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. బీసీల కోసం పోరాడుతున్నానని అంటేనే ఎమ్మెల్సీ గా ఉంటానని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. అసెంబ్లీ మెట్లు ఎక్కని కులాలను అసెంబ్లీ లో కూర్చునేల చేస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు మల్లన్న.

## ఖేడ్ లో షాపింగ్ మాల్ కోసం రోడ్డు మూసివేత



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ లో నారాయణి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా బారికేడ్లు పెట్టి చౌరస్తాను పూర్తిగా మూసివేశారు. మున్సిపల్ అధికారులు,పోలీసులు చూసి కూడ పట్టించుకోవడం లేరు. ఖేడ్ లో కొంతమంది అధికారులు నిర్లక్ష్యం మూలంగా వ్యాపారుల స్వార్థం కోసం ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



సత్యమేవ జయతే – మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ నగరంలోని పోలీస్ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. శిధిలావస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ కారణంగా పాఠశాల ప్రాంగణంలో పందుల బెడద, విషసర్పాల సమస్యలు ఉన్నాయని సిబ్బంది దృష్టికి తీసుకురాగానే ఎమ్మెల్యే వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి క్వార్టర్స్‌ను తొలగించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించిన ఆయనతో పాటు డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అజ్మత్ అలి, కృష్ణ ముదిరాజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, రషేద్ ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాజిద్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఆసుపత్రిలో "స్వస్తినారి %-% సశక్తు పరివార అభియాన్" కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన "స్వస్తినారి %-% సశక్తు పరివార అభియాన్" కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యం, కుటుంబ సదృఢత, సశక్తీకరణపై అవగాహన కోసం ఇటువంటి కార్యక్రమాలు అవసరమని ఆయన అన్నారు. తరువాత ఆసుపత్రి వసతులను, కొత్త భవన నిర్మాణ పనులను పరిశీలించి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అధికారులను ఆదేశించారు. జిల్లా సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భార్యతో స్కూటీపై ప్రయాణించి ప్రజల మనసులు గెలుచుకున్న జగ్గారెడ్డి



సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి రాజకీయాల్లో జగ్గారెడ్డి పేరు చెప్పగానే ప్రత్యేకమైన ప్రజానిక బింబం గుర్తుకు వస్తుంది. ఎప్పుడూ సామాన్యుల మధ్య కలిసిపోతూ, కఠినమైన రాజకీయ ఆచారాలకు కట్టుబడకుండా, మనసును తాకే శైలిలో ఉండటం ఆయన ప్రత్యేకత. అదే శైలిని మరోసారి ప్రదర్శిస్తూ, భార్య మరియు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలతో కలిసి జగ్గారెడ్డి స్కూటీపై బయలుదేరారు.సంగారెడ్డిలోని చెరువుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జగ్గారెడ్డి స్కూటీపై భార్యతో కలిసి వెళ్లడం అరుదైన దృశ్యమైంది. అధికారిక వాహనాలు, కాన్వాయ్‌లను పక్కన పెట్టి, ఒకే స్కూటీపై భార్యతో ప్రయాణం చేయడం ద్వారా ఆయన సరళతను, దంపతుల అనుబంధాన్ని ప్రతిబింబించారు. ప్రజలు ఆసక్తిగా వీక్షించగా, అధికారులు, స్థానిక నేతలు స్కూటీ వెనుక నడుస్తూ రావడం ప్రత్యేక దృశ్యాన్ని సృష్టించింది.తాను 40 ఏళ్ల తర్వాత భార్యతో ఒకే వాహనంపై ప్రయాణించానని జగ్గారెడ్డి స్వయంగా వెల్లడించగా, ఈ క్షణం ప్రజల్లో విస్తృత స్పందన తెచ్చుకుంది. సామాన్యుడిగా, కుటుంబ మనిషిగా కనిపించిన జగ్గారెడ్డి ఈ ప్రదర్శన ప్రజల మనసులను గెలుచుకుంది.ఈ ఘటనను రెండు కోణాల్లో చూడవచ్చు. ఒకటి ప్రజలతో మమేకమయ్యే నాయకత్వం. చెరువుల అభివృద్ధి, పేదల సమస్యలపై దృష్టి సారించడం, ప్రజలతో అనుబంధం కొనసాగించడం. మరొకటి రాజకీయ వ్యూహం. సాదాసీదా జీవనశైలి, వినయంతో కూడిన వ్యక్తిత్వం, కుటుంబ విలువలను ప్రజల ముందు ప్రదర్శించడం ద్వారా తన ప్రజా ప్రతిష్టను మరింత బలపరచుకోవడం.ఈ "స్కూటీ ఎపిసోడ్" సంగారెడ్డి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారి, జగ్గారెడ్డి సాధారణ ప్రజానాయకుడిగా మరింత గుర్తింపు తెచ్చుకుంది.

# విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో సిరిసంపదలు కలగాలి : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

సత్యమేవ జయతే – మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆనందం, అభివృద్ధి, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ఆకాంక్షించారు. భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ నగరంలోని మోనప్పగుట్టలో గల మౌనేశ్వర స్వామి దేవాలయం లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం యాగశాలలో జరిగిన యజ్ఞం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విశ్వకర్మ భగవానుడి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మౌనేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో అసంపూర్తిగా ఉన్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు లీడర్ రఘు, వెంకటాచారి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జాజి మొగ్గ నర్సింహులు, ప్రశాంత్, అంజద్, ఖాజా పాషా, రాషెద్ ఖాన్, బిసి సంక్షేమ సంఘం అధికారి ఇందిర, నిర్వాహకులు రమేష్ చారి, నర్సింహాచారి, వేణుగోపాల్ చారి, గోవర్ధన్ చారి.



## అల్మాయిపేటలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హెూమియోపతి వైద్య శిబిరం





సత్యమేవ జయతే – అల్మాయిపేటఅల్మాయిపేట : ఆందోల్ మండలం అల్మాయిపేటలో బుధవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హెూమియోపతి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు, రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ లింగరాజు, అదనపు డైరెక్టర్ డాక్టర్ రవి నాయక్ సూచనలతో ఈ శిబిరం జరిగింది. హైదరాబాద్ ప్రభుత్వ హెూమియోపతి వైద్య కళాశాల బృందంలో ప్రొఫెసర్ డాక్టర్ రజనీ చందర్, డాక్టర్ నందకిశోర్, డాక్టర్ సంగీత, డాక్టర్ బాజీ, డాక్టర్ సీత, క్యాంప్ ఇన్‌చార్జ్ నర్మదా షిండే, పారామెడికల్ సిబ్బంది వైద్య సేవలు అందించారు. శిబిరంలో భాగంగా ఓపిడి సేవలు, రక్తపరీక్షలు (హీమోగ్లోబిన్, చక్కెర స్థాయి) నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు రక్తహీనత నివారణ, పోషకాహారం అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు యోగాసనాలు నేర్పి, ఆరోగ్య పరిరక్షణలో వాటి ప్రాధాన్యతను వివరించారు.

ఈ కార్యక్రమానికి తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఏఎంసీ డైరెక్టర్



పెద్దగొల్ల అశోక్, మండల ఎంఫియో సోమ్ నారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామస్థులు ఉత్సాహంగా సహకరించడంతో శిబిరం విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

సత్యమేవ జయతే – కట్టంగూర్

కట్టంగూర్ : మండల వ్యాప్తంగా బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాసీల్దార్ కార్యాలయంలో పుష్పలత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మునుగోటి రవీందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శ్వేత, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా వేర్వేరు కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజాపాలన ఆత్మను గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కలిసి కార్యక్రమాల్లో పాల్గొని ప్రజాస్వామ్య విలువలను చాటి చెప్పారు.



కార్యక్రమాల్లో డిప్యూటీ తాసీల్దార్ ఆల్బట్ ప్రాంక్లిన్, ఎంపీఓ స్వరూపారాణి, సూపరింటిండెంట్ చింతమల్ల చలపతి, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, పులిగిల్ల అంజయ్య, మర్రి రాజు, అయితగోని నర్సింహ్మా, ముక్కాముల శేఖర్, రెడ్డిపల్లి స్వామి, గట్టిగొర్ల సత్తయ్య, మిట్టపల్లి శివ, గోలిక అంజన్ కుమార్, సోమగాని రామకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదిన వేడుకలు

### - నాయకులు కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసిన సంకినేని

సత్యమేవ జయతే – సూర్యాపేట

సూర్యాపేట : ప్రధానమంత్రి నరేంద్ర మోడి జన్మదిన వేడుకలను నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.... ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు గారు కేక్ కటింగ్ చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సంకినేని గారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలు నుంచి అత్యద్భుతమైన పరిపాలన అందిస్తూ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారతదేశము యొక్క జిడిపిని పెంచడమే కాకుండా పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా దేశం ఎదగడానికి కృషి చేశారని అన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదిగిందని,మన రక్షణ వ్యవస్థ నేడు ప్రపంచంలో బలమైన శక్తిగా మారిందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నరసింహ, జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పగిళ్ల సుసింధర్



రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు పలస మల్సూర్ గౌడ్, అయితగాని జానయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, సంధ్యాల సైదులు, మాధవరపు అనిల్, తాళ్లపల్లి మధు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రామ్ రెడ్డి, పేర్వాల లక్ష్మణరావు, ఉప్పు శ్రీనివాస్ మరియు పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ పట్టణంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్.



.. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..

- ముందుగా ఎన్టీఆర్ చౌరస్తా ఆధునికీకరణ పనులను పరిశీలన.
- తదుపరి జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ సివిల్ మరమ్మతులను, వసతులను పరిశీలన.
- అనంతరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం.

వెంట ఉన్న తాండూరు, పరిగి శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి, టి. రాంమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, డాక్టర్లు, సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడినమహిళలకు చిరుధాన్యాలతో ఉత్పత్తుల తయారీ ట్రైనింగ్ కార్యక్రమాన్ని మహిళలు ఉపయోగం చేసుకోవాలి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...
నిర్మాణ్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చిరుధాన్యాలతో ఉత్పత్తుల తయారీ ట్రైనింగ్ కార్యక్రమాన్ని మహిళలు ఉపయోగించుకోవాలి ప్రాజెక్టు మేనేజర్ దీప్తి సిర్ల తెలియజేశారు

ఈ సందర్భంగా దీప్తి సిర్ల మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో నిర్మాణ్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాల మహిళలు ఎదుగుదలకు తోడ్పడే విధంగా చిరుధాన్యాలతో వివిధ రకాల ఆహార ఉత్పత్తుల తయారీ పై ట్రైనింగ్ ఇచ్చి వారికి మార్కెట్లో ఉత్పత్తుల అమ్ముకోవడానికి సపోర్టుగా ఉంటూ అవసరమైన ఏర్పాట్లు చేస్తూ మార్కెట్ కమ్యూనికేషన్స్ పైన, వ్యాపార అభివృద్ధి పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తూ మిల్లెట్స్ తో వచ్చే హెల్త్ డెవలప్మెంట్స్ పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్నీ జిల్లాలో ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలు ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు. ఆసక్తి గల మహిళలు నిర్మాణ వికారాబాద్ కార్యాలయం యందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వెనకాల ఐసిడిఎస్ కార్యాలయం పక్కన సంప్రదించగలరు. వివరాలకు 9704003144 పవన్ కుమార్ నిర్మాణ ట్రైనర్ ను సంప్రదించగలరు.

### పుల్ మద్ది లో విషాదం.

### అత్త శ్రద్ధాంజలి బ్యానర్ కోసం వెళ్లి అల్లుడు మృతి.

### అత్త అల్లుడు కుటుంబాలలో విషాదం.

### సంఘటన స్థలంలో అత్త శ్రద్ధాంజలి బ్యానర్ ను అల్లుడి మృతదేహం పై కప్పి షాక్ కు గురి అయిన స్థానికులు

### ఒకే రోజు ఇద్దరు మృతి తో శోకసముద్రంలో రెండు కుటుంబాలు.

### అత్త మృతి తో శ్రద్ధాంజలి బ్యానర్ తీసుకెళ్తున్న అల్లుడు రోడ్డు ప్రమాదంలో మృతి.



వికారాబాద్ జిల్లా వికారాబాద్ పట్టణం నుండి పుల్ మద్ది గ్రామానికి చెందిన లక్ష్మి మృతి చెందడం జరిగింది. అత్త చనిపోయిందని వికారాబాద్ నుండి బ్యానర్ ప్రింట్ చేసుకొని పుల్ మద్ది గ్రామానికి తిరిగి వెళుతున్న సమయంలో గుంత తో బైక్ స్కిడ్ అయి పడిపోయిన శ్రీనివాస్. వెనుక నుంచి స్పీడ్ గా వస్తున్న ఒక డీసీఎం శ్రీనివాస్ పై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన శ్రీనివాస్. కేసు నమోదు చేసిన ధర్యాప్తు చేసుకున్నారు.

# ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..



. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... బుధవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగుర వేశారు.. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని,

భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని సభాపతి తెలిపారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగడంతో ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు.

వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.

ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా

ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని ఇందులో భాగంగా జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 11 వేల 681 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని ఆయన అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుచున్నదని అదేవిధంగా పేద కుటుంబాలకు 500 రూపాయలకే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ ను అందించి మహిళల వంటింటి కష్టాలను దూరం చేసిందని ఆయన అన్నారు.

గృహ జ్యోతి పథకం కార్యక్రమం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఉచితంగా సరఫరా జరుగుతున్నదని ఆయన తెలిపారు.చేయూత పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 283 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 27 కోట్ల 36 లక్షల రూపాయల ఆసరా పెన్షన్లు చెల్లించబడుతోందని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు.పేదలు కడుపునిండా, తృప్తిగా అన్నం తినాలనే మంచి మనసుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని ఇస్తున్నట్టు అదేవిధంగా పదేళ్ళ తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నదని ఆయన అన్నారు.ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి పది సంవత్సరాల తరువాత డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని ఆయన అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిందని ఆయన తెలిపారు.జిల్లాలో 235 కోట్ల రూపాయల వ్యయంతో వికారాబాద్ మెడికల్ కళాశాల, కొడంగల్ లో 125 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్నాయ ఆయన తెలిపారు.వికారాబాద్ లో నూతన జిల్లా ఆసుపత్రిని ప్రారంభించగా, పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల ఆస్పత్రి నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.

2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానిదని ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047' అని సభాపతి తెలిపారు. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ - 2047 ఉంటుందని, ఇది కేవలం ప్రణాళిక కాదు ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు , ప్రజా ప్రతినిధులు , అధికారులను భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభాపతి తెలిపారు.

ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు , తెలంగాణ సారధి కళాకారులు ఆలపించిన గేయాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలకు స్పీకర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వికారాబాద్ నియోజకవర్గం

# ఆర్ ఆర్ ఆర్ బాధితులకు కేటీఆర్ భరోసా..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..
తెలంగాణలో (రీజనల్ రింగ్ రోడ్) భూసేకరణలో ప్రభుత్వం అలైన్‌మెంట్ మార్పు వల్ల ఇబ్బందులు పడుతున్న వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్ మండలంలోని పులుసుమామిడి, పాతూర్ మరియు మోమిన్ పేట్ మండలంలోని టేకులపల్లి, దేవరంపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఈరోజు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ గారిని... వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో కలవడం జరిగింది.
ఈ సమావేశంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి
మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ గారు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ గారు, కార్తీక్ రెడ్డి మరియు వికారాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.
(రీజనల్ రింగ్ రోడ్) పేరుతో తమ భూములు లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని కేటీఆర్ గారికి తమ బాధను వివరించిన రైతులు.
తమ భూములను తమకు తెలియకుండానే సర్వేలు నిర్వహించి, తక్కువ ధరలకు లాక్కునేందుకు ఈ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందని, వారి నుండి ఎలాగైనా తమ భూములను కాపాడాలని కేటీఆర్ గారిని కోరారు.బాధితుల బాధలు విన్న కేటీఆర్ గారు వారికి ఈ విషయంలో ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడిన ఆయన... పేద రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, ఎక్కడ కూడా పొరపాట్లకు తావు లేకుండా చట్టప్రకారం భూసేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రైవేట్ వ్యక్తుల భూములను ఇబ్బంది పెట్టేలా భూసేకరణ చేసేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, రైతులను కాదని నిర్బంధాల మధ్య సర్వే చేసి, భూసేకరణ చేయడం తగదన్నారు.
భూములు కోల్పోతున్న రైతులకు సంతృప్తి కలిగేలా పరిహారం అందించి, వారి పూర్తి అంగీకారంతో భూ సేకరణ జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.
కాంగ్రెస్ పార్టీకి మోసం అనేది వెన్నతో పెట్టిన విద్య అని గతంలో కూడా ఓ ఆర్ ఆర్(ఔటర్ రింగ్ రోడ్) అంశంలో ఇదే విధంగా సొంత అజెండాలతో ముందుకు వెళ్లిందన్నారు.ఇప్పుడు ఆర్ ఆర్ ఆర్ (రీజనల్ రింగ్ రోడ్) భూసేకరణలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒరిజినల్ అలైన్‌మెంట్ కాకుండా సొంత డబ్బులతో కడుతున్నామని చెప్పి తమవారి భూములను కాపాడుకునేందుకు ప్రయత్నం చేస్తోందని అన్నారు.
అందుకోసం వేలాదిమంది రైతుల జీవితాలను దెబ్బతీస్తోందని విమర్శించారు.
ఆర్ ఆర్ ఆర్ విషయంలో చట్టప్రకారం వ్యవహరించాలని, ప్రభుత్వం ఇష్టానుసారంగా భూములు లాక్కుంటామంటే మాత్రం బాధితుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేకపోతున్నారా? మీకున్న ఆప్షన్స్ ఇవే..!

క్రెడిట్ కార్డు వాడని వాళ్లు ఈ రోజుల్లో చాలా తక్కువమందే ఉంటారు. ఒకసారి క్రెడిట్ కార్డు వాడడం మొదలుపెడితే.. నెలనెలా వాడకం పెరుగుతూనే ఉంటుంది తప్ప తగ్గదు. ఇలా కొంతకాలానికి క్రెడిట్ కార్డులు, వాటి బిల్లులు పెరిగి కట్టలేని పరిస్థితి వస్తుంది. ఇలాంటప్పుడు ఏం చేయాలో తెలియక ఇబ్బంది పడతుంటారు చాలామంది. అసలు ఈ పరిస్థితిలో మీకు ఎలాంటి ఆప్షన్స్ ఉంటాయంటే..

%ఆదాయం సరిపోని పరిస్థితుల్లో కాస్త భరోసాగా ఉంటుందనే ఆలోచనతో చాలామంది క్రెడిట్ కార్డు తీసుకుంటుంటారు. అయితే కొంతకాలానికి క్రెడిట్ కార్డు అనేది ఒక అలవాటుగా మారుతుంది. అవసరంలేని ఖర్చులకు కూడా క్రెడిట్ కార్డును వాడుతూ.. లేనిపోని భారాన్ని పెంచుకుంటుంటారు. లేదా కొన్ని అనుకోని ఖర్చుల వల్ల పేమెంట్ సమయానికి బిల్లు కట్టలేని పరిస్థితి రావొచ్చు. ఇలాంటప్పుడు ఏం చేయాలంటే..

రిక్వెస్ట్ చెయొచ్చు

అనుకోని ఖర్చుల వల్ల.. అంటే ఏదైనా హెల్త్ ఎమర్జెన్సీ వల్ల లేదా ఉద్యోగం రిజైన్ చేయడం వంటి కారణాల వల్ల బిల్లు కట్టలేని పరిస్థితి వస్తే ముందుగా ఆయా క్రెడిట్ కార్డు కంపెనీలకు ఫోన్ చేసి విషయాన్ని చెప్పొచ్చు. మీ కారణం జెన్యూన్ అనిపిస్తే.. ఆయా మేనేజర్లు వడ్డీ రేటు తగ్గించడం లేదా ఈఎంఐ టెన్యూర్ ని పొడిగించడం లేదా డేట్ మార్చడం వంటి వెసులు బాట్లు కల్పిస్తారు. అయితే ఇది పూర్తిగా కంపెనీ మేనెజర్ నిర్ణయాన్ని బట్టి ఉంటుంది.

బదులుగా తీసుకుని..

ఒకవేళ బిల్లు కొద్దిమొత్తంలో ఉండి దాన్ని కట్టలేని పరిస్థితి వచ్చినప్పుడు స్నేహితులు లేదా దగ్గరి బంధువుల నుంచి బదులుగా డబ్బు తీసుకుని కట్టడం మరొక ఆప్షన్. అప్పుగా కాకుండా బదులుగా తీసుకుంటేనే ఈ ఆప్షన్ ఎంచుకోవాలి. ఒకవేళ అప్పుగా తీసుకుంటే ఆ వడ్డీ.. క్రెడిట్ కార్డు వడ్డీ కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉంటుంది.

నాలుగైదు క్రెడిట్ కార్డులు ఉండి, వాటి బిల్లులు వేలకు వేలు పెరిగి.. కట్టేందుకు నెలసరి జీతం సరిపోని పరిస్థితుల్లో.. బ్యాంకు నుంచి ఒక పర్సనల్ లోన్ తీసుకుని కార్డు పేమెంట్స్ అన్నీ ఒకేసారి కట్టేయడం మేలు. క్రెడిట్ కార్డు బిల్లుపై పడే వడ్డీ కంటే పర్సనల్ లోన్ పై పడే వడ్డీ తక్కువగా ఉంటుంది. లోన్ ద్వారా కార్డు పేమెంట్స్ అన్నీ క్లియర్ చేసి ఒకటే లోన్ ఈఎంఐగా మార్చుకోవచ్చు.

రొటేషన్ చేయొద్దు

ఇకపోతే.. క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేనప్పుడు మరొక క్రెడిట్ కార్డు లేదా యాప్స్ నుంచి డబ్బు తీసి అటు ఇటు రోటేషన్ చేస్తుంటారు చాలామంది. దీని వల్ల క్రెడిట్ సైకిల్ పెరుగుతూ పోతుందే తప్ప అసలు అప్పు తీరదు. కాబట్టి అప్పుని అప్పుతో తీర్చడం సొల్యూషన్ కాదని గుర్తుంచుకోవాలి.

### ఝరాసంగం కు చెందిన వైష్ణవి కి సైమా అవార్డ్

### సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



సత్యమేవ జయతే జహీరాబాద్ సెప్టెంబర్ 17సికింద్రాబాద్ లో జరిగిన సైమా అవార్డ్ 2005 లో ఝరాసంగం కు చెందిన గాజుల క్రిష్ణ కూతురు గాజుల వైష్ణవి కి సైమా అవార్డ్ లభించింది. దింతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. బ్యూటీ బ్రాండ్ నెట్వర్క ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత ఇండియన్ బెస్ట్ మేకప్ ఆర్టిస్టు అవార్డును ప్రకటించారు. అందులో గాజుల వైష్ణవి కి బెస్ట్ మేకప్ ఆర్టిప్పుగా ఎన్నుకోవటం జరిగింది. వైష్ణవి జహీరాబాద్ లో లత బ్యూటో అకాడామిలో గత రెండు సంవత్సరాలుగా నేర్చుకోవటం జరిగింది.తనకీ ఈ అవార్డు రావటం ఎంతో సంతోషం కలిగింది అన్నారు. అవార్డు పట్ల గ్రామ ప్రజలు అకాడమీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసారు.

## బంగారం కొనాలనుకుంటున్న వారికి అలర్ట్.. దీపావళికి ధరలు తగ్గుతాయా? నిపుణుల అంచనా ఇదే



బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. పండుగ డిమాండ్, మెరుగైన %+ూ% రేట్లు భారతదేశంలో బంగారం కొనుగోలును పెంచుతాయని మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్ అంచనా వేసింది. అయితే, ధరలు ఔన్సుకు 3500-3600 డాలర్లు దాటితే డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. బంగారం కొనాలనుకుంటున్న వారికి అలర్ట్.. దీపావళికి ధరలు తగ్గుతాయా? నిపుణుల అంచనా %బంగారం, వెండి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే బంగారం ధర రికార్డు స్థాయిని తాకాయి. అయితే మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్ ఒక నివేదికలో రాబోయే పండుగ డిమాండ్, సాంస్కృతిక డిమాండ్, మెరుగైన %+ూ% రేట్లు ఇండియాలో బంగారు ఆభరణాల కొనుగోళ్లను పెంచవచ్చని పేర్కొంది. ఇండియా, చైనా ఆభరణాల డిమాండ్‌లో గణనీయమైన పాత్ర పోషిస్తాయి, మొత్తంలో 50 శాతానికి పైగా వాటాను కలిగి ఉన్నాయి. వినియోగదారుల వ్యయం, ప్రోత్సాహకాలు పెరగడం కూడా చైనా నగరాల్లో ఆభరణాల కొనుగోళ్లను పెంచవచ్చని నివేదిక పేర్కొంది.

బంగారం ధరలు పెరుగుతున్నప్పటికీ, నివేదిక ఒక హెచ్చరికను కూడా చేసింది. బంగారం ఔన్సుకు 3,500-3,600 డాలర్ల కంటే ఎక్కువగా పెరిగితే, డిమాండ్ తగ్గుతుందని, అధిక ధరలు కొనుగోలుదారులను వెనకడుగు వేసేలా చేస్తాయని మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్ పేర్కొంది. అయినప్పటికీ భవిష్యత్తులో బంగారం ప్రస్తుత స్థాయిల కంటే పెరుగుతుందని నివేదిక పేర్కొంది. ఒక వేళ అధిక ధరల కారణంగా డిమాండ్‌లో తగ్గుదల కనిపిస్తే.. ధరలు కూడా దిగి వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (%ఔ+జ%) నుండి వచ్చిన కొత్త నివేదిక ప్రకారం.. అంతర్జాతీయ బంగారం ఆగస్టు 2025లో దాని అద్భుతమైన పనితీరును కొనసాగించింది. ఇది నెలను ఔన్సుకు 3,429 డాలర్ల వద్ద ముగించింది. ఇది మునుపటి నెల కంటే 3.9 శాతం పెరుగుదల, సంవత్సరం నుండి ఇప్పటి వరకు 31 శాతం కంటే ఎక్కువ లాభం. మార్కెట్ డేటా ప్రకారం.. బంగారం ధర ఇప్పుడు ఔన్సుకు 3,700 డాలర్ల కంటే కొంచెం ఎక్కువగా రికార్డు స్థాయిలో ఉంది. %ఔ+జ% ప్రకారం.. ఆగస్టులో బలహీనమైన %ఖూ% డాలర్, బంగారు ఆధారిత నిధులలో (%జుఖీ%లు) పెట్టుబడి పెరుగుదల, ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా బంగారం ధరలు పెరిగినట్లు తెలుస్తోంది.

## బాబోయ్ బంగారం.. దగ్గరికెళితే భగ్గుమంటోంది.. ఇవాళ్టి రేటు చూస్తే భయం పుట్టడం ఖాయం




బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతున్నాయి. ఒకదాని తర్వాత ఒకటి రికార్డులు సృష్టిస్తున్నాయి. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు బంగారం, వెండి ధరలలో మార్పును ప్రభావితం చేస్తాయి. ఈరోజు ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌తో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్లు, 22 క్యారెట్ల బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూద్దాం.. అలాగే తాజా వెండి ధరలను చూడండి.%బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం నాటికి, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,11,940కి చేరింది. వెండి ధర కిలోకు రూ.1,44,100కి చేరింది.. మరోవైపు, ఆల్ ఇండియా సరాఫా సంఘ్ ప్రకారం, మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలోని బులియన్ మార్కెట్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ.1,12,090కి కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. వెండి కూడా కిలోకు రూ.1,34,100కి చేరుకుంది.

హైదరాబాద్‌లో 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,11,940ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,02,610 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,42,900 గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,11,940 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,02,610 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,44,100 గా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగార ధర 1,12,090, 22 క్యారెట్ల ధర రూ.1,02,760 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,34,100 గా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగార ధర 1,11,940, 22 క్యారెట్ల ధర రూ.1,02,610 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,34,100 గా ఉంది.

చెన్నైలో 24క్యారెట్ల బంగారం ధర రూ.1,12,160 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,02,810 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,44,100 గా ఉంది.

# ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేస్తున్నాం ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన





### ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన

### ఖమ్మం జిల్లాలో కొత్తగా 24,818 మంది కుటుంబాలకు రేషన్ కార్డుల మంజూరు

### ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు వేలాది రూపాయలు ఆదా

సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీనిలో భాగంగా 2030 నాటికి 1 లక్ష 98 వేల కోట్ల పెట్టుబడితో 20వేల మెగావాట్ల పునర్వినియోగ శక్తి ఉత్పత్తి ద్వారా 1,14,000 మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల ద్వారా 2000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టామన్నారు. ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం కింద 2025- 26 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం జిల్లాలో 550 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్న మంది తెలిపారు . పేదల సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డుల పాత్ర చాలా కీలకమైందని గత పది సంవత్సరాలుగా నిరుపేదలకు రేషన్ కార్డులు జారీలో అప్పటి పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రభుత్వం గమనించి అర్హులైన పేద కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు జారీ చేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు నూతనంగా 24, 818 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేశామని దాని ద్వారా 1 లక్ష 3 వేల 166 కుటుంబాలు కుటుంబ సభ్యులు ఉచితంగా రేషన్ పొందుతున్నారన్నారు. ఆర్థిక స్థితిగతులను గాడిలో పెడుతూ ప్రజలకు ఇచ్చిన అభయ హస్తం గ్యారంటీ పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వము అమలు చేస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల 44 లక్షల48 వేల224 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల మహిళలు 209 కోట్ల 21 లక్షల 46 వేల రూపాయలు ఆదా చేశారు అన్నారు. గృహ జ్యోతి పథకం కింద జిల్లాలో ప్రభుత్వం చే 160 కోట్ల 30 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల43 వేల 852 కుటుంబాలకు లబ్ధి చేకూర్చామని తెలిపారు. పేదల సొంత ఇంటి కల సాకారానికి ప్రజాప్రభుత్వం ఇందిరమ్మండ్ల పథకాన్ని అమలు చేస్తుందని ఈ పథకంలో ఐదు లక్ష రూపాయలు ఇంటి నిర్మాణానికి పూర్తిసబ్సిడీతో లబ్ధిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. మొదటి విడతగా ఖమ్మం జిల్లాలో నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలో 122 కోట్ల 89 లక్షల జమ చేశామన్నారు.నిరు పేదలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం పరిమితి ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఇందుకు గాను జిల్లాలో ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 10,876 మందికి వైద్య సేవలు అందించి 22 కోట్ల 90 లక్షల 57 వేల రూపాయలను ఖర్చు చేశామన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో 1 లక్ష 38వేల 790 ఎకరాల లో కొత్త ఆయకట్టును సాగు చేసి వసతి కల్పన చేస్తున్నామన్నారు. రఘునాథపాలెం మండలంలో చెరువుల కింద సాగునీటి సరఫరా చేసి మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు,1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేశామన్నారు. మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోత పథకం లింకు కెనాల్ పనులు 107 కోట్లతో మంజూరు చేశామన్నారు. మధిర నియోజకవర్గంలోని ఏరూరుపాలెం తోపాటు మధిర మండలాల్లో నాగార్జునసాగర్ జోన్ -3 రైతులకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1257 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 70,257మంది విద్యార్థులు విద్యార్థులు ఉచితంగా విద్యను పొందుతున్నారని తెలిపారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఒక 1840 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 12,542 మంది గర్భిణీలు బాలింతలు ఆరు సంవత్సరాల లోపు వయసుగల 35,282 మంది పిల్లలకు పౌష్టికాహారంతో పాటు విద్యను అందిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు 130 కోట్లతో వైద్య కళాశాల భవన నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అదేవిధంగా 139 కోట్లతో పది రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారులుగా విస్తరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మధిర, సత్తుపల్లి పట్టణాల్లో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ వంద పడకల ఆసుపత్రులను కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, పెనుబల్లిలో ఏడు కోట్ల యాభై లక్షలతో ముప్పై పడక కమ్యూనిటీ సెంటర్ ను పూర్తి చేయడం జరిగింది అన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాలలో 25 కోట్ల తోపున ఖర్చు చేసి చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షల ఖర్చులు చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన క్రిటికల్ కేర్ నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు 29 లక్షల 100 మొక్కలు నాటడం జరిగిందన్నారు.

## సెప్టెంబర్ 17న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు ఆఫీసులో వికారాబాద్ నిర్వహించడం అమరులకు నివాళులు అర్పిస్తూ వీర తెలంగాణ సాయుధ పోరాటం..సీఐ టీ యూ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ..




సెప్టెంబర్ 17న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు ఆఫీసులో వికారాబాద్ నిర్వహించడం అమరులకు నివాళులు అర్పిస్తూ వీర తెలంగాణ సాయుధ పోరాటం..సీఐ టీ యూ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ.. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.... 1947 ఆగస్టు 15న భారతదేశ స్వాతంత్రం వచ్చిన నిజాం రాజు ఏలుబడిలో ఉన్న ప్రాంతం తెలంగాణ భారతదేశంలో విలీనం కాలేదు. ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ, నైజాం రాజు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ కు మధ్య యధాతత ఒప్పందం జరిగింది. స్వతంత్ర రాజ్యాంగ ఉండడానికి నెహ్రూ ఒప్పుకున్నారు .కానీ 1946 సెప్టెంబరు 11 నుండి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ,భూమి కోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఆంధ్ర మహాసభ ,కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉధృతంగా సాగింది. నిజాం కాలంలో 1500 మంది కమ్యూనిస్టులు, నెహ్రూ సైన్యం చేతిలో 2500 మంది కమ్యూనిస్టులు భలే అయ్యారు. 10 లక్షల ఎకరాల భూములు పంచుకున్నారు. కూలి పెంచుకున్నారు . 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించుకున్నారు. భూస్వాములను తరిమికొట్టారు. నైజాం రాజు లో0 గే స్థితిలోకి వచ్చింది. కమ్యూనిస్టు ఏలుబడిలోకి వస్తుందని భయపడి నెహ్రూ 1948 సెప్టెంబరు 13న సర్దార్ వల్లభాయ్ పటేల్ హోమ్ మినిస్టర్ నాయకత్వంలో కేంద్ర సైనిక బలగాలను నైజాం రాజ్యంలోకి పంపారు .కేవలం నాలుగు రోజుల్లో ఎలాంటి రక్తం బొట్టు కారకుండా చర్చలు ద్వారా1948, సెప్టెంబరు 17 రోజు భారతదేశంలో విలీనం చేయడం జరిగింది. ఈ విలీన దినోత్సవాన్ని ఆర్ఎస్ఎస్, బిజెపి సంపరివారశక్తులు విమోచన దినంగా హిందూ ప్రజలు, ముస్లిం రాజు పైన విజయం సాధించినట్టుగా విస్తృతంగా ప్రచారం చేయటం సభలు సమావేశాలు చెప్పడం జరుగుతుంది. ఇది వాస్తవంగా నిజాం రాజుకు వ్యతిరేకంగా హిందూ భూస్వాములు, జాగిర్దారులు, జమీందారులు పట్వారిలు, పటేల్ ల దోపిడీకి వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా నీ బాంచన్ దొర నీ కాల్ మొక్కుతా అనే మట్టి మనుషులు తుపాకులు బట్టి పోరాడడం వల్ల హిందువులు, ముస్లింలు సబ్బండ కులాలు అన్ని మతాలు కలిసి ఐక్యంగా ఉద్యమించడం వల్లనే విలీనం జరిగింది. హిందూ, ముస్లిం ఘర్షణ కాదు. బిజెపి, ఆర్ఎస్ఎస్ సంపరివార్ దేశ స్వాతంత్ర పోరాటంలో లేరు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వారు లేరు . హిందూ ప్రజల ఓట్ల కోసం ఓట్ల దొంగలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు నమ్మకండి. అని హిందూ ముస్లింల ఘర్షణ పేరుతో ఓట్ల రాజకీయం చేయడానికి బిజెపి ముందుకు వస్తున్నది ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. తెలంగాణ మొదటి నుండి లౌకిక భావాలు కలిగిన, అభ్యుదయ భావాలు కలిగిన, కమ్యూనిస్టులకు అండ ఇచ్చిన తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టులను ఆదరించాలి. మతోన్మాద బిజెపిని ,విచ్ఛిన్నకర బిజెపిని తరిమికొట్టాలని పిలుపునిస్తున్నాం. మాట్లాడారు ప్రసంగిస్తూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులని హిందూ, ముస్లిం ఘర్షణగా బిజెపి ,ఆర్ఎస్ఎస్ చెప్పడం శుద్ధ అబద్ధమని చరిత్రను వక్రీకరించడం సరైనది కాదని అన్నారు. దున్నేవానికి భూమి నేటికీ పంచలేదని తెలంగాణ సాయుధ పోరాట నినాదం దున్నేవానికి భూమి పంచడం 10 లక్షల ఎకరాల భూములు పంచగా నాటి సైన్యం అండతో భూస్వాములు గుంజుకున్నారు. నేడు సాధించుకున్న భూసంస్కరణ చట్టం, కౌలుదారి రక్షణ చట్టం ద్వారా కూడా భూములు పేదలకు దక్కడం లేదు. ఇచ్చిన పట్టాల భూములను భూస్వాములు, అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు గుంజుకుంటున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ కెవిపిఎస్ డివిజన్ నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# వేసవి విడిదిలు ఇవి..

రోజు రోజుకూ ఎండలు మండిపోతున్నాయి. ఈ సమయంలో చల్లటి ప్రదేశాలకు వెడితే ఎంతో బాగుంటుంది. అక్కడ కూల్ కూల్‌గా ఉంటుంది. ఎంతో ఎంజాయ్ మెంట్ కూడా ఉంటుంది. అలాంటి సమ్మర్ డెస్టినేషన్స్ కొన్ని ఉన్నాయి. వాటిల్లో ఒకటి న్యూజిలాండ్. ఇక్కడ ఎన్నో చల్లటి ప్రదేశాలు ఉన్నాయి. ముఖ్యంగా క్వీన్స్‌టౌన్‌ని అస్సలు మిస్సవద్దు. ఇది రిసార్ట్ టౌన్. కొండలతో ఈ ప్రదేశం ఎంతో అందంగా ఉంటుంది. అంతేకాదు స్కైయింగ్, క్రాస్ కానియాన్ జిప్‌లైనింగ్ వంటి అడ్వెంచర్ స్పోర్టులు ఎన్నో ఇక్కడ ఉన్నాయి. ఇక్కడికి వెళ్లేటప్పుడు ఇన్‌సెక్ట్ రెపలెంట్ తీసుకెళ్లడం మాత్రం మర్చిపోవద్దు. ఎందుకంటే అక్కడ ఎటుచూసినా పచ్చదనం ఉండడం వల్ల రకరకాల పురుగుపుట్రా కూడా బానే ఉంటాయి. అందుకే రెపలెంట్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. మరో సమ్మర్ డెస్టినేషన్ శ్రీలంక. అక్కడ జంగల్ సఫారీలున్నాయి. అంతేకాదు పురాతన దేవాలయ కట్టడాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇసుక బీచుల్ని చూస్తాం. సర్ఫింగ్ కూడా చేయొచ్చు. అక్కడ న్యువారా ఎలియా అనే ప్రదేశం ఉంది. అక్కడ చూడాల్సిన వాటిల్లో హార్స్ రేసింగ్ ఒకటి. స్పోర్ట్‌కార్ హిల్-క్లైంబ్స్ కూడా అక్కడ ఉన్నాయి. బోలెడు టీ, వెజిటబుల్ ఫామ్స్ ఉన్నాయి. అక్కడ రాత్రి సమయంలో టెంపరేచర్లు బాగా పడిపోతాయి కాబట్టి లైట్ జాకెట్ లేదా రగ్గును త ప్పనిసరిగా తీసుకెళ్లాలి. సమ్మర్‌లో చూడాల్సిన మరో ప్రదేశం ఐస్‌లాండ్. ఇక్కడ విక్ ఇ మిర్డాల్ అనే గ్రామాన్ని తప్పనిసరిగా చూడాలి. ఇక్కడ బాగా చల్లగా ఉంటుంది. విచిత్రమేమిటంటే ఈ ప్రాంతం అగ్నిపర్వతాలకు నెలవు. హాట్‌స్ప్రింగ్స్, వాటర్‌ఫాల్స్, గ్లేషియర్స్, బ్లాక్ శాండ్ బీచ్‌లను ఇక్కడ చూడొచ్చు. విక్ ఇ మిర్డాల్ గ్రామం కట్లా అనే అగ్నిపర్వతం పైన ఉంది. నల్ల రాళ్లతో కూడిన బీచ్‌ను ఇక్కడ చూడొచ్చు. ఇక్కడకు వెళ్లేటప్పుడు వులెన్ వేర్ తీసుకెళ్లాలి.

# అడవుల్లో షికారు



వన్యప్రాణుల్ని దగ్గర్నుంచి చూడాలంటే జూకి వెళ్లాలి. కానీ ఎన్‌క్లోజర్‌లలోకంటే అడవిలో స్వేచ్ఛగా విహరించే జంతువుల్ని చూస్తే ఆ మజానే వేరు. ఇలాంటి అనుభవాన్ని సొంతం చేసుకోవాలంటే ఈ ఫారెస్ట్ డెస్టినేషన్ ప్లాన్ చేయాలి.

## పెరియార్ వైల్డ్‌లైఫ్ శాంక్చురీ

777 కి.మీ విస్తీర్ణం ఉన్న ఈ శాంక్చురీ కేరళలో ఉంది. దీన్లో అడవి దున్నలు, సాంబార్ డీర్, అడవి పందులు, వెయ్యి దాకా ఏనుగులు, 35 నుంచి 40 పులులు ఉన్నాయి. మౌంటెన్ సీనరీ, జంగిల్ వాక్‌కు అనుకూలమైన ఈ శాంక్చురీ జంతు ప్రేమికులకు కన్నుల పండగే! దీని నడిబొడ్డున ఉన్న క ృత్రిమ సరస్సు శాంక్చురీ మొత్తానికి ప్రధాన ఆకర్షణ. 1895లో బ్రిటిషర్లు వన్యప్రాణుల దాహార్తి తీర్చటం కోసమే ఈ కొలనును ఏర్పాటు చేశారు. ఉదయం ఈ కొలను దగ్గరకు చేరుకుంటే దాదాపు అన్ని రకాల వన్యప్రాణులను చూడొచ్చు. ఇందుకోసం ఇక్కడ బోట్ క్రూజ్‌లు అందుబాటులో ఉంటాయి. బోట్ మీద అప్పర్ డెక్ మీదకు చేరుకుంటే ఈ జంతువుల్ని స్పష్టంగా చూసే వీలుంటుంది. ప్రయాణ సమయానికి గంట ముందే పడవ దగ్గరికి చేరుకుంటే నచ్చిన సీట్లో కూర్చోవచ్చు. ఉదయం 7 గంటల క్రూజ్ అన్ని రకాల అనుకూలమైనది. ఇలా కుదరకపోతే సొంతంగా బోట్ అద్దెకు తీసుకునే వెసులుబాటు కూడా ఉంది. అడవిలో నీళ్లు లేనప్పుడు మాత్రమే జంతువులు ఈ సరస్సు దగ్గరకు వస్తాయి. కాబట్టి వర్షాకాలంలో కాకుండా వేసవిలోనే ఈ ట్రిప్ ప్లాన్ చేసుకోండి.

ఇలా చేరుకోవచ్చు: పెరియార్‌కు దగ్గరున్న ఎయిర్‌పోర్ట్‌లు తమిళనాడులోని కొచ్చి లేదా మధురై. రైల్లోనైతే కొట్టాయం వరకూ వెళ్లొచ్చు. రోడ్డు ద్వారానైతే మధురై, కుమిలి, ఎర్నాకుళంల నుంచి నేరుగా బస్సులుంటాయి. విశాఖపట్నం నుంచి కొచ్చికి విమానాలున్నాయి. రానుపోను ఛార్జీ 11 వేలు. అక్కడికి చేరుకుని టాక్సీలో శాంక్చురీ ఉన్న టెక్కడి చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచైతే కొచ్చికి నేరుగా విమానంలో చేరుకుని అక్కడినుంచి 154 కి.మీ దూరంలో ఉన్న టెక్కడికి క్యాబ్‌లో వెళ్లిపోవచ్చు. వైజాగ్, హైదరాబాద్‌ల నుంచి ట్రైన్ అయితే కొట్టాయం వరకు చేరుకుని అక్కడినుంచి క్యాబ్ ద్వారా టెక్కడికి వెళ్లాలి. ఛార్జీలు 600 నుంచి 800 రూ.

## ముదుమలై సఫారీ

తమిళనాడులోని మైసూరు, ఊటీల మధ్యలో ఉన్న ముదుమలై నేషనల్ పార్క్ వన్యప్రాణులకు నిలయం. విస్తారమైన ఈ చిక్కని అడవిలో ఏనుగులు, అడవిదున్నలు మొదలు పులులు కూడా ఉంటాయి. ఈ నేషనల్ పార్క్‌లో సఫారీలే ప్రత్యేక ఆకర్షణ. అడవిగుండా తెప్పకాండు జంక్షన్ దాటి పది కి.మీ ప్రయాణిస్తే సఫారీ ఆఫీస్ చేరుకోవచ్చు. ఇక్కడ జీప్, వ్యాన్, ఎలిఫెంట్ సఫారీల్లో నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చు. ప్రతి ఉదయం, సాయంత్రం వ్యాన్ సఫారీ ఉంటుంది. సఫారీ 30 నిమిషాలపాటు సాగుతుంది. ఇక జీప్ సఫారీ అడవి లోపలికి వెళ్లకపోయినా ప్రధాన ప్రదేశాలను చుట్టి వస్తుంది. ప్రైవేటు జీప్ ఆపరేటర్లు నడిపే వీటిని తెప్పకాడు సఫారీ ఆఫీసు దగ్గరే ఎక్కాలి. ఏనుగు సఫారీని ఇక్కడి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నడుపుతుంది. టిక్కెట్లు ఊటీలోని ఫారెస్ట్ ఆఫీసలోనే కొనాలి. సఫారీ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎలిఫెంట్ ఇంటరాక్టివ్ క్యాంప్‌లో ఏనుగులకు ఆహారం పెట్టడం, వాటి చేత చిన్న చిన్న పనులు చేయించటంలాంటివి చూడొచ్చు. ముదుమలై ట్రైబల్స్ తయారుచేసిన ఉత్పత్తులు ముదుమలై టైగర్ రిజర్వ్ సావనీర్ షాప్‌లో కొనుక్కోవచ్చు.

ఇలా చేరుకోవచ్చు: హైదరాబాద్ నుంచి కోయంబత్తూరుకు విమానంలో వెళ్లి అక్కడినుంచి క్యాబ్ ద్వారా ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 4 వేలు. ట్రైన్‌లో కూడా ఇదే దారి. ఖర్చు 2500. విశాఖపట్నం నుంచి వెళ్లాల్సివస్తే ట్రైన్‌లో నేరుగా కోయంబత్తూరు వెళ్లి అక్కడినుంచి క్యాబ్‌లో ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 2000.

## కన్హా నేషనల్ పార్క్

మధ్యప్రదేశ్‌లోని కన్హ నేషనల్ పార్క్‌లో పులులు, చిరుతపులులు, జింకలు, అడవిదున్నలు, 300 రకాల పక్షులు చూడొచ్చు. ఈ అడవిలో ప్రవేశించటానికి మూడు దార్లుంటాయి. వీటిలో ఫేమస్ గేట్ ఖతియా. ఇది ఖతియా గ్రామంలో ఉంటుంది. మిగతా రెండు ముక్కి, సరాహి. కన్హా సఫారీలో విహరించాలంటే ప్రయాణానికి 120 రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో టిక్కెట్స్ రిజర్వ్ చేసుకోవాలి. వీటిలో కేవలం 10 శాతం టిక్కెట్లను ఓపెనింగ్‌కి 10 నిమిషాలముందు సఫారీ గేటు దగ్గర విక్రయిస్తారు. అడవిలో మరింత లోపలికి వెళ్లాలనుకుంటే దానికి అదనంగా చెల్లించాలి. ఉదయం 6 నుంచి 11 గంటలవరకూ, మధ్యాహ్నం 3 నుంచి 6 వరకూ రెండు సఫారీ స్లాట్స్ ఉంటాయి. వీటిలో ఉదయం సఫారీ ఎంచుకుంటే పులుల్ని చూసే వీలుంటుంది.

ఇలా చేరుకోవాలి: హైదరాబాద్ నుంచి నాగపూర్, జబల్‌పూర్, రాయ్‌పూర్...వీటిలో ఏదో ఓ చోటికి చేరుకుని అక్కడినుంచి టాక్సీలో పార్క్‌కు చేరుకోవచ్చు. విమాన ఛార్జీ 3 వేలు. విశాఖపట్నం నుంచి కూడా ఇదే దారిన వెళ్లాలి. విమాన చార్జీ 3 వేలు. ట్రైన్‌లో వెళ్లాలంటే దగ్గరున్న గోండియా జంక్షన్‌కు చేరుకుని అక్కడినుంచి పార్క్‌కు చేరుకోవచ్చు.

## సత్పుర నేషనల్ పార్క్

ఈ పార్క్ మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్‌లో ఉంది. లోతైన లోయలు, ఎత్తైన కొండ చరియలు, వాటర్‌ఫాల్స్, సాల్ చెట్లతో నిండిన చిక్కని అడవి ఈ నేషనల్ పార్క్ ప్రత్యేకతలు. ఇక ఈ అడవిలోని జంతువులను చూడటానికి ఇక్కడ రకరకాల సఫారీలు ఉంటాయి. కేవలం పులుల కోసమే ప్రత్యేకించిన ఎలిఫెంట్ సఫారీలో ఏనుగుల మీదకి ఎక్కి పులులను ఎంతో దగ్గర్నుంచి చూసి ఫొటోలు తీసుకోవచ్చు. ఇలా కాదనుకుంటే సొంతంగా గంట రెండు గంటలపాటు ఏనుగులను అద్దెకు తీసుకుని అడవిలో విహరించొచ్చు. బోట్, కనోయి లేదా కయాక్‌ల మీద నది ఒడ్డున ప్రయాణిస్తూ పక్షుల్ని చూడొచ్చు. హోటల్‌వాళ్లు ఏర్పాటుచేసే జీప్ సఫారీలు కూడా ఎంచుకోవచ్చు.

ఇలా చేరుకోవాలి: ఈ పార్క్‌కు దగ్గరగా భోపాల్, జబల్‌పూర్, నాగపూర్‌ల్లో విమానాశ్రయాలున్నాయి. కాబట్టి అక్కడికి విమానం ద్వారా చేరుకుని టాక్సీ ద్వారా పార్క్‌కు చేరుకోవచ్చు. ఇక్కడికి దగ్గర్లోని రైల్వే స్టేషన్లు ఇటార్సి, పిపారియా, సోహగ్‌పూర్‌లో ఉన్నాయి. ఇక్కడికి చేరుకుని టాక్సిలో పార్క్‌కు వెళ్లొచ్చు. విమానంలో వెళ్లాలంటే విశాఖపట్నం నుంచి ముందుగా హైదరాబాద్ లేదా ఢిల్లీ చేరుకుని అక్కడినుంచి భోపాల్‌కు మరో విమానంలో వెళ్లాలి. మొత్తం ప్రయాణానికి 10 వేలు ఖర్చవుతుంది. భోపాల్ నుంచి పార్క్‌కు నేరుగా ట్రైన్లున్నాయి. ఛార్జీ 600. హైదరాబాద్ నుంచైతే భోపాల్‌కు విమాన ఖర్చు 4 వేలు, ట్రైన్ ఖర్చు 1400. బస్‌లో వెళ్లాలంటే నాగ్‌పూర్ అక్కడినుంచి భోపాల్ చేరుకోవచ్చు. మొత్తం ఖర్చు 1400.

# లంకలో రామాయణ యానం

రావణుడు సీతను ఎత్తుకెళ్లి దాచిన ప్రదేశం. హనుమంతుడు దహనం చేసిన నగరం. లక్ష్మణుని కోసం ఆంజనేయుడు తెచ్చిన సంజీవని పర్వతం ఉన్న ప్రదేశం. రాముడు రావణుణ్ణి సంహరించిన స్థలం. అదే.. శ్రీలంక. రామాయణానికి సంబంధించిన ఎన్నో ఆనవాళ్లను ఇప్పటికీ పదిలంగా దాచుకున్న శ్రీలంకను తప్పక సందర్శించాల్సిందే. ఆ వివరాలు ఇవి.

సీతమ్మను వెతుకుతూ లంకను చేరిన హనుమంతుడు ఆ నగర సౌందర్యాన్ని చూసి అబ్బురపడ్డాడట. ఇది లంకా పట్టణమేనా? పొరపాటున స్వర్గలోకానికి వచ్చానా? అని అనుకున్నాడట. హనుమంతుణ్ణి సైతం మైమరపింప చేసిన లంకానగర శోభ శ్రీలంకలో ఇప్పటికీ కనిపిస్తూనే ఉంటుంది.

గుర్లపోత : రావణుడికి సంబంధించిన అయిదు విమానాశ్రయాలను లంకలో చూడొచ్చు. గుర్లపోతలో విమాన మరమ్మత్తు కర్మాగారం కూడా ఉంది. వాల్మీకి రామాయణంలోనూ ఈ గుర్లపోత ప్రస్తావన ఉంది. రావణుడి విమానం పెద్ద నెమలి ఆకారంలో ఉండేదట. దీనిని సింహళ భాషలో గుర్లపోత అంటారు. అంటే పక్షివాహనం అని అర్థం. విమానాన్ని సింహళ భాషలో దండు మోనరా అంటారు. అంటే ఎగిరే నెమలి అని అర్థం.

సీతా కొటువ : సీతమ్మ కోట అని పిలుస్తారు. సీత ఇక్కడే ఉండేదని చెప్తారు.

అశోకవనం : అశోకవాటిక అని పిలిచే ఈ వనంలోనే సీతాదేవిని రావణుడు బంధించి ఉంచాడు. ఇక్కడి ప్రక ృతి శోభకు సీతమ్మ మురిసి, తనకు త్వరగా వశమవుతుందని ఆశించాడు. ఈ ప్రదేశంలో ఎవరు ప్రతిష్ఠించారో తెలియని వేల ఏళ్ల నాటి సీతారామచంద్రుల విగ్రహాలు మనకు కనిపిస్తాయి. తప్పక చూడాల్సిన ప్రదేశం ఇది.

సీత ఎలియా : సీత ఎలియా అంటే రావణుడు సీతమ్మను ఇక్కడికి రథంలో తెచ్చేందుకు వాడిన దారి అని అర్థం. సీతాదేవి కన్నీటితో ఏర్పడిన నీటికుండ అని ఇక్కడి ప్రజల విశ్వాసం పక్కనున్న వాగులో సీతమ్మ స్నానం చేసేదని చెప్తారు. ఈ నీటి కుండాన్ని ఆనుకుని హనుమంతుని అడుగులను ఇక్కడ చూడొచ్చు. వీటిలో కొన్ని అడుగులు పెద్దవి, కొన్ని చిన్నవి ఉంటాయి. హనుమంతుడు తన ఆకారాన్ని మార్చుకోగలడు అన్నదానికి ఇవి సంకేతంగా కనిపిస్తాయి.

ఉస్సంగోడ : ఇది రావణుడి విమానాశ్రయం. ఇక్కడికి సమీపంలోని మొక్కల్లో నల్లమట్టి ఉంటుంది. ఇది మామూలు నల్లరేగడి మట్టో లేక మరొకటో కాదు. బాగా కాలిపోయి ఉన్నట్లు కనిపించే మట్టి ఇది. ఈ మట్టి ఇలా ఎందుకు ఉందో ఇప్పటి వరకు ఏ శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. హనుమంతుడి లంకాదహనం కారణంగా మట్టి ఈ విధంగా మారిందని చెబుతుంటారు.

ఇస్త్రీపుర : అంటే స్త్రీలు సంచరించే ప్రాంతం అని అర్థం. హనుమంతుడు లంకకు వచ్చి బీభత్సం చేసిన తరువాత రావణుడు ముందు జాగ్రత్త చర్యగా రావణుడు సీతాదేవిని అశోకవాటిక నుంచి ఇస్త్రీపురకు తరలించాడట. ఇక్కడి నుంచి కూడా రావణగోడా అనే ప్రాంతానికి సీతను తరలించినట్టు చెప్తారు. అది ఇస్త్రీపురకు మరోవైపున ఉంది.

గాయత్రి పీఠం (లంకాధీశ్వరార్ ఆలయం) : మేఘనాధుడు(ఇంద్రజిత్తు) తపస్సు చేసి శివుడిని మెప్పించిన స్థలం. ఇక్కడి శివలింగం నర్మదానది నుంచి వచ్చిందట. ఇది ఇక్కడి మొదటి గాయత్రి పీఠం.

పాతాళలోక : ఇది మైరావణుడి రాజ్యం. రామలక్ష్మణులను అపహరించిన మైరావణుడు వారిని ఈ ప్రదేశంలోనే దాచాడు. హనుమంతుడు వచ్చి మైరావణునితో పోరాడి రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. ఈ ప్రదేశం అత్యంత అద్భుతంగా ఉంటుంది.

సంజీవని పర్వతం : ఇది రితిగలలో ఉంది. మేఘనాధుడి నాగాస్త్రానికి మూర్ఛపోయిన లక్ష్మణుడికి స్ప ృహ తెప్పించడానికి హనుమంతుడు సంజీవని మూలిక తెచ్చేందుకు వెళ్తాడు. అయితే సంజీవని మూలిక ఏదో తెలియక మొత్తం కొండనే పెకిలించుకుని వస్తాడు. అది అయిదు ముక్కలై రుమసల, ఇంగాల్, రితిగల, తొలుకొండ, ఇంగిరిపితియ అనే ఐదు చోట్ల పడిందట. ఈ పర్వతాన్ని రాముసోలా అని ఇక్కడి ప్రజలు పిలుస్తారు. ఈ పర్వతం ఒక విచిత్రమైన పర్వతం. ఇది ఆంజనేయుడు తీసుకువచ్చిన సుమేరు పర్వతమే అనడానికి అనేక కారణాలున్నాయి. ఇలాంటి పర్వతభాగం శ్రీలంకలో మరెక్కడా కనిపించదు. మనకు ఇది మామూలు కొండ. కానీ శ్రీలంక ప్రజలకు ఆసుపత్రిగా ఉపయోగపడుతుంది. ఈ పర్వతంలో దొరికే మొక్కలన్నీ ఔషధ మొక్కలే కావటం గమనార్హం. ఈ ఔషధ మొక్కలు పెరగాలంటే ప్రత్యేకమైన మట్టి కావలసి ఉంటుంది. ఈ కొండపై మనకు కనిపించే మట్టి హిమాలయాల్లో మాత్రమే సాధారణంగా కనిపిస్తుంది.





కెలీనియా : రావణుడి తమ్ముడు విభీషణుడి రాజభవనం ఉన్న ప్రాంతం. ప్రస్తుతం బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్న శ్రీలంకలో కెలీనియా చాలా ముఖ్యమైన ప్రదేశం. బుద్ధ భగవానుడు ఈ ప్రాంతానికి వచ్చినట్టు చరిత్ర చెబుతుంది. బౌద్ధులు శ్రీలంకకు వస్తే కెలీనియా చూడకుండా వెళ్లరు. ఆ పక్కనే విభీషణుడి భవనాన్నీ సందర్శిస్తారు. లంక పార్లమెంటులో విభీషణుడి చిత్రపటం సైతం ఉంటుంది.

దునువిల : ఈ ప్రదేశాన్ని కూడా తప్పక చూడాలి. ఇదొక సరోవరం. దునువిల అంటే బాణాన్ని ప్రయోగించిన సరోవరం అని అర్థం. రాముడు రావణుడిపై ఇక్కడే బ్రహ్మాస్త్రం ప్రయోగించాడని చెప్తారు. దీనిపక్కనే ఒక ఎత్తైన కొండ ఉంటుంది. ఇక్కడి నుంచే రామసైన్యాన్ని మొదటిసారి చూశారట.

కటరగమ : యుద్ధం చివరి రోజున ఇంద్రుడి కోరికపై కార్తికేయుడు యుద్ధరంగానికి వచ్చాడట. అందుకు గుర్తుగా ఇక్కడ కార్తికేయుడి ఆలయం కనిపిస్తుంది.

ఎహంగల : అంటే బెడ్‌రాక్ (విశ్రామరాయి) అని అర్థం. ఇక్కడే రావణుడి దేహాన్ని ప్రజలు చివరిసారి నివాళి అర్పించేందుకు ఉంచారట. ఈ కొండ 3 మైళ్ల దూరం నుంచి, మూడు పక్కల నుంచి స్పష్టంగా కనిపిస్తుందట.

దివురుంపోల : దీనర్థం ఒట్టు వేసిన ప్రదేశం. ఇక్కడే సీతమ్మ అగ్నిపరీక్షకు గురై నిలిచిందట. శ్రీలంక న్యాయవ్యవస్థ కూడా ఇక్కడి ఆలయాన్ని గౌరవించి ఇక్కడ వివాదాలకు తీర్పు చెప్పటాన్ని సమ్మతిస్తుందట.

మునీశ్వరం : రాముడు పుష్పకవిమానంలో తిరిగి వెళ్తుండగా రావణుడిని చంపిన బ్రహ్మహత్యాపాతకం వెంట పడసాగింది. అయితే ఈ మునీశ్వరం అనే ప్రాంతానికి రాగానే ఆ దోషం రాముడికి కనిపించలేదట. వెంటనే శివుణ్ణి ప్రార్థించి దోష నివ ృత్తికి ఉపాయం కోరగా శివుడు మానవారి, తిరుక్కోణేశ్వరం, తిరుకేదేశ్వరం, రామేశ్వరంలో శివలింగాలు ప్రతిష్ఠించమని ఆదేశించాడట.

తిరుక్కోణేశ్వరం : ఇక్కడ అగస్త్య మహాముని శివుడి ఆజ్ఞతో ఆలయం నిర్మించాడట. రాముడు ఇక్కడి లింగాన్ని ఆరాధించినట్లు చెప్తారు. ఈ ఆలయాన్ని దర్శించాల్సిందే.

కన్నియ : తన తల్లి అంత్యక్రియల తరువాత స్నానాదులకు మంచి నీరు కరువైందట. అప్పుడు రావణుడు తన త్రిశూలంతో ఏడుసార్లు నేలను గట్టిగా కొట్టాడట. దీంతో ఏడు ప్రాంతాలలోని నీటి ధార ఉబికి వచ్చింది. సముద్రానికి దగ్గరలో మంచినీటి బావులు ఇవి. ఈ ఏడింటిలో నీటి ఉష్ణోగ్రతలు ఏడు రకాలుగా ఉంటాయి. ప్రత్యక్షంగా వాటిని చూడొచ్చు.

సొరంగ మార్గాలు : రావణుడి నిర్మాణ నైపుణ్యాన్ని చాటి చెప్తూ ఇక్కడ అనేక భూగ ృహాలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి. ఇవి మానవ నిర్మితాలని తెలుస్తుంటుంది. ఆనాటి నైపుణ్యం తెలియాలంటే ఈ సొరంగాలను తప్పక చూడాల్సిందే.

ఎలా చేరుకోవచ్చు ? : హైదరాబాద్, విశాఖపట్నం నుంచి కొలంబొకు విమానసర్వీసులున్నాయి. వీసా తీసుకోవడం తప్పనిసరి. రానుపోను విమాన చార్జీలు 15 వేల రూపాయలు అవుతాయి .

# నోవోటెల్ ఇమాజికా కొత్త సెలవు విడిది



దైనందిన జీవితం నుంచి బయటపడి కోరుకున్నట్లుగా గడిపేందుకు అనువైన ఒక చక్కని ప్రదేశమే థీమ్ పార్క్ ఇమేజికా. ఒక నే పథ్య పార్క్, ఒక వాటర్ పార్క్, స్నో పార్క్ ఒక హోటల్ ఇలా అన్నింటినీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా ఇమేజికా మీకు ఒకేచోట అందిస్తుంది. అత్యాధునికమైన హోటళ్లల్లో తలమానికం లాంటిది నోవోటెల్ ఇమేజికా. విభిన్నమైనవన్నీ ఒకే చోట కేంద్రీక ృతమై ఉన్నాయి. ఈ సెలవు విడిదిని మరింత ఉత్సాహంగా మార్చేందుకు గాను, త్వరలోనే ఆసియాలోనే అతి పెద్దదైన స్నో పార్క్ కూడా ఇమేజికాలో ప్రారంభం కానుంది. ఈ విషయమై "భారతదేశంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సెలవులు గడిపే అనుభూతిని కలిగించే ప్రదేశాన్ని ఏర్పాటుచేయడం, ఒక కమ్మని కల సాకారమైనట్లు అనిపిస్తోంది. ఇతర దే శాలకు వెళ్లే పనిలేకుండా దేశంలోనే విడిది కోరుకునే వారికి అత్యుత్తమమైన కేంద్రమిది. మా అతిథులనుంచి వచ్చిన స్పందనలతో మీటింగ్‌లు, ఇన్సెంటివ్‌లు, కాన్ఫరెన్స్‌లు, ఎగ్జిబిషన్లతో పాటుపెళ్లిళ్లు, కుటుంబ సెలవు పర్యటనలకు అనుకూలంగా ఇమేజికాను రూపొందిస్తున్నాం" అన్నారు యాడ్‌ల్యాబ్స్‌కు చెందిన పూజా శెట్లిదేవరా. ఇమేజికాలో నడిచే విలాసవంతమైన నాటకంలో ఎవరైనా భాగం కావచ్చు. అలీబాబా డెన్‌లో దొంగలను కాల్చేయవచ్చు. భారతీయ డైనోసార్ అయిన రాజాసారస్ నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. మేజిక్ రంగుల రాట్నంలో తిరగవచ్చు. సరస్సులో కనిపించే జీవాలతో ఆడుకోవచ్చు నీటి తుపాకులతో మీ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కాల్చవచ్చు. ఇలా మిమ్మల్ని అబ్బురపరిచే ఎన్నెన్నో ఆటలు, నేపథ్యాల సమాహారమే ఈ నోవోటెల్ ఇమేజికా. కల్పిత సముద్రాల్లో అట్టడుగు ప్రాంతాల్లోకి డ్రైవ్ చేసి, డార్క్ ప్రిన్స్ రహస్యాలను ఛేదించవచ్చు. గోల్డ్ రష్, నైట్రో, స్క్రీమ్ మెషీన్, డీప్ స్పేస్, డేర్ 2 డ్రాప్ వంటివి మిమ్మల్ని గుక్క తిప్పుకోనీకుండా ఉద్రూతలూగిస్తాయి. ఈ పార్కుల్లో వినోదం, నవ్వులు, సాహసం, విందు, షాపింగ్, ఆతి?థ్యం అన్నీ ఉన్న అద్భుత మైన విడిది ప్రాంతమిది. ఇమేజికా, ఆక్వామేజికాల్లో ప్రవేశానికి టికెట్ ధరలు వరుసగా రూ. 1599, 899. సెలవు విడిదిని, నేపథ్య పార్కులను భారత దేశంలో తిరిగి నిర్వచించే స్థాయిలో ఎదుగుతున్న ఈ పార్కు మీ కుటుంభానికి అత్యధిక వినోదాన్ని తప్పనిసరిగా అందిస్తుంది.





–రచయిత కందుల కార్తీక.

## ఓ... ప్రియతమా...

మనసంతా భావాల రూపమా మది నుండి మాటలు రాని మౌనమా..ఊహల్లో ఉప్పొంగుతున్న స్వప్నమా..
కళలు కనే కన్నెతీరమా... నవతరం కళలుకు సమాధి కడుతున్న సంప్రదాయమా...మతాల మారణ హెూమానికి మండిపోతున్న హృదయమా.?కులాల కుంపట్లోపడి కూలీ ఖాళీపోతున్న ప్రేమ సామ్రాజ్యమా.? అమ్మ నాన్నల అపనమ్మకపు ఆలోచన రహిత సమాజపు స్వార్థమునకు సతమతమవుతున్న నవలోకమా...
నలిగి పోతున్న తరుణమా..ఐనా ఆగని కులమతాల కురుక్షేత్రమా...?ఆపేదెవరు నేస్తమా...?
ఓ...ప్రియతమా...విషాద హృదయంతో రాస్తున్న
నా...కన్నీటి రాతలు.
అమృతమై వెలుగు పంచే ప్రేమ ఆలహాలమై నా..ఆయువుని అల్లకల్లోలం చేస్తుంటే,
ఆపుకోలేక చెబుతున్న
నాగుండె వ్యధ.
జీవితాన్ని ఇస్తదంటే
ప్రేమ చీకటిని పంచే...
కళకాలం నిప్రేమ తోడు అనుకుంటే....
కన్నీరే తోడు ఇచ్చావెంటి..?
లేలేత కుసుమాన్ని కదా..?
కన్నీటి బాధని మోయలేక పోతున్న.
ప్రేమ పంజరంలో బందించావు కదా?
అలల ఆకాశంలో ఎగురలేక పోతున్న
చీకటి కన్నీటిలోకి దించావు కదా...?
వేకువ సంద్రంలో ఈదలేక పోతున్న...?
అనురాగాల ఆకాశంలో బందీకాననై ఆప్యాతలతో అందరి గురించి ఆలోచన చెసి ఆరాట పడే చిట్టిగువ్వను.చావాలి అనుకున్న చావు ధరి చేరక చస్తూ బ్రతుకుతున్న చంటి పాపను. కనులు చూసే ప్రపంచం ఒక్కటైనా,చూసే వ్యక్తి ఒక్కరైనా.కనులు మాత్రం 2.కనులు కళలు కనే కన్నె ప్రేమ ఒక వైపు.
కన్నవారి ప్రేమ ఇంకోవైపు.కళలగుడి...కన్న ఓడి..
ఏది గొప్ప అంటే ఎలా...?దేని విలువ దానిదే కదా...?
2 కనులు వాళ్ళు.
ప్రాణం పోసే ప్రేమ
నీకోసం పరుగులు తీస్తుంటే
వేకువలోని వెన్నెలలాగా
నిప్రేమ కోసం నా మనస్సు పరితపిస్తుంటే..?
ఏమి చేసేది నేస్తమా...
ఓ... ప్రియతమా...
కన్నవారిని ఎదిరించలేక..
ప్రేమ బాధను భరించలేక
నేనే ఇలా ఉన్నందుకు కారణం తెలియక
కాలం కలిసి వచ్చేదాక
అమ్మనాన్న మనస్సుకు నచ్చేదాక
నువ్వు నా దరిచేరేదాక
మనం కలిసి నా ప్రేమ గెలిసేదాక
ఎదిరి చూస్తాను నేస్తమా..
ఓ... నా ప్రయతమా...

## జనజాగృతి

కలానికి కులం లేదు
కవనానికి మతం లేదు
సాహిత్యానికి
భాషాబేధం లేదు
ఉన్నదల్లా
ఒక్కటే .....
ప్రశ్నించే తత్వం
ప్రక్షాళన చేసే నైజం
మార్పు తెచ్చే గుణం
మేల్కొలిపే భావజాలం
మేలు చేసే భాషాభావం
ఎదిరించే పిడికిలి
మానవత్వం కోసం
నిత్యం పోరాడే పటిమ
సమానత్వం కోసం
పరితపించే హృదయం
అదే కలం.....
అదే కవనం....
అదే సాహిత్యం...

## పునరాగమనం

సింధువంత ద్ఃఖాన్ని మోయలేక
కన్నీటి బిందువు ఓడి పోయింది!
హృదయ ఘోషని
విప్ప లేక భాష ఓడిపోయింది!
తత్వం తెలియక కవిత్వం ఓడిపోయింది!
తిమిరాన్ని తరమలేక
మిణుగురు ఓడిపోయింది!
రాత్రి స్వప్నాలను సాకారం చెయ్యలేక
ధరిత్రి ఓడిపోయింది !
మానవత్వపు గాయాలు మాన్పలేక
న్యాయం ఓడిపోయింది !
నేతల రాతలు నమ్మి
ప్రజాస్వామ్యం ఓడిపోయింది !
కానీ, చెట్టు ఓడిపోలేదు
రాతిలో కూడా తేమని తీసుకుని
ప్రతి వత్సరం వసంతాన్ని ఇస్తోంది !

# రగులుతున్న అక్షరాల కొలిమి నెమిలేటి




నెమిలేటి కిట్టన్న చిత్తూరు జిల్లా పడమటి మండలాల కరువు కాటకాల ఆకలి నెగళ్ళ సెగల తాకిళ్ళని తట్టుకోలేక వెర్రి పరుగులు తీసి వచ్చిన మట్టి మనిషి. పల్లె పెత్తందారీల అసూయల మంటల్లో పొగచూరిపోయి ఎలాగో అక్షరాల మలాము రాసుకుని కురుపుల్ని మాన్పుకుని బతికి బట్టకట్టిన గట్టి పిండం. భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో అడవులని ఆశ్రయించి, ఆ తరువాత జనజీవన స్రవంతిలో కలిసిపోయిన ప్రజాకవి. కిట్టన్న కవిత్వం ప్రజల పక్షంలోనే ఉంటుంది. ప్రజల గొంతుకై వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో వచ్చి రగులుకొన్న ఆయన తాజా కవిత్వం 'అక్షరాల కొలిమి' చర్చనీయం.
నెమిలేటి కవిత్వంలో ఎడారి అడవుల్లో మండుటెండల్లో ఎండి, కార్చిచ్చుల్లో మండి, బతికి బట్టకట్టిన ఆ చిగరచెట్టుకున్న చేవలాంటి ముతకతనం కనిపిస్తుంది. 'తొలకరి చినుకుల్లో తడిసిన/ మట్టి పరిమళం అమ్మ' 'నీ బాధనంతా తన మనసుతో తడిమిన తల్లి' అన్న మాటలు, తల్లిదండ్రుల్ని అక్షరాల సీతాకోకచిలుకలుగా చేసిన ఊహ అతని భావుకత్వపు లోతుల్ని తెలియజేస్తాయి. అందరూ నటసార్వభౌములే పద్యం కవి మనిషిని ఎంతగా చదివేశాడో తెలియజేస్తుంది. మనిషిలోని మృగాలని వ్యంగ్య బాణాలతో కొట్టి చంపేస్తుంది. రాజ్యం దాని ప్రతినిధులు తమ ఇష్టం వచ్చినట్లు అరాచకాలు చేస్తుంటే ఎవరు పెదవి విప్పకున్నా అక్షరాలు ఊరుకోవని, అవి మాట్లాడుకొని ఆ వినాయకులను గద్దె దించుతాయని, రాజకీయ పెత్తందారీ తనానికి అంతిమ సంస్కారం చేస్తాయని ధైర్యంగా హెచ్చరిస్తాడు నెమిలేటి. ప్రజల సొత్తైన విశాఖ ఉక్కును పరులపరం చేస్తే ఉక్కు పిడికిళ్ళు బిగుస్తాయని హెచ్చరిస్తున్నాడు.
నెమిలేటి అక్షరాల కొలిమిని చేతిలో పట్టుకుని పద్యాల్ని చదివి పక్కన పెడితే ఒళ్ళంతా కొలిమివద్ద చలి కాచుకున్నప్పటి కమురువాసన కొడుతుంది. అలా ఒక మార్మికమైన వింత అనుభవం కలుగుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో సేద్యం జవసత్వాల్ని కోల్పోయింది. పల్లెని పుడమితల్లిని నమ్ముకున్న భూమిపుత్రులు తమ నమ్మకం వమ్ముకాగా వలసలెత్తి నగరాలకు వెళ్ళిపోయారు.
ఇప్పుడు జనాల్లేక మాటల్లేక బంధుత్వాల్లేక ఆప్యాయతల్లేక ఆదుకునేవాళ్ళు లేక పరిచితుల్లేక ఒకప్పటి ఆనవాళ్ళు కూడా లేక పల్లె ఒక జ్ఞాపకాల చెట్టుగా మిగిలిపోయిందని నెమిలేటి బాధపడతాడు. గ్లోబలైజేషన్ ప్రక్రియలో బహుళ అంతస్థుల భవనాలు లేస్తున్నాయి. పూరిండ్ల సంస్క ృతి కనుమరుగైపోతున్నది. ఒకప్పుడు ఇంటికి వెన్నై నిలిచిన నిట్రాయి లాంటి వాటినీ మరిచిపోతున్నాం. "నేనురా నీ పూరిగుడిసె నిట్టాడునురా, అప్పుడే మరిచిపోతివేమప్పా" అని దాన్ని మనతో మాట్లాడిస్తాడు కవి. గతం పునాదులపై వివేకంతో కూడిన భవిషత్తును నిర్మించుకోవాలన్న సందేశం అందులో కనిపిస్తుంది.
కరోనా సమయంలో ఇలాంటి రోజొకటి వస్తుందనుకోలా అంటున్నపుడు కూడా "కులం కుంపటి నెత్తిన పెట్టుకొని ఊరేగినోడా/ మతం మత్తుమందు/ నరనరాన నింపుకున్న వాడా/ యాడబాయరా నీ కులం, నీ మతం/ కరోనా కాటుకు వ్యాక్సిన్ వస్తుందని చెప్పగలను/ నీ కులం భూతాల్ని అంతం/ చేసే మానవీయ లేపనం/ తయారు చేసే మొనగాడెక్కడీ" అని సామాజిక స్ప ృహని ప్రదర్శిస్తాడు.
మామూలు మాటల్లో సాదాసీదాగా చెప్పినా 'చివరి వీలునామా రాసుకుందాం' పద్యంలో సాటి వ్యక్తులైన స్త్రీలపై అత్యాచారాలకు పాల్పడకుండా ఒక ఒప్పందంలా కట్టుబాటు చేసుకుందాం అన్న కవి వాక్యాలు అతని హృదయ స్వచ్ఛతని తెలియజేస్తాయి. స్త్రీల పట్ల తనకున్న అనుకంపనీ గౌరవ భావాన్నీ వెల్లడిస్తాయి. 'జీవకారుణ్యం లేని నువ్వు/ ఒట్టి బండరాయివి కదరా' అంటూ ప్రకృతి పట్లా ప్రకృతి ఆనవాళ్ళైన వృక్షజాతుల పట్లా, జంతుజాలం పట్లా బాధ్యత కలిగి మసలుకోమంటాడు.
చెయ్యరాని అన్యాయాలూ అణచివేతలూ చేస్తూ ఏ వైరుధ్యాలూ లేవు కలసిపోదాం రమ్మని పిలిస్తే ఎట్లా రమ్మంటావని పెత్తందారీ కులాలవాళ్ళని నిలదీస్తాడు. 'దుర్మార్గపు ఖడ్గాన్ని చేతబట్టిన వాడ్ని/ నీ మధురకవిత్వం మారుస్తుందా?' అని కవి కవిత్వపు శక్తిని శంకిస్తాడు. అమెరికాలో జార్జి ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడి ప్రాణాల్ని శ్వేతజాతి దురహంకారం బలిగొన్నపుడు కడుపుమండిన కవి 'నలుపంటే శ్వేతసౌధంపై/ రపరెపలాడిన విజయపతాకం/ నలుపంటే జాత్యహంకారాన్ని/ నిలువునా నరికే గండ్రగొడ్డలి...' అంటూ ఎమోషనల్‌గా ఇచ్చిన నిర్వచనాల సమాహారాన్ని చదివితీరాలి.
నెమిలేటికి పరకాయ ప్రవేశం చేసే విద్య కూడా బాగా తెలుసు. నా అంతరంగ మందిరం కవితలో ఒక శృంగార శ్రామికలోకి ప్రవేశించి 'కైపెక్కించే కళ్ళతో కసిగా/ నా కాటుక కన్నులనే చూశాడు/ తప్ప కాళరాత్రుల రుచులతో/ అలసిపోయిన నా మనోనేత్రాన్ని చూడలేదెవడూ/ వాడు నా నుండి తృప్తిని/ కొల్లగొట్టి బోనసుగా ఇచ్చిన/ రోగగ్రస్త జీవితం నాది' అని ఆర్తితో అన్న మాటలు కదిలించివేస్తాయి. కరోనా కష్టకాలంలో పాలకుల నిర్లక్ష్యవైఖరిని ఎండగడుతూ 'శవాల గుట్టల మధ్య కూర్చొని/ కమురు వాసన ఆస్వాదిస్తూ కునుకు తీస్తున్నాడు/ రోగిష్టి భారతాన్ని/ కలలు కంటూ/ భవిషత్తు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్న వేళ/ నా దేశానికి జ్వరం వచ్చింది' అని చురకలేస్తాడు. నెమిలేటి శ్రమసంస్క ృతిని ఇష్టంగా హత్తుకుంటాడు. 'తనువంతా శ్రమసుగంధం పూసుకున్న/ తూర్పున ఉదయించిన సూర్యుడు నాన్న' అని వర్ణించడంలో శ్రమపై తనకున్న అమితమైన గౌరవం ద్యోతకమవుతుంది. రాయలసీమలో బతుకు ఛిద్రం కావడానికి హేతువుల్ని ఏకరువు పెట్టి వాటిని చూసి తనలో బాధల ముల్లు చెట్టయి మొలిచిదంటున్న నెమిలేటిలో ప్రాంతీయ అస్తిత్వప్రీతి కూడా మెండుగానే కనబడుతుంది.
'పరిమళించిన పద్యం'లో కవిత్వ తత్వాన్ని కూడా ప్రస్తావించాడు ఈ కవి. తన కవిత్వం ఉబుసుపోక కోసం రాసేది కాదు. అది చైతన్యస్ఫోరకం. గుణాన్నీ తెలుగుదనాన్నీ ఆపాదించి చెప్పిన ఆ పద్యం నిజంగానే పరిమళిస్తోంది. బీజాక్షరాలై మొలుద్దాం, ప్రకృతిమాతా వర్ధిల్లవమ్మా, భూమి నా భావావేశం, మా ఊరికి రాజధానొచ్చింది కవితల్లో ప్రకృతిపై ప్రేమతో బాటు సమస్త శుభాలనూ వృక్షాలతో కూడిన ప్రకృతే ప్రసాదిస్తుందని, ఆ ప్రకృతిని ప్రాకృతికమైన విపత్తులనుండి, కబ్జాకోరుల నుండి కాపాడుకోవాలని పిలుపునిస్తాడు. 'మట్టిని ధ్వంసం చేసినవాడు/ మట్టి గొట్టుకు పోతాడంతే' అని తీవ్రస్వరంతో శపిస్తాడు. మట్టిన నమ్ముకున్న రైతులు ప్రపంచీకరణలో, సెజ్జుల జాతరలో, రాజధాని భూసేకరణల్లో భూమిని కోల్పోయి కార్పొరేటు కంపెనీల వద్ద బానిసలుగా మారడాన్ని చూసి, పచ్చని పంటభూములు కాంక్రీటు జంగిల్లుగా మారిపోవడం చూసి ఆక్రోశిస్తాడు. ఒక గురువుగా నెమిలేటి బాలల్ని ఎంతో ఇష్టపడతాడు. కరోనా కాలంలో వాళ్ళకి దూరమై బడిలేక బాల్యం ఏమవుతున్నదోనని పదేపదే ఆందోళన చెందుతాడు. మనువు వారసులు మళ్ళీ పేట్రేగి దేశాన్ని కులం మంటల్లో తగులబెడుతున్నారని, దేశ మూలవాసుల ఆనవాళ్ళని చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారని, దేశీయుల్ని పరదేశీయులుగా చిత్రిస్తునారని, ప్రశ్నించే హక్కును కబ్జా చేస్తున్నారని, ఏం తినాలో ఏం తాగాలో కూడా వాళ్ళే నిర్దేశిస్తున్నారని ... అలాంటి కుహనా దేశభక్తులకు బుద్ధి వచ్చేలా మన జెండాను నిండుగా ఎగురనిద్దాం అంటున్నాడు నెమిలేటి. నెమిలేటి అక్షరాల కొలిమి టైటిల్ పద్యం కవి ఎందుకు అక్షరాల కొలిమై రగిలిపోతున్నాడో లోతుగా సూటిగా చెబుతుంది. 'నా పూర్వీకుల ముద్రలు చెరిపేసిన రోజే/... మా నానమ్మ చెప్పిన/ బ్రహ్మం గారి తత్వాల సాక్షిగా/... ఎవడో పనిగట్టుకుని ఏక శరీరంలాంటి/ మా ఉమ్మడి కుటుంబాన్ని చాలా శ్రద్ధగా/ నిలువునా చీల్చి/ నా వెన్నెల/ బాల్యంలో చీకట్లు నింపి/ నన్ను బడికి దూరం చేసినప్పుడే/... మా ఊరి కరణం దగ్గరకు వెళ్లి/ నా కులం సర్టిఫికెట్ ఇమ్మంటే/ నువ్వు చదువుకుంటే/ నాకేమొస్తుందని ప్రశ్నించిన/ వాడి నాలుగెకరాల ఎర్రనేలలో/ మేడిపట్టి దుక్కి దున్నిన/ నా రెండు చేతులు/ బొబ్బలెక్కినప్పుడు/... మా వూరి జుట్టుసామి/ కులంతక్కవోడికి నీకు చదువెందుకురా? అంటూ/ చదువుకుంటే బొత్తిగా చెడిపోతావురా అన్నప్పుడు/... ఆటపాటలతో ఉల్లాసంగా/ సాగుతున్న నా చదువు/ ఉన్నపళంగా డ్రాపౌట్ విద్యార్థిని చేసినప్పుడు/ రెండు సంవత్సరాల పాటు/ మా మడిచెక్కలో/ అడుసు తొక్కే మట్టి పాదాన్నైనప్పుడు/... మా భాగానికొచ్చిన/ నాలుగు కొండ్రల నేలలో/ వేరుసెనగ విత్తునై మొలిచి/ పూతకొచ్చేవేళకు కురవని/ మొండి జీమూతల్ని జూచిన/ అమ్మానాన్నలు/ చేసిన అప్పు తీర్చడానికి క్వారీలో కంకర రాళ్లైనప్పుడు/ నాలో రగులుకొంది కొలిమి' అంటాడు కవి. అలా తన బాల్యం చుట్టూ ఆవరించిన తమ నిస్సహాయత ల్లోంచి, అవమానాలు అణచివేతలు కుట్రలపై పుట్టిన కసిలోంచి ఆ అక్షరాల కొలిమి రగులుకున్నది. "అది మామూలు కొలిమి కానేకాదు/ ఈ అసమ సమాజాన్ని అంటుకున్న/ సకల రుగ్మతలను/ నయంచేసే దివ్యౌషధాన్ని/ పుక్కిటబట్టి ఊదుతున్న కొలిమి" అని కవే స్పష్టం చేస్తాడు. అది అసలుసిసలు సృజనకారుడి ప్రతిజ్ఞ. నెమిలేటి కావ్యం పొడుగునా ఎక్కడా పట్టుసడలకుండా చిక్కగా అల్లగలిగిన మరీ కవిత్వపు లోతుల కిటుకులు తెలిసిన నెరజాణ కాకపోవచ్చు.కానీ తన నేపథ్యం నుంచి పుట్టిన తనలోని కసి ఆయన వాక్యాలకు కత్తివాదర నిచ్చింది. తనని ప్రగతిశీలవాదిగా ప్రజాతంత్రవాదిగా సమరశీలిగా ప్రజాకవిగా చేసింది. అలా కొలిమిలా రగులుతున్న నెమిలేటి కిట్టన్న కవిత్వాన్ని స్థానిక సాహితీ సమాజాలు గుర్తించకపోవడంలో పెరటిచెట్టు వైద్యానికి పనికిరాదన్న నిర్లక్ష్య వైఖరి కనబడుతుంది.

# మధురమైన గజళ్ల సవ్వడి

తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు పిల్ల కాలువల్లా, సెలయేరుల్లా, నదుల్లా ఈనాడు ఉరుకులు పరుగులతో ప్రవహిస్తున్నాయి. ఈమధ్య బాగా వినిపిస్తున్న ప్రక్రియ పేరు గజల్. గజ్జలు కట్టుకుని మరి ఘల్ ఘల్‌మని నడుస్తోంది గజల్ సుందరి. పరాయి భాష నుంచి వచ్చినా తెలుగు భాషలో కాస్త ఒదిగి, కాస్త స్వతంత్రతను అద్దుకుని మరీ అన్ని సభలూ సమావేశాల్లో తన గొంతుకను స్వేచ్ఛగా, మధురంగా వినిపిస్తోంది.
ఇదేమంత తేలికైన ప్రక్రియ కాదు. అలా అని రాయలేక పోయేంత కఠినమూ కాదు. గజల్ నాడి పట్టుకున్నాక రోజుకు ఒక్క గజలైన రాయకుండా ఉండలేని స్థితికి వస్తారు గజల్ కవులు.
గజల్ ప్రక్రియలో రాసేటప్పుడు ముఖ్యంగా తీసుకోవల్సిన అంశం ప్రేమ, విరహం, తాత్వికత. ఈ భావాలను పలికించాలంటే కాస్త భావుకత్వం అక్షరాలకు అద్దాలి. జ్ఞాపకాలను కాస్త ఓపిగ్గా తవ్వి తీయాలి లేదా గొప్పగా ఊహాశక్తి అయినా ఉండాలి. ఈమధ్యన గజళ్ళలో సామాజిక అంశాలు, భక్తి గీతాలు కూడా వస్తున్నాయి. గజళ్ళు మనం ఇతరులతో సంభాషిస్తున్నట్లు ఉండాలి. అంటే ఎవరికో ఒకరికి మనం చెబుతున్నట్లు ఉండాలి. మనం రాసిన గజల్‌కు గాన యోగ్యత ఉండాలి. అంటే లయాత్మకంగా ఉండాలి. మృదువైన భావాలు మెల్లమెల్లగా సాగుతూ ఆ నడకలో లయ వినిపించాలి. పాఠకుల మనసులో చెరగని ముద్ర వేయాలి. వీటితో పాటుగా రధీఫ్, కాఫియాల నియమాలను, మాత్రా ఛందస్సును పాటించాలి. ఎంత స్వతంత్రంగా రాసినా కూడా మూలంలో ఉన్న నియమాలను పూర్తిగా గట్టున పెట్టకూడదు కదా... అప్పుడు అది గజల్ అని మనం మాత్రమే చెప్పుకోవలసి ఉంటుంది. గజల్ అంటే చాలా సున్నితంగా అక్షరాలు చదువుతుంటేనే మనసులో బాణీ కట్టేలా అతి రమ్యంగా ఉండాలి.
నా దృష్టిలో గజల్ అంటే ....
"గొంతు దాటిరాని గుండె ఊసులేవో
అక్షరమై కళ్ళముందు మెరవడమే...
మనసులోని ఆర్ధత కరిగి కరిగి ఓ హిమనదంలా
కాగితాన్ని ప్రేమగా తడపడమే..."
రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బాగా గజళ్ళు రాస్తున్న వారిలో శ్రీమతి విజయ గోలి కూడా ఒకరు.
ఫేస్బుక్‌మాధ్యమం లో ప్రతిరోజూ ఓ కొత్త గజల్‌తో ఉదయానికి స్వాగతం పలకడం ఆమె దినచర్యలో భాగం. గజళ్ళు మాత్రమే కాకుండా వచన కవిత్వం, అప్పుడప్పుడు కథలు కూడా రాస్తుంటారు. తెలుగు సాహిత్యంపై ముఖ్యంగా గజళ్ళ పైన మక్కువ ఎక్కువ అనే చెప్పాలి.
గత ఏడాది మొదట వచన కవితా సంపుటి తరువాత ఒకేసారి రెండు గజళ్ళ సంపుటాలను ఆవిష్కరణ గావించారు. అవి : పిల్లన గ్రోవి, చిత్రవీణ. ఈ రెండు సంపుటాలకు ముఖ చిత్రాలు, రేఖా చిత్రాలు ప్రముఖ చిత్రాకారులు 'కూచి' వేయడం అదనపు ఆకర్షణ. 'పిల్లన గ్రోవి'లోని గజళ్ళు పాఠకుల హృదయాలను తన్మయత్వానికి గురిచేస్తాయి. సుమారు 47 గజళ్ళతో ఈ రాధా మాధవీయాన్ని 'పిల్లన గ్రోవి'గా మన ముందుంచారు.
" కన్నులలో కార్తీకం వెలుగులాయె
కమనీయం
కొలనులోని దీపాలే కలువలాయె
కమనీయం"
పై మత్లాలో కన్నుల్లో వెలుగులు కార్తీక దీపాలుగా ప్రకాశిస్తే కొలనులో వదిలిన దీపాలేమో కలువల్లాగా శోభిస్తున్నాయని మనకో చక్కటి దృశ్యాన్ని చూపెడతారు.
" వెదురు పుల్ల రాగాలే వినిపించెను
మధురముగా
నిను తాకిన ఆనందం నినదించెను
మధురముగా"
ఈ మత్లాలో నీ మేను తాకితే కలిగే ఆనందం వేణువు వినిపించిన రాగమంత మధురమని మనోహర వర్ణన.
"పెదవులపై నీ నామమె పల్లవించు
ప్రణవముగా
విశ్వమంత నీ రూపమె అగుపించెను మధురముగా"
ఎటు చూసినా నీ రూపమే ఏ శబ్దమైన నీ నామమే అనడంలో అలౌకికమైన ప్రేమ దాగుంది.
"కనులు మూసి తలచితివా నీ కలలో నేనుంటా
మనసు తట్టి పిలిచితివా మాటలలో నేనుంటా"
కళ్ళు మూసి నిదురించే వేళ కలవై, కనులు తెరచి మెలకువగా ఉంటే మాటవై... నువ్వు తప్ప వేరే ఏమీ లేదు ఈ జగతిలో అంటారు.
"పూల బాస తెలుసుంటే పువ్వులాగ నవ్వేవు
మనసు భాష ఎరిగుంటే మౌనాన్నే వీడేవు"
ఈ కవయిత్రి అన్నట్లు పూల బాసలు, మనసు భాషలు రెండు తెలియాలి ప్రేమలో. అపుడే పువ్వులాగా నవ్వడం మౌనానికి సెలవివ్వడం తెలుస్తుంది. ఇక్కడ అన్ని మత్లాల్లోనూ మనకు రసాత్మకమైన ప్రేమ కనిపిస్తుంది. రధీఫ్‌తో పోటీపడుతూ కాఫియాలు ఈమె గజళ్ళ నిండా కనిపిస్తాయి. ఈ సంపుటిలో అష్టవిధ నాయికలపై రాసిన ఎనిమిది గజళ్ళు ఉన్నాయి. 'చిత్రవీణ'లో మొత్తం 56







గజళ్ళు ఉన్నాయి. ప్రతి ఒక్క గజల్ ఓ ప్రేమ ధార.
ఉదాహరణకు కొన్ని మత్లాలు చూడండి.
"చిత్రవీణ పాడినదీ చైత్రవర్ణ రాగాలే
వనమంతా ఆలపించె వలపు సిరుల గానాలే!"
చిత్రవీణ స్వరాలలో వనమంతా వర్ణాలను అద్దుకోవడమే కాకుండా వలపు సిరులను కూడా వనాలకు పంచుతాయంటూ మనల్ని ఓ ఆహ్లాదకరమైన ప్రకృతిలోకి తీసుకుని వెళ్తారు.
"ఒక్క నవ్వు కానుకగా ఇవ్వలేవ ఒక్కసారి
కలనైనా నీరూపును చూపలేవ ఒక్కసారి"
ఒక నవ్వు నవ్వడానికి ఏమంత కష్టం. అలాగే కలలోకి రావడానికి కూడా... అంటూ సున్నితంగా అడుగుతున్నట్లు ప్రేమగా మందలిస్తున్నట్లు ఉందీ మత్లా.
"మనసెందుకొ గమ్మత్తుగ గగనవీధి తేలుతుంది.
ఏమైనదొ తెలియకుంది ఎదచప్పుడు పెరుగుతుంది".
ఎందుకో గుండె చప్పుడు వేగం పెరుతోంది. అలాగే మనసు కూడా ఆకాశంలో తేలుతోంది. పరిపరి విధాలుగా మనసులోని అలజడులు, ఆనందాలు ప్రేమలో సాధారణమైనవే!
"గుసగుసగా ఊసులేవొ చెబుతుంటే బాగుంటది
గాలికున్న చెవులేవో వినకుంటే బాగుంటది"
ఈ మత్లాలో గమ్మత్తయిన భావన వింటుంటే ఎంతో బాగుంది కానీ ఈ పాడు గాలి మాత్రం వినకుంటే బాగుంటుంది. లేకుంటే ఈ గాలి వీచినంతమేర గుసగుసలు గుప్పుమంటాయి అనడం గమ్మత్తే కదా!
"జ్ఞాపకాల పుటలలోన నెమలీకే నా చెలియ
అగరుపూల నెత్తావుల సౌగంధికే నా చెలియ"
చెలి జ్ఞాపకాలు ఎంత మధురమైనవో ఎంత పరిమళ భరితమో రసాత్మకంగా వినిపిస్తుంది
ఈ మత్లాలో!
ఈ కవయిత్రి తన గజల్ రచనలతో ఇలాగే సాగిపోవాలిబీ సరికొత్త రాగాలు పలికిస్తూ, చైత్ర వీణలా ప్రతి మదిలో పువ్వుల పరిమళాలను కురిపిస్తూ. గజళ్ళు మాత్రా ఛందస్సుతో రాయడం ఒక ఎత్తైతే లయబద్ధంగా శ్రోతల మనసు దోచుకునేలా రాయడం మరో ఎత్తు.. ఈ రెండు ఎత్తులను తన గజళ్ళలో నింపుకుని ఏకధాటిగా రాస్తున్న కవయిత్రి విజయగోలి. ఈ 'చైత్రవీణ', 'పిల్లన గ్రోవి' మంచి ప్రాచుర్యం పొందాలని ఆకాంక్షిద్దాం.

# ఉద్యమంలా..ఉద్యోగం!



ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది.

ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది. తెలంగాణలో ఆ మహాదాన మహోద్యమ సారథి, 'జీవన్‌దాన్' ఇన్‌చార్జి.. ప్రొఫెసర్ జి.స్వర్ణలత. ఆమె నేతృత్వంలో ఆ ప్రాజెక్ట్ దేశానికే పాఠాలు నేర్పుతున్నది. ఎందుకంటే, గత ఏడాది దేశవ్యాప్తంగా ఇరవైనాలుగు శాతం అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు మన దగ్గరే జరిగాయి. 'ఈ మార్పు ఏ ఒక్కరితోనో సాధ్యం కాలేదు, సమష్టి కృషి ఫలితం'

**అంటున్నారు స్వర్ణలత..**

జీవన్‌దాన్ బాధ్యతలు స్వీకరించే సమయానికి నా వయసు ముప్పై. నెఫ్రాలజీ డిపార్ట్ మెంట్‌లో పదేండ్ల నుంచీ పనిచేస్తున్నా. నిమ్స్‌లో నా కంటే సీనియర్లు చాలామందే ఉన్నా.. నన్నే ఎందుకు ఎంపిక చేశారో అర్థం కాలేదు. కానీ ఆనందంగా అనిపించింది. నేను చిన్నప్పటి నుంచీ చాలా చురుకు. నాన్న మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌లో పనిచేసేవారు. మమ్మల్ని క్రమశిక్షణతో పెంచారు. ఆయనకు రెండేండ్లకు ఒకసారి బదిలీ అయ్యేది. అలా తరచూ స్కూల్ మారేదాన్ని. ఎక్కడున్నా తెల్లవారుజామునే నిద్రలేచేవాళ్లం. కంటోన్మెంట్ ఏరియాలో వాకింగ్ వెళ్లేవాళ్లం.

ట్రైనీ సైనికులతో కలిసి వ్యాయామం చేసేవాళ్లం. అందులోనూ కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతోపాటు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగా జరిగేవి. నాకు గణితం అంటే ఇష్టం. కానీ, ఇంట్లో ఒకరు డాక్టర్ కావాలని నాన్న కోరిక. ఆయన మాట కాదనలేక.. నా ఇష్టాన్ని వదులుకోలేక మధ్యేమార్గంగా ఎంబైపీసీ తీసుకున్నాను. తిరుపతి కేంద్రీయ విద్యాలయలో ఆడుతూ పాడుతూ చదివాను. అయినా, ఎంసెట్‌లో 213వ ర్యాంక్ సాధించాను. మెడిసిన్ తర్వాత నిమ్స్‌లో ఉద్యోగం వచ్చింది. శ్రీనగర్ నుంచి వైజాగ్ వరకు సాగిన నా ప్రయాణం చివరికి హైదరాబాద్‌లో స్థిరపడింది.

**రిస్క్ మేనేజ్‌మెంట్**

అవయవదానం సాధారణ చికిత్సలకు భిన్నమైంది. రిస్క్‌తో కూడిన వ్యవహారం. చిన్నా చితకా సర్జరీల్లా నిమిషాల్లో ముగిసిపోదు. గంటలపాటు నిర్విరామంగా పని చేయాలి. బ్రెయిన్ డెత్ కేసులు అర్ధరాత్రే ఎక్కువగా వస్తుంటాయి. ఆ సమయంలో ఉన్నచోటి నుంచే పని నడిపించాలి. అవయవదాన ప్రతిజ్ఞ చేసిన వాళ్లు బ్రెయిన్ డెత్ వల్ల చనిపోతే.. వారి అవయవాలను అవసరమైన వారికి మార్చడం మాత్రమే అవయవదానమని చాలామంది అనుకుంటారు. ఇది నిజమే. కాకపోతే, ఇందులో ఎంతోమంది భాగస్వామ్యం ఉంటుంది. పోలీసు కేసులు, ఫోరెన్సిక్ వ్యవహారాలు పర్యవేక్షించడం, బంధువులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, అవయవాలు అవసరమైన రోగులను గుర్తించడం, వాళ్లను రప్పించడం, ఎవరికి సరిపోతుందో నిర్ధారించడం.. అన్నీ కొద్ది గంటల్లోనే జరిగిపోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇది యుద్ధం లాంటిదే. అందుకేనేమో, మిలటరీ క్రమశిక్షణ మధ్య పెరిగిన నాకు బాధ్యతలు అప్పగించారు.

**ప్రతిక్షణం అమూల్యమే**

అవయవదానం కోసం హాస్పిటల్స్‌ను ఒప్పించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఏదైనా దవాఖానలో బ్రెయిన్‌డెత్ జరిగినప్పుడు ఆ సమాచారం మాకు అందిస్తే.. వెంటనే డాక్టర్లు, హాస్పిటల్ నిర్వాహకులు, పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు, పేషెంట్ బంధువులతో సంప్రదింపులు మొదలుపెడతాం. అవయవదానం కోసం పేర్లు నమోదు చేసుకున్న వాళ్లలో వెయిటింగ్ లిస్ట్ ఆధారంగా పేషెంట్లకు సమాచారం పంపిస్తాం. బ్రెయిన్ డెత్‌ను నిపుణులు మాత్రమే నిర్ధారించాలి. ఈ పనులన్నీ మేం స్వయంగా పర్యవేక్షిస్తాం. కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తాం. అవగాహనారాహిత్యం, అపోహలు.. కారణం ఏమైనా కావచ్చు. చాలామంది ఓ పట్టాన ఆమోదించరు. మేం ఓపిగ్గా ఒప్పిస్తాం. ఆ నిర్ణయం వల్ల ఎంత ఉపకారం జరుగుతుందో వివరిస్తాం. కుటుంబ సభ్యుల ఆమోదంతో సగం పని పూర్తయినట్టే. ఇప్పుడు, కీలక భాగాలను అవయవ మార్పిడి చేసే దవాఖానకు తరలించాల్సి ఉంటుంది. గంటల వ్యవధిలో ఆపరేషన్ పూర్తిచేయాలి. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసుకుని.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రించి సకాలంలో, సజావుగా అవయవాలను తరలిస్తాం. అదే సమయంలో పేషెంట్లను సిద్ధం చేస్తాం. ఎవరికీ అన్యాయం జరగకుండా.. వెయిటింగ్ లిస్టులో ఉన్న మొదటి ముగ్గురినీ పిలిపిస్తాం. ఆ అవయవం ఎవరికి సరిపోతుందన్నది డాక్టర్లు నిర్ధారిస్తారు. చనిపోయిన వ్యక్తి రక్తం, అవయవ స్వీకర్త రక్తం కలుస్తాయోలేదో పరీక్షిస్తారు. ఇద్దరి వయసులూ కొంత దగ్గరగా ఉంటే మరీ మంచిది. అవయవాల పరిమాణం కూడా సమంగానే ఉండాలి. అన్నీ తనిఖీ చేసుకున్న తర్వాత, ఆరు గంటల్లో ఆపరేషన్ పూర్తి చేయాలి. అందుకే నేను దీన్ని ఉద్యోగమని అనుకోను. ఉద్యమంలా భావిస్తాను.

**తెలంగాణ బెస్ట్**

అవయవదాన ఉద్యమంలో తెలంగాణ మొదటి నుంచీ రోల్ మోడల్‌గా నిలుస్తున్నది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఓ పోర్టల్ నిర్వహిస్తున్నాం. పక్షపాతం లేకుండాసేవలు అందించేందుకు తెలంగాణ వైద్య-ఆరోగ్యశాఖ ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించింది. ఈ సాంకేతికత బ్లడ్ గ్రూప్, అవయవ పరిమాణం, వయసు.. మొదలైనవి లెక్కగట్టి స్వీకర్తను ఎంపిక చేస్తుంది.

అంతర్జాతీయంగా చూస్తే.. అవయవ దానంలో అమెరికా, యూరప్ ఆదర్శంగా నిలుస్తున్నాయి. అమెరికా చట్టాల ప్రకారం.. జీవన్మృతదేహంపై ప్రభుత్వానికే అధికారం ఉంటుంది. అవయవదానానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదు. యూరప్ దేశాల్లో కూడా ఇదే విధానం ఉంది. కాకపోతే, ఆ వ్యక్తి బతికున్నప్పుడు 'నా అవయవాలు ఎవరికీ ఇవ్వవద్దు' అని ప్రమాణపత్రం సమర్పించి ఉంటే మాత్రం మినహాయింపు ఇస్తారు. మన దేశంలో దీనికి విరుద్ధంగా.. బతికి ఉన్నపుడు అవయవదానం చేస్తామని ప్రమాణ పత్రం ఇచ్చిన వాళ్ల అవయవాలను మాత్రమే స్వీకరించాలి. అది కూడా కుటుంబం ఒప్పుకొంటేనే. ఇన్ని అడ్డంకులు దాటడం కత్తి మీద సామే. మన దగ్గర రెండు లక్షల మంది అవయవదాన ప్రమాణ పత్రాలు ఇచ్చారు. అవయవాల కోసం దరఖాస్తు చేసుకున్న రోగులు మూడువేల మంది వరకూ ఉన్నారు. అవయవ మార్పిడిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉండటం గర్వకారణం.

# చెప్పండి.. నోరు విప్పండి!

సెక్స్.. మనదేశంలో అచ్చమైన బూతుపదం. పిల్లల ముందు పలకడానికి కూడా ఇష్టపడం. కానీ, పోర్నోగ్రఫీ చూసేవాళ్ల సంఖ్య మాత్రం ఇక్కడే ఎక్కువ. అత్యాచారాలు, పసిపిల్లల మీద పాశవిక దాడులూ అధికమే. కారణం? లైంగిక విద్య లేకపోవడమే అంటారు సెక్స్ ఎడ్యుకేటర్ అంజూ కిష్. పిల్లలకు చెప్పాల్సిన వయసులో, చెప్పాల్సిన విషయాలు చెప్పకపోవడం అనేక విపరిణామాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. 'అన్‌టబూ' అనే సంస్థను ఏర్పాటుచేసి, బాల్యానికి అవగాహన కల్పిస్తున్నారు.తోటి పిల్లలతో ఆడుకుంటూ ఏదో అనకూడని మాట అన్నాడనే కోపంతో మంజుల తన కొడుకును ఎడాపెడా వాయించేసింది. కొద్ది సేపటి తర్వాత 'పాపం చిన్న పిల్లాడు. వాడికేం తెలుసు. నేనే తొందరపడి కొట్టేశాను' అంటూ బాధపడిపోయింది.కావ్యకు పదేండ్ల కూతురు ఉంది. స్కూల్లో చాలా చురుకు. కాకపోతే ఈ మధ్య బడికి వెళ్లాలంటేనే భయపడిపోతున్నది. ఏమైందని ఆరా తీస్తే.. టీచర్ కొట్టిందని చెప్పింది. స్కూల్‌కు వెళ్లి ఎందుకు కొట్టారని నిలదీస్తే.. పిల్లలను నిక్‌నేమ్‌లతో పిలుస్తున్నదని టీచర్ ఫిర్యాదు చేసింది. అందులో తప్పేముందని కావ్య ప్రశ్నించింది. కానీ, అవన్నీ అసభ్యమైన పదాలే! కావ్య మైండ్ బ్లాంక్ అయిపోయింది. '..పై రెండు సందర్భాల్లోనూ తప్పు పిల్లలది కాదు. వారికి సరైన అవగాహన కల్పించని తల్లిదండ్రులు, టీచర్లదే' అంటారు అంజు కిష్. బూతులు మాట్లాడకూడదు అని పిల్లలకు బుద్ధులు చెప్తారు. కానీ, వాటిని బూతు పదాలని ఎందుకంటారు? దేని అర్థం ఏమిటి? అని మాత్రం విడమరచి చెప్పరు. అంతేకాదు.. చిన్నపిల్లల జననాంగాలకు నిక్‌నేమ్‌లు, పెట్ నేమ్‌లు పెట్టి పిలవడం, పిల్లలకు కూడా అలాగే అలవాటు చేయడం వల్ల.. అదే అసలు పేరేమో అనుకొని.. ఎక్కడ పడితే అక్కడ మాట్లాడేస్తుంటారు. ఇది సరికాదు. చిన్న వయసు నుంచే సెక్స్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఇవన్నీ అర్థమయ్యేలా చెప్పాలి. సరైన పదజాలాన్ని పరిచయం చేయాలి. అంజు చెప్పేదీ ఇదే.

**మనం కాక ఇంకెవరు?**

'టీవీలో ఏదైనా ప్రోగ్రామ్ చూసేటప్పుడు అశ్లీల సన్నివేశాలు, డైలాగులు వస్తే.. పిల్లలు చూడొద్దనే ఉద్దేశంతో వెంటనే ఛానల్ మార్చేస్తుంటారు. చూస్తే చెడిపోతారని భయం. నిజానికి, కట్టడి చేయాలనుకున్న ప్రతిసారీ వాళ్లకు మరింత ఆసక్తి పెరుగుతుంది. మనం ఒక మార్గం మూసేస్తే,



వాళ్లు ఇంకో మార్గంలో ప్రయత్నిస్తారు. అది సహజ కుతూహలం. పిల్లల్లో పదకొండు, పన్నెండు సంవత్సరాల వయసు నుంచే సెక్స్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగిపోతుంది.

తల్లిదండ్రులు, టీచర్లు సరైన పద్ధతిలో లైంగిక విజ్ఞానాన్ని అందించలేకపోవడం వల్ల ఇంటర్నెట్ మీద ఆధారపడుతున్నారు. అక్కడ చూసినదాన్ని, స్వయంగా అనుభవించే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్లే యుక్తవయసు గర్భధారణలు ఎక్కువగా నమోదవుతున్నాయి. సింగపూర్, ఐర్లాండ్, నైజీరియా తదితర దేశాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ చట్టబద్ధం. పిల్లలకు ఏ వయసులో ఏం చెప్పాలనే కచ్చితమైన విద్యా ప్రణాళిక ఉంటుంది. అందుకే అక్కడ అత్యాచారాలు, లైంగిక దాడుల కేసులు తక్కువగా నమోదవుతాయి. మన పిల్లలకు మనమే చెప్పకపోతే ఇంకెవరు చెప్తారు?' అని ప్రశ్నిస్తున్నారు అంజు కిష్.

**ఎవరీమె?**

అంజు కిష్ న్యాయశాస్త్రం, మాస్ కమ్యూనికేషన్‌లో పట్టా అందుకున్నారు. నాగ్‌పూర్‌లో జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించారు. తర్వాత ఓ సంస్థలో కాపీ రైటర్‌గా పనిచేశారు. చైల్డ్ ఫ్రెండ్లీ బుక్స్ రాశారు. లైంగికతపై పుస్తకాలు అందుబాటులోకి తెచ్చారు. సెక్స్ ఎడ్యుకేటర్‌గా సర్టిఫికెట్ పొందిన తర్వాత, సొంతంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 'పిల్లలను పెంచడం అంటే వాళ్లు అడిగిందంతా ఇవ్వడం కాదు. పెద్ద స్కూల్‌లో చదివించడం అసలే కాదు. కొన్ని విలువలు నేర్పాలి. లైంగిక విద్యలాంటి విషయాలు అర్థమయ్యేలా చెప్పాలి. సాంకేతికత దూసుకుపోతున్న ఈ రోజుల్లో కూడా లైంగిక విద్య గురించి మాట్లాడేందుకు వెనుకా ముందూ ఆలోచిస్తున్నారు. మాట్లాడితేనే కదా.. వాళ్లకు విషయం తెలిసేది, మార్పు మొదలయ్యేది. రహస్యంగా ఉంచాలనుకునే విషయాలను తెలుసుకునేందుకే పిల్లలు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. అందుకే.. మనమే చొరవ తీసుకొని విడమరిచి చెప్పాలి..' అంటున్నప్పుడు అంజు గొంతులో బాధ్యతతో కూడిన ధర్మాగ్రహం.. మార్పు మన నుంచే మొదలుకావాలనే బలమైన సంకల్పం.



# చదువుల తల్లి.. కలైసెల్వి

కీలక పరిశోధన సంస్థల అత్యున్నత విభాగం.. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సీఎస్ఐఆర్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్ నల్లతంబి కలైసెల్వి వ్యక్తిత్వం నిరుపమానం. ఆమె ప్రతిభ కలిగిన ఎలక్ట్రో కెమికల్ సైంటిస్ట్ కూడా. లిథియం-అయాన్ బ్యాటరీల జీవితకాలాన్ని పెంచే మార్గాన్ని కనిపెట్టి పారిశ్రామిక రంగానికి కొత్త ఉత్సాహం ఇచ్చారు. స్వరాష్ట్రం తమిళనాడులో చవకైన టాయిలెట్ల నిర్మాణానికి ఓ నమూనా అందించారు. కలైసెల్వి ప్రాథమిక విద్యాభ్యాసమంతా తమిళ మాధ్యమంలోనే సాగింది. మాతృభాషలో చదువుకోవడం వల్లే తనలో జిజ్ఞాస పెరిగిందని అంటారు. కలైసెల్వి తండ్రి ఉపాధ్యాయుడు. 'అచ్చంగా అబ్బాయిలానే పెంచారు నన్ను. దాంతో మగపిల్లలతో కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ ఆడేదాన్ని' అని నవ్వుతూ చెబుతారు. కలైసెల్వి మంచి వక్త కూడా. కాలేజీ రోజుల్లో అనేక వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. ఉద్యోగంలో చేరాక కూడా ఆకాశవాణిలో సైన్స్ మీద ఉపన్యాసాలు ఇచ్చారు. 'ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఇప్పటికీ పిల్లలకు పాఠాలు చెప్పడం అంటేనే ఇష్టం' అంటారామె.

## వైన్ ఫేషియల్, వైన్ థెరపీతో గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం? వైన్ ఫేషియల్, థెరపీ ఎలా చేయాలో తెలుసా?



ఫేషియల్ అనేది డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగించి, ముఖం తాజాగా మరియు మెరుస్తూ ఉండేలా చేస్తుంది. కాబట్టి నెలకు రెండుసార్లు అంటే ప్రతి 15రోజులకొకసారి ఖచ్చితంగా ఫేషియల్ చేయించుకోవడం చాలా మంది మహిళలకు నిత్యకృత్యంగా మారింది. గోల్డెన్ ఫేషియల్ తో పాటు ఫ్రూట్ ఫేషియల్, మడ్ ఫేషియల్, ముత్యపు (సిల్వర్) ఫేషియల్, ఆయిన్ ఫేషియల్ ఇప్పుడు మహిళలకు అందాన్ని మెరుగుపరచుకునే వాటిలో ఇవి నంబర్ వన్ గా ఉన్నాయి. కాస్మోటాలజిస్ట్ ఆర్. ప్రియా స్త్రీలు తమ అందాన్ని మెరుగుపరుచుకోవడంలో స్పా మరియు థెరపీ వంటి బ్యూటీ ట్రీట్‌మెంట్‌ల గురించి ప్రాథమిక సమాచారాన్ని అందించారు. మనం రెగ్యులర్ గా తినే పండ్లలో ద్రాక్ష పండ్లు ఒకటి. ద్రాక్ష గింజలు, ఆకు, ద్రాక్షపండులోని గుజ్జు ఇవన్నీ చర్మం ఆరోగ్యానికి బాగా సహాయపడుతాయి. ద్రాక్షలో విటమిన్ ఎ, సి మరియు డి పుష్కలంగా ఉన్నాయి. ఇందులో అమినో యాసిడ్ మరియు మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగపడే ద్రాక్ష ఇప్పుడు అందాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

వైన్ అందించే చర్మ సౌందర్య రహస్యలను పనీర్ ద్రాక్ష అని పిలువబడే నల్ల ద్రాక్ష నిజంగా ఆరోగ్యకరమైనది. ద్రాక్షతో తయారు చేసిన ఎరుపు, గులాబీ మరియు తెలుపు వైన్లను సౌందర్య చికిత్స కోసం ఉపయోగిస్తారు. ఈ వైన్లలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని సాగే ఫైబర్‌లను పునరుద్ధరించి చర్మం ముడతలను తగ్గిస్తాయి. ఈ విధంగా మీరు వృద్ధాప్య రూపాన్ని అందంగా నివారించవచ్చు. ఇలా వైన్ అందించే మరిన్ని చర్మ సౌందర్య రహస్యలను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం..

27నుండి బుధాదిత్య యోగంతో ఈ రాశులకి బంపర్ ఆఫర్ డబ్బేడబ్బు.. వైన్ ఫేషియల్ - ఎండ వల్ల ముఖం పాలిపోతుంది. తమ చర్మం అసలు రంగు వెలిసిపోయిందని, చర్మం డల్ గా కనిపిస్తోందని ఫిర్యాదు చేసే వారికి వైన్ ఫేషియల్ ఒక గొప్ప ఎంపిక. ఈ ఫేషియల్‌లో, ముఖాన్ని శుభ్రపరచడం, టోన్ చేయడం, స్క్రబ్ చేయడం మరియు సాధారణ ఫేషియల్ లాగా మసాజ్ చేయడం జరుగుతుంది. ఇతర ఫేషియల్స్ కంటే వైన్ ఫేషియల్ ఎక్కువ రంగును మరియు తక్షణ అందాన్ని ఇస్తుంది.

రుచిలో కాస్త చేదుగా ఉన్నప్పటికీ, ఈ చక్కెర బాదం మధుమేహం-కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది వైన్ థెరపీ వైన్‌తో మొత్తం శరీర చికిత్సను వైన్ థెరపీ అంటారు, ఇది శరీరాన్ని పునరుజ్జీవింపజేయడానికి మరియు కాంతివంతం చేయడానికి మరియు శరీరంలోని ముడతలను వదిలించుకోవడానికి. వృద్ధాప్యం వల్ల చర్మంలో ముడతలు వస్తాయి. దీనితో బాధపడేవారు వైన్ థెరపీ వల్ల ప్రయోజనం పొందవచ్చు.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉల్లిపాయ రసం తాగండి, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది! చర్మసౌందర్యానికి వైన్ ను ఎలా ఉపయోగించాలి? నల్ల ద్రాక్ష గింజ మరియు చర్మాన్ని మెత్తగా చేసి శరీరమంతా పూయాలి. ఇది స్క్రబ్బర్ లాగా పని చేయడం వల్ల శరీరంపై రుద్దితే మృతకణాలు, మురికి తొలగిపోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంలో మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకుంటాయి. దీని తర్వాత 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయాలి. దీని తర్వాత వైన్ కలిపిన జెల్లు లేదా క్రీములను శరీరమంతా అప్లై చేయాలి.

చివరగా, వైన్ సీరంను వర్తించండి. దీంతో చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. ఇది శరీరానికి యవ్వన రూపాన్ని మరియు మెరుపును ఇస్తుంది. వైన్ స్పా- ఒక పెద్ద కుండలో 3 కిలోల నల్ల ద్రాక్షను వేసి, 10 లీటర్ల నీరు వేసి, ద్రాక్షను మెత్తగా మెత్తగా చేయాలి. వైన్ స్పా అంటే ఆ నీటిలో మూడు పావుగంట సేపు పడుకుని విశ్రాంతి తీసుకోవడమే. దీంతో చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. తాజా మరియు యవ్వన రూపాన్ని ఇస్తుంది. దీనికి రుసుము 2500 నుండి 3500 రూపాయల వరకు ఉంటుంది. ఇది వారి చర్మాన్ని బట్టి మారుతుంది.

వైన్ ఉపయోగించి బ్యూటీ ట్రీట్ మెంట్స్ తీసుకునేటప్పుడు గుర్తుంచుకోవల్సిన విషయాలను పొడి చర్మం ఉన్నవారు స్వీట్ వైన్ వాడాలి. వైట్ వైన్ వద్దు. సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు రెడ్ వైన్ వాడటం మంచిది. ఇది చర్మ రంధ్రాలలోకి వెళ్లి మొటిమలు మరియు వీనల్ ట్యూమర్‌లను నివారిస్తుంది. డ్రై వైన్ సాధారణ చర్మం కోసం ఉపయోగించవచ్చు. ఇందులోని టార్టారిక్ యాసిడ్ మరియు మాలిక్ యాసిడ్ చర్మంలోని జిడ్డును నిలుపుకుని అదనపు అందాన్ని అందిస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు వారికి అదనపు మెరుపును అందించడానికి రెడ్ వైన్‌తో సమానమైన పెరుగును ఉపయోగించవచ్చు.





## మనిషి తప్పిపోయాడు



మనిషి తప్పిపోయాడు
వర్షం వెతుకుతూ వుంది
చిరునామావుంది శరీరం లేదు!
వర్షం ఉడీసెత్తిందంటూ
వరుణుణ్ణి నిందిస్తూ
ప్రజాక్షేమం మరిచిన
మనిషి తప్పిపోయాడు!
ఇన్నాళ్ళూ కురిసిన
వర్షధారనుజి
అరచేతుల్కెనా
అడ్డేసి అడ్డుకోని మనిసి
సముద్రానికి దత్తం చేశాడు!
వానకురువబోతుంది
ఒడిసి పట్టుకోమంటూ
తప్పిపోయిన మనిషికై
వర్షం దేవులాడుతుంది!
మనిషి మాయమయ్యాడు
ఓటు వెతుకుతూ వుంది
మార్పు రావాలంటూ
పరవంజానెక్కి మేధావి విమర్శలు!
మార్పుకు మూలవిరాట్కెన
పోలింగు బూతుకు
అతడు ముఖంచాటు!
చేతికందే దూరంలో
పోలింగు కేంద్రం పిలుస్తుంది
బద్దకం మేధావిని వదలదు
శీతలగది కదలనివ్వదు!
కోకిల కనపడటం లేదు
ఆరు ఋతువులు సమానమై
గున్నమామిడి గుబుర్లో వొదిగి
సంగీతం ఆలపిస్తూ
స్వర్గం సృష్టించిన కోకిల
హఠాత్తుగా అంతర్ధానమైంది
గాలింపుకు పోబిడీలేదు
మనసున పన్నీరద్దిన
సంగీత కచేరీలేదు!
మనిషి వేటగాడ్కె
ఎక్కుపెట్టిన బాణం
మట్టుపెట్టిందని ప్రచారం!
మనిషిజి
మనీషిగాజి
మారటానికిజి
మానవత్వమేజి
దీర్ఘతపస్సు!
అడిగోపుల వెంకటరత్నమ్,

## బతుకంటే



కళ్ళలో శిశిరాలు రాలుతున్నప్పుడు
ఒక జీవిత నిర్వేదం ఒక జీవిత క్రమం
పాఠాలు చెబుతుంటాయి.
కన్నీళ్ళను బిగపట్టి వసంతాల చిగుళ్ళ కోసం
మనసుతో మాటాడి
కాస్తంత ఊరట పొందటం ఒక అవసరం.
నిశ్శబ్ద ఏకాంతాన్ని నాలో నింపుకొని
కళ్ళ నిండా చెట్ల గాలులు పూసుకొని
ధ్యాన సాగరంలో మునిగిపోతాను.
చుట్టూ ప్రపంచం నుంచీ
వేడి గాలులూ తగులుతుంటాయి.
ఏదీ పూర్తిగా చొరబడనివ్వక
లోలోపల రక్షణ కవచాల్ని
నిర్మించుకుంటాను
బతుకంటే, బతకడమంటే
నిరంతర మూల్యాంకనం లోంచి సరిచూసుకొని
నిత్య నూతనంగా జీవించడమే.

# పాఠకుల ఆర్తిని తీర్చే 'రాతి గుండెలో నీళ్లు'

%కథ అంటే ఏమిటి అనేదానికి సార్వత్రిక నిర్వచనాలున్నా, అది ఎలా పుడుతుందనే దానికి స్పష్టమైన కారణాలు చెప్పలేం. రచయిత తను విన్నవి, కన్నవి, చదివినవి, తన అనుభవంలోకొచ్చిన అనేక సంఘటనల్లో మనసుకు నచ్చిన వాటిని ఎంచుకుని వాటికి సంభాషణలు పేర్చి సృజనాత్మకతతో రూపుకడతాడు. అతను ఎదుగుతున్న కొద్దీ అతని చూపు విశాలమవుతుంది. దృక్పథం మారుతుంది. శ్కెలి, శిల్పం కొత్త సొబగులు అద్దుకుంటాయి. రాయగా.. రాయగా.. ప్రతి రచయితకీ తన సొంత గొంతు ఏర్పడుతుంది.

30 ఏళ్లవయసు.. 50 కథల అనుభవం ఉన్న దొండపాటి కృష్ణ మూసలో కొట్టుకుపోకుండా తనద్కెన ప్రత్యేకత చూపటానికి గుంజాటన పడుతున్నారు. సమకాలీన పత్రికలన్నింటిలోనూ ఆయన కథలు వస్తూంటాయి. కొన్ని కథలకు దక్కిన బహుమతులు ఈ యువరచయిత ప్రతిభకు తార్కాణాలు. ఇటీవల ఆయన వెలువరించిన 'రాతి గుండెలో నీళ్లు' కథా సంకలనం గురించి ఇప్పుడు మనం మాట్లాడుకుందాం. ఇందులో 16 కథలున్నాయి. ఇతివృత్తం పరంగా వాటిల్లో వైవిధ్యం కనిపిస్తుంది. రచయిత 'చూపు' మనకు అర్థమవుతుంది.

'కారు ఆగింది. అది సూర్యం హోదాను మోసుకొచ్చింది' ఇదీ 'వెలుగు సూర్యుడు' కథకు ప్రారంభ వాక్యం. ఓ అధికారి కారులో దిగగానే అందరు విస్తుపోయి చూడటం సాధారణమే. కానీ ఈ అధికారి అందరిలాంటివాడు కాడు. ఒకప్పుడు చెత్తకుప్పలో విసిరివేయబడ్డ పసిబిడ్డ. అతన్ని యాదయ్య అనే బిచ్చగాడు చేరదీస్తాడు. కొన్నాళ్ల తర్వాత ఆ పిల్లాడు అడితీలో పనికి చేరతాడు. చదువుకోవాలన్న అతని ఆకాంక్షకు నీరుపోసి పెంచి పోషిస్తాడు ఆ అడితీ యజమాని. దాంతో అతను బాగా చదువుకుని సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా ఎదుగుతాడు. అంతే కాదు, తనను ఇంత వాడిని చేసినందుకు అతను అదే ఊరిలో అనాథ వసతి గృహం నిర్మాణానికి సిద్ధమవుతూ కృతజ్ఞత చూపటానికి సిద్ధమవుతాడు. ఫ్లాష్‌బ్యాక్ పద్ధతిలో సాగిన ఈ కథలో మెరుపులాంటి వాక్యాలు కనిపిస్తాయి. "జ్ఞానానికి, దీపానికి ప్రత్యేక గుర్తింపు అవసరం లేదు. అవి పాతాళంలో ఉన్నా దశదిశలకూ తమ కాంతులను ప్రసరింపచేస్తూ ఉంటాయి. అందుకే 'విద్య' అనే దీపం వెలిగించుకోవాలి/గమ్యమెరుగని అతని నావకు దారి చూపిన దార్శనికుడు. గతి తప్పిన అతని జీవితాన్ని శృతి చేసిన మహానుభావుడు/గొంగళి పురుగులా అక్కడే పడి కొట్టుమిట్టాడుతున్న అతని జీవితం సీతాకోకచిలుకలా ఎలా రంగుల మయంగా మారిందో గుర్తుకొచ్చింది. ప్రధాన పాత్రకు 'సూర్యం' అన్న పేరు ఉంచటంలోనే రచయిత ఉద్దేశ్యం బోధపడుతుంది.

ఇటీవల మగపిల్లలు పెళ్లి చేసుకోవటానికి వెనకాముందు ఆడుతున్నారు. ఉన్న సంపాదనతో ఇల్లు నెట్టుకురావటం కష్టమనే భయం వారిని వెనక్కిలాగుతోంది. 'ఊహల రెక్కలతో ఎగరనీయ్' కథలో ఇదే అంశంపై చర్చకు పెట్టారు. జీవితంలో సర్దుబాటు ఎంత అవసరమో చెప్పారు. నిరంతరం సోషల్ మీడియాలో మునిగిపోతున్న ఇల్లాళ్లకు భిన్నంగా, ఇంట్లో ఉన్నంతసేపు




కుటుంబసభ్యులకు మాత్రమే వెచ్చించే 'ఇందిర' అన్న పాత్ర సృష్టించారు. "ఆఫీసు నుంచి ఇంటికొచ్చాక బంధువులతో కూడా ఫోన్ మాట్లాడదు. ఎంజాయ్ చేయటం అంటే మనుషులతో ప్రేమతో మెలగాలి. వస్తువులతో కాదు. వీలునుబట్టి వాళ్లను కలవచ్చు. మీరు, పాప నాకున్నారు. మీ సమయాల్ని నాకు కేటాయిస్తే చాలు' అంటుంది. ఈ కథలో పెళ్లి విశిష్టత గురించి రచయిత చర్చించారు. "మనుషులకు స్థూల, సూక్ష్మ, కారణ అనే మూడు శరీరాలుంటాయి. పెళ్లి సమయంలో వేసే ఒక్కో ముడి ఒక్కో శరీరానికి వేసేది. ఒక్క బాహ్యాశరీరంతోనే కాదు. మొత్తం మూడు శరీరాలతో మమేకం కావటం అనే అర్థంలో మూడుముళ్లు వేస్తారు. ఈ మూడుముళ్లకు 'అనురాగపు ముడి'ని జత చేసి ల్కెఫ్ జర్నీ చేయాలి. అది మనం చూపించే ప్రేమను బట్టి ఉంటుంది. క్వాలిఫికేషన్ బట్టి కాకుండా క్యారక్టర్ ను బట్టి వివాహాలు విజయవంతమవుతాయి"అని చెప్పుకొచ్చారు.

మరో కథ 'ఇది కదా సంతోషం' లోనూ వివాహ ఔన్నత్యం గురించి చర్చ కనిపిస్తుంది. మనవడి వివాహవేడుకలను కళ్లారా చూసుకుని సంతసించిన తాతయ్య ఇందులో కనిపిస్తాడు. అణకువతో, నేర్పుతో సంసారాన్ని తీర్చిదిద్దిన తన భార్యను అలక్ష్యం చేశానన్న చింత ఆయనను వెంటాడుతూంటుంది. "నీరు ఎంత అమూల్యమైనదో, బావి ఎండిపోయే వరకూ మనకు తెలియదు. భార్య తోడుగా ఉన్నంతకాలం ఆమెను గ్రహించలేకపోయాను" అన్న ఆవేదనకు లోనవుతాడు. "భార్యలేని మగవాడి జీవితం అసంపూర్ణం. ఆమెతో గడిపిన క్షణాలే నీ జీవితం లో అమూల్యం" అని మనవడికి భార్య గొప్పతనాన్ని వివరించటంతో కథ ముగుస్తుంది.'యాచకురాలు' కథలో బిచ్చగాళ్ల పట్ల సహానుభూతి కనిపిస్తుంది. "నీకు సాధ్యమైతే బిచ్చమెయ్యి. అంతే కానీ నోటికొచ్చినట్టు మాట్లాడి వాళ్లను చులకన చేయొద్దు" అన్న హితవు, "ఎదుటివారిని ఆదుకున్నప్పుడు, క్షమించినప్పుడు మన మోహంలో ద్కెవత్వం కనిపిస్తుంది" అనే సందేశం ఇందులో మనం చూడొచ్చు.సమాజం చిన్న చూపు చూసే యాచకులను ప్రయోజకులుగా, బాధ్యతగల కాంట్రాక్టు ఉద్యోగులుగా మలచిన మున్సిపల్ ఉద్యోగి ఉదంతం "మళ్లీ చిగురించారు" కథలో కనిపిస్తుంది.మనిషికి పరిసరాలతోనూ, ప్రకృతితోనూ ఉండే అనుబంధం గాఢమైనది, బలీయమైనది. "స్వర్గసీమ", " రాముడు –భీముడు" కథలు ఈ విషయాన్ని బలంగా చాటుతాయి. తన ఇల్లు, పెరడులో పెంచుకున్న మొక్కలతో అవ్యక్తమైన అనుబంధాన్ని పెంచుకున్న అర్చన భర్త ఇల్లు అమ్మి సొంత ఊరికి వెళ్లిపోదామని చెప్పినప్పుడు తల్లడిల్లుతుంది. "స్వర్గమంటే అదెక్కడో ఉండదు. నిర్మలమైన మనస్సుతో, మనకున్న సౌకర్యాలతో సంతృప్తిగా బతికే జీవితమే స్వర్గం. ఇల్లే స్వర్గసీమ" అన్న స్ఫృహతో చివరికి భర్త తన నిర్ణయాన్ని మార్చుకుంటాడు. ఇక 'రాముడు–భీముడు కథలో, పదిమంది పిల్లలున్నా నిరాదరణకు గురైన రాముడు, భీముడు (వేపచెట్టు)నీడలో సేదతీరుతూంటాడు. అతను కన్నుమూసినప్పుడు ఆ కట్టలే అతనికి ఆధారమవుతాయి.

ఒక సామాజిక సమస్యపైన సామాజిక మాధ్యమాల్లో మద్దతు కూడగట్టటానికి సిద్ధమైన యువకుని ఉదంతం 'మైత్రీవనం'లోనూ, ప్రేమ ఉచ్చులో పడిపోకుండా, బాగా చదువుకుని బాధ్యతగా మెలగాలన్న సూచన 'చ్కెతన్యకిరణం'లోనూ కనిపిస్తుంది. ఆగంతకుల దాడి నుంచి నేర్పుగా బయటపడిన యువతి కథ 'గుంట నక్కలు".

ఈ సంకలనంలో రెండు కథలను ప్రస్తావించకపోతే, ఈ సమీక్ష అసంపూర్ణమవుతుంది. 'రాతిగుండెలో నీళ్లు, 'ఉరేసుకున్న మౌనం' అన్న ఈ రెండు కథలు రచయితకు బహుమతులు తెచ్చిపెట్టాయి. డ్వాక్రా సభ్యులు అకస్మాత్తుగా చనిపోతే, వారికి ఆర్థిక సాయం అందించే బాధ్యతలో ఉన్న రంజని అనే ఉద్యోగినికి చిత్రమైన అనుభవం. అది ఆమెలో మార్పుకు ఎలా కారణమయ్యిందో తెలియచెప్పే కథ "రాతి గుండెలో నీళ్లు". ఇందులో హిజ్రాల జీవితంలో సాధకబాధకాలను, కుటుంబ సభ్యుల నిరాదరణను హృదయవిదారకంగా చెప్పుకొచ్చారు రచయిత.

ఇక ఉరేసుకున్న మౌనం కథలో భర్త చేసే అవమానాలను భరించలేక జ్యోతి ఆత్మహత్యకు సిద్ధపడుతుంది. ఆఖరునిముషంలో అంతరాత్మ ప్రబోధంతో వెనక్కి మళ్లుతుంది. భర్త పశ్చాత్తాపానికి లోనవుతాడు. ఇలా ప్రతి కథలోనూ దొండపాటి తనద్కెన విశిష్టతను చూపారు. కథల పట్ల ఆసక్తిగల వారు తప్పనిసరిగా చదవవలసిన సంకలనమిది.

# కమ్మనైన అమ్మ భాష



తెలుగు భాష వ్యాప్తికి, మనుగడకు సంబంధించి ఏళ్ల తరబడి చర్చలు జరుగుతూనే ఉన్నాయి. దీనిపై ఇప్పటివరకూ ఐదు ప్రపంచ తెలుగు మహాసభలు కూడా జరిగాయి. ప్రాంతాలను బట్టి యాస, మాండలిక సొగసూ ఎలా ఉన్నా రెండు రాష్ట్రాల్లోనూ ప్రజల భాష తెలుగే. ఇదే, ఇలాగే వర్ధిల్లాలన్న ఆకాంక్ష అందరిలో అభివ్యక్తం కావటంతో మాత్రమే తెలుగు వర్ధిల్లదు. అది వెలుగులీనే వ్యవస్థకు అంకురార్పణ చేయాల్సిందీ, అమలు చేయాల్సిందీ కచ్చితంగా పాలకులే! ఈ నెల 21న 'ప్రపంచ మాతృభాషా దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం..

మన అమ్మభాష తెలుగు. మన భాషకు వెయ్యేళ్లకు పైబడిన చరిత్ర ఉంది. విస్తారమైన సాహిత్యం ఉంది. అనేక సాహిత్య ప్రక్రియలు శాఖోపశాఖలై వర్ధిల్లాయి. జనజీవన స్రవంతిలోకి సజీవ పాయలుగా ప్రవహించాయి. పద్యాలూ పాటలూ, కథలూ కావ్యాలూ, నాటకాలూ నాటికలూ, ప్రబంధాలూ మహా గ్రంథాలూ.. ఆయా కాలాలను, జనజీవనాన్ని చిత్రించాయి. అన్నిటా తీయతీయని తెలుగు పలుకు వేకువల వెల్లువలా ప్రవహించింది. ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాషల్లో తెలుగూ ఒకటి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూబీ దేశంలోనూ, దేశం బయటా దాదాపు 16 కోట్ల మంది తెలుగు మాట్లాడతారని ఒక అంచనా. దేశంలో హిందీ తరువాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగే అంటారు. తెలుగుకు ప్రాచీన భాష హోదా కూడా ఉంది. ఇవన్నీ మనం ఘనంగా చెప్పుకోవటానికి దోహదపడే సంగతులు. కానీ, తెలుగు వాడుక, వేడుక రోజురోజుకూ తరిగిపోతుందన్నది ఒక వాస్తవం. వెంటనే పెను ప్రమాదం లేకపోయినా– కొన్నేళ్లకు ప్రాభవం కోల్పోయే భాషల్లో తెలుగు కూడా ఉందనేది యునిసెఫ్ హెచ్చరిక. ఎందుకంటే– ఇప్పుడు చాలామంది అక్షరాస్యులకు తెలుగు మాట్లాడ్డం వచ్చుగానీ, చదవడం, రాయడం రాదు. తెలుగును తెలుగులో కాక ఇంగ్లీషు లిపిలో రాస్తున్న తరం రోజురోజుకూ పెరుగుతోంది. మాట్లాడ్డానికే పరిమితమయ్యే భాష.. క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని భాషా అధ్యయనకర్తల ఆందోళన.



ఏ భాష అయినా ఎందుకు అవసరమవుతుంది? అంటే– 'మన అవసరాలు తీర్చుకోవటానికి..' అనేది జవాబు. ఒక సమూహపు ప్రజల అవసరాలు, జీవనం ఆ సమూహానికే పరిమితం అయినప్పుడు– ఆ సమూహపు అమ్మభాషకు ఢోకా ఉండదు. ఇతర సమూహాలతో, ప్రాంతాలతో కలిసినప్పుడూ భాషకు ప్రమాదం వాటిల్లదు. మాటలను ఇచ్చిపుచ్చుకోవటం ద్వారా రెండు భాషలూ పరిపుష్టమవుతాయి. ఇది భాష పుట్టినప్పటి నుంచీ అనుభవంలో ఉన్నదే! కానీ, మన భాషకు మించి మరొక భాషకు ఆధిపత్య స్థానం ఇవ్వటం ప్రమాదకరం. అది క్రమేణా అమ్మభాష చెల్లుబాటును హరించేస్తుంది. ఇప్పుడు జరుగుతున్నది ఇదే!

### ఆకాంక్షలు వేరు.. ఆచరణ వేరు..

తెలుగును వెలుగులీనే విధంగా చేయాలని చాలామంది ఆకాంక్షిస్తారు. తెలుగు భాష గత వైభవాన్ని గానం చేస్తారు. ఏఏ అంశాల్లో తెలుగు గొప్పో చరిత్రనీ, సాహిత్యాన్నీ ఉటంకిస్తారు. కానీ, ఆచరణ కూడా అదే స్థాయిలో ఉందా? అంటే – లేదు. ఈ శతాబ్దిలో 2012, 2017ల్లో ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. తెలుగు ప్రాభవం పెంచటానికి పలు తీర్మానాలూ జరిగాయి. కానీ, అమల్లోకి వచ్చింది ఒక్కటీ లేదు. ఆ సందర్భంలో తెలుగుకు ప్రాచీనహోదా గురించిన చర్చలు, ఆ హోదా రావటం వల్ల తెలుగు ఎంతగా వికసిస్తుందో, ఎన్నెన్ని విస్తృత కార్యకలాపాలకు అవకాశం ఏర్పడుతుందో భాషావేత్తలు, సాహిత్య అభిమానులూ ఆశావహంగా చర్చించారు. కానీ, ఇన్నేళ్లలో ఏం ఒరిగిందీ అంటే– జరిగింది లేశ మాత్రమే! పైగా మాతృభాష వికసించి, పరిమళించాల్సిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సైతం ఆంగ్లమాధ్యమం ప్రవేశించింది. తెలుగులో కోర్టు తీర్పులు, పాలనలో తెలుగు వాడుక వంటివి అక్కడక్కడ అప్పుడప్పుడు తప్ప, సమూలమైన మార్పు సాధ్యం కాలేదు. తెలుగు కేవలం సాహిత్య భాషగా ఉంటే– అది పుస్తకాలకే పరిమితం అవుతుంది. పాఠశాల మాధ్యమంలో, పాలనా వ్యవహారాల్లో నిండుగా మాతృభాషకు స్థానం ఇస్తేనే అది ఒక అవసరంగా, ఒక వ్యవహార సాధనంగా మారుతుంది. మాటల్లో ఉన్న తెలుగు ఘనత పనులకు ఉపయోగపడనప్పుడు పెద్దగా ఫలితం ఉండదు. అవసరానికి అక్కర రానిది క్రమంగా పక్కకు వెళ్లిపోవడం ప్రకృతి సహజం.

### బోధన ఏ భాషలో?

'ప్రజల భాషలో రాష్ట్ర పరిపాలన జరగటం ప్రజాస్వామ్యానికి అవసరం' అనే ఆదర్శంతో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అలా ఏర్పడ్డ మొదటి రాష్ట్రం తెలుగువారిదే! అంటే– మాతృభాష, సంస్కృతుల ఆవశ్యకత, ఆకాంక్షలను చాటిన తొలి గొంతు మనదే! భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాక దేశభాషలకు సముచిత స్థానం ఇవ్వటానికి ప్రయత్నాలు జరిగాయి. ప్రధాన భాషలను అధికార భాషలుగా గుర్తించటం, విద్యా విధానంలో పట్టభద్ర స్థాయి దాకా రాష్ట్ర భాషా మాధ్యమం ప్రవేశపెట్టటం జరిగింది. తెలుగులో 1957లో సాహిత్య అకాడమీ, 1968లో తెలుగు అకాడమీ వచ్చాయి. 1969–1974కి తెలుగు మాధ్యమం పియుసి నుంచి బిఏ, బికాం, బిఎస్సీ స్థాయిదాకా వ్యాపించింది. కానీ, ఆ తరువాత తెలుగుకు క్రమంగా ప్రాధాన్యం తగ్గిపోయింది. ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాధాన్యం తగ్గి, ప్రయివేటు ప్రాబల్యం పెరగటంతో ఈ జాడ్యం మొదలైంది. ఇంగ్లీషు మీడియంలో చదువుకున్నవాళ్ళకు ఉద్యోగావకాశాలు పెరగటం, తెలుగు మాధ్యమం నిరుపయోగం అనే భావన విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో గట్టిగా స్థిరపడడం దీనికి ప్రధానకారణం. అది ఇప్పటికీ తారాస్థాయికి చేరుకుంది. ప్రాథమిక విద్య నుంచే ఇంగ్లీషులో చదువు నేర్పటం అవసరమనే భావన బలంగా పెరిగింది.

### భాష వేరు.. మాధ్యమం వేరు!

మనం చిన్నప్పటి నుంచీ ఏ భాషా వాతావరణంలో పెరిగామో, ఏ భాష ఇంటి భాషగా ఉందో అదే మాధ్యమభాష అవుతుంది. మన ఆలోచనలన్నీ ఆ భాషలోనే స్ఫురిస్తాయి. ప్రాథమిక దశలో పిల్లలు ఏ నేర్చుకున్నా ఆ భాషలోనే నేర్చుకుంటారు. కాబట్టి– అమ్మభాషను మాధ్యమంగా ఉంచాలనేది ఒక శాస్త్రీయ అవగాహన. ఈ అంశంలో ఏ దేశంలోనూ వేరే చర్చ లేదు. మన దేశంలో, ప్రత్యేకించి మన రాష్ట్రంలో ఆంగ్లభాషా మాధ్యమం ప్రాథమిక విద్యలోనూ విస్తారంగా ప్రవేశించింది. నేర్పడం, నేర్చుకోవడంలో ఇది ఎలాంటి ఫలితాలను ఇస్తుందో ఇటీవల ప్రథమ్ సంస్థ నిర్వహించిన సర్వే తేటతెల్లం చేసింది. ప్రాథమిక విద్య స్థాయిని దాటాక – అవసరాలరీత్యా ఒక విద్యార్థి ఎన్ని భాషలైనా నేర్చుకోవొచ్చు. వారు ఎన్నుకునే వృత్తిని బట్టి, నివసించే ప్రాంతాన్ని బట్టి భాషలను అనుసరించొచ్చు. కానీ, భాష కోసం ప్రాథమిక బోధనా మాధ్యమాన్ని మార్చాల్సిన అవసరం లేదు. ఆంగ్ల భాషా ప్రావీణ్యం కొన్ని వృత్తుల్లో, దేశాల్లో రాణించటానికి ఉపయోగపడొచ్చు. కానీ, అది ఉద్యోగాలను సృష్టించదు. ఆంగ్లం ఒక భాషే తప్ప– ప్రత్యేక వృత్తి నైపుణ్యం కాదు. కొద్దికాలంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రఖ్యాత కార్పొరేట్ సంస్థలు వేలాది ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. దానికి కారణం ఆర్థిక రంగంలో ఏర్పడ్డ సంక్షోభం తప్ప, భాష కాదు. ఇంగ్లీషు నేర్చుకుంటేనే ఉపాధి అవకాశాలు, లేకుంటే లేదన్నది పూర్తి వాస్తవం కాదు. శాస్త్ర సాంకేతిక విద్య, ఉన్నతవిద్యల బోధన ఎలాగూ ఆంగ్ల మాధ్యమంలోనే నడుస్తోంది. హైస్కూలు దశలోనూ ఆంగ్లం, హిందీ సబ్జెక్టులుగా ఉన్నాయి. సైన్సు, గణితం, సోషలు వంటి సబ్జెక్టులనూ ఇంగ్లీషులో నేర్పడం విద్యార్థుల అవగాహనకు గండి కొడుతుందని భాషా పరిశీలకులు అంటున్నారు.

### చెల్లుబాటు ఉంటే – తెలుగు వెలుగు

ఇంగ్లీషులో మాట్లాడితేనే, ఇంగ్లీషు తెలిస్తేనే పనులు జరుగుతాయి అన్న భావన బలంగా స్థిరపడేలా మన పాలనా యంత్రాంగం ఉంది. ఇది బ్రిటీషు పాలన మిగిల్చిన అవశేషం. ఏ భాష మనుగడ సాగించాలన్నా అది పరిపాలనా భాషగా ఉండాలి. మాతృభాష ప్రజల అన్ని అవసరాలనూ తీర్చగలగాలి. అప్పుడే దానికి మనుగడ. అన్ని కార్యాలయాల్లో ప్రజలు సమాచారం ఇచ్చిపుచ్చుకోవడం, సంభాషణలు తెలుగులోనే జరపడం వల్ల భాష పట్ల గౌరవం పెరుగుతుంది. తెలుగు మొత్తం సమాజపు భాషగా వికసిస్తుంది. తెలుగు కలకాలం వినపడాలన్నా, కనపడాలన్నా– అది అధికారిక హోదా పొందాలి. అన్నింటా చెల్లుబాటు కావాలి. చెల్లుబాటు జరిగినప్పుడు, జరుగుబాటు కుదిరినప్పుడు– భాషే కాదుబీ ఏదన్నా వర్ధిల్లుతుంది. వెయ్యేళ్లు బతుకుతుంది.

### తెలుగు భాషా చరిత్ర

భాష ఒక నిత్య ప్రవాహిని. పాయలు పాయలుగా మారి, అనేక క్షేత్రాల్లోకి చేరి, అక్కడి స్థానిక భాషాప్రవాహాల్లో సంగమించి, కొంత ఇచ్చి, కొంత తీసుకొని, కొంగొత్తగా అవతరించి.. ఆ క్రమంలో కొంత అంతరించి, కొంత కొత్తగా ఆవిర్భవించి.. నిర్విరామంగా సాగుతూ ఉంటుంది. ఇలా వందల ఏళ్ల నుంచి పరిణామం చెందుతూ ప్రవహిస్తున్న భాష జన్మస్థానం ఎక్కడీ అంటే ఆనవాళ్లను కచ్చితంగా కనుక్కోవడం కష్టమే! ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండింటా తెలుగు మాతృభాషగా ఉన్న వారి సంఖ్య దాదాపు తొమ్మిది కోట్లు. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో తెలుగు మాట్లాడేవారు మరో ఏడు కోట్ల మంది ఉంటారని ఒక అంచనా. ఈ విధంగా ప్రపంచంలోని ప్రజలు అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగుది 13వ స్థానం. రెండున్నర వేల సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు ప్రపంచ ప్రాచీన భాషల్లో ఒకటి. వెనీసుకు చెందిన వర్తకుడు నికొలో డా కాంటి మనదేశంలో పర్యటిస్తూ– తెలుగును చూసి, విని తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా అభివర్ణించాడు. ఎందుకంటే ఇటాలియన్ కూడా మన తెలుగు వలే అజంతా భాష.

### తెలుగు ఎక్కడ పుట్టింది?

తెలుగును ద్రావిడ భాషా వర్గానికి చెందినదిగా భాషా శాస్త్రకారులు వర్గీకరించారు. తమిళం, కన్నడం, మలయాళం, తోడ, తుళ, బ్రహ్మి తదితర భాషలు ద్రావిడం. ఇవి హిందీ, ఇతర దేశీయ భాషల వలె ఇండో ఆర్యన్ భాషలు కావు. ఈ భాషలు వర్ధిల్లే సమాజాల సంస్కృతి కూడా భిన్నమైనది. తెలుగు వారి భాషా సంస్కృతులు చాలా లోతైన పునాదుల మీద నిర్మితమై ఉన్నాయి. కావ్యాలు, గేయాలు, పద్యాలు, పాటలు, జానపదాలు, నృత్యాలు, వినోదాలు, విహారాలు, ఆచార వ్యవహారాలు అన్నిటా ప్రత్యేకత, వైవిధ్యమూ గల చరిత్ర తెలుగు వారిది. ఆర్యభాషలు ప్రవేశించకముందు ద్రావిడ భాషలు మనదేశమంతా విస్తరించి ఉండేవని.. కొంతమంది భాషా చరిత్రకారుల అభిప్రాయం. తెలుగు మూల మధ్య ద్రావిడ భాష నుంచి పుట్టింది. ఈ కుటుంబంలో తెలుగుతో పాటు కుయి, కోయ, కొలామి కూడా ఉన్నాయి.

క్రీ.శ మొదటి శతాబ్దంలో శాతవాహనులు సృష్టించిన 'గాథాసప్తశతి' ప్రాకృత పద్య సంకలనంలో తెలుగు పదాలు కనిపించాయి. తెలుగుభాష మాట్లాడేవారు శాతవాహన కాలానికి ముందే కృష్ణా, గోదావరి నదుల మధ్య భూభాగంలో నివసించేవారని ఒక అంచనా. తెలుగులోని స్పష్టమైన మొట్టమొదటి ప్రాచీన శిలాశాసనం 7వ శతాబ్దికి చెందినది. శాసనాల్లో మనకు లభించిన తొలి తెలుగు పదం 'నాగబు'. క్రీ.పూ.700 ప్రాంతంలో వచ్చిన ఐతరేయ బ్రాహ్మణం (రుగ్వేదంలో భాగం)లో మొదటిసారిగా 'ఆంధ్ర' అనే పదం జాతిపరంగా వాడారని భాషావేత్తలు చెబుతారు. మనకు తెలిసినంతలో ఇదే ప్రాచీన ప్రస్తావన. ఆ తరువాత బౌద్ధ శాసనాల్లోనూ, అశోకుని శాసనాల్లోనూ ఆంధ్రుల ప్రస్తావన ఉంది. క్రీ.శ.1000కి ముందు శాసనాల్లోగాని, వ్మాయంలో గాని తెలుగు అనే శబ్దం మనకు కానరాదు. 11వ శతాబ్దం ఆరంభం నుంచి 'తెలుంగు భూపాలురు', 'తెల్గరమారి', 'తెలింగకులకాల', 'తెలుంగ నాడొళగణ మాధవికెయ' వంటి పదాలు శాసనాల్లో వాడారు. 11వ శతాబ్దంలో నన్నయ్య కాలంనాటికి తెలుగు రూపాంతరంగా 'తెనుగు' అనే పదం వచ్చింది. 13వ శతాబ్దంలో మహమ్మదీయ చరిత్రకారులు ఈ ప్రాంతాన్ని 'త్రిలింగ' అని వ్యవహరించారు. 15వ శతాబ్దం పూర్వభాగంలో విన్నకోట పెద్దన్న తన కావ్యాలంకార చూడామణిలోనూ ఈ ప్రస్తావన చేశాడు. శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామం – అనే మూడు శివలింగక్షేత్రాల మధ్యభాగం త్రిలింగదేశమని, 'త్రిలింగ' పదం 'తెలుగు'గా పరిణామం పొందిందని ఒక సమర్థన. ఇది సంస్కృతీకరింపబడిన పదమే తప్ప మరోటి కాదనిబీ వాస్తవానికి తెలుగు అనేదే ప్రాచీన రూపమని చరిత్రకారుల అభిప్రాయం. 12వ శతాబ్దిలో పాల్కురికి సోమనాథుడు 'నవలక్ష తెలుంగు' అని వాడాడు. తొమ్మిది లక్షల గ్రామ విస్తీర్ణం గలిగిన దేశమని వర్ణించాడు.

నన్నయ్యకు పూర్వం నుంచి గ్రాంథిక భాష, వ్యావహారిక భాష స్వతంత్రంగా పరిణామం చెందుతూ వచ్చాయి. 20వ శతాబ్దం తొలినాళ్లలో వీటి మధ్య ఉన్న వ్యత్యాసాలు తీవ్ర వాదోపవాదాలకు దారితీసాయి. గ్రాంథికం ప్రమాణ భాష అని, స్థిరమైన భాష అని, దాన్ని మార్చకూడదని గ్రాంథిక భాషావాదులు భీష్మించారు. ప్రజల భాషనే గ్రంథ రచనలో ఉపయోగించాలని వ్యావహారిక భాషావాదులు వాదించారు. ఆఖరికి ప్రజల భాషే పైచేయి సాధించింది. గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం వంటివారు ఆ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. దీనికన్నా ముందే పోతన, సోమన, వేమన వంటివారు సరళమైన తెలుగులో సారస్వతం సృష్టించారు.

# ఎగిరే జింక - 3



41 ( కాశీ మజిలీ కథలు ) ఎ జరిగిన కథ : యువరాజు కందర్పుడు ఎగిరే జింకను ఎక్కి, ఒకసారి హిమాలయాలకు ఆవలి దేశానికి వెళ్లాడు. చావుతప్పి కన్నులొట్టపోయిన చందంగా.. చివరి నిమిషంలో మరణదండన నుంచి తప్పించుకున్నాడు. అక్కడినుంచి తిరిగివస్తూ మహారాష్ట్ర దేశపు యువరాణి మనోరమను చూశాడు. ఆమె నిద్రపోతుండగా ఆమె ఒంటిపై గంధపు పూతలు పూసి, ఆమెను తికమక పెట్టాడు.

మనోరమ ఆదమరిచి నిద్రపోతున్నది. ఆమెకు సమీపంలోనే నేలపైన చెలికత్తెలు నిద్రిస్తున్నారు. ఏమాత్రం సవ్వడి కాకుండా కందర్పుడు గదిలో ప్రవేశించాడు. మనోరమ చెంతకు చేరి, ముందురోజు రాత్రిలాగే కొంతసేపు ఆమె ఒంటిపై గంధపు పూతలు పూశాడు. పక్కనే ఒక తాంబూలం సిద్ధంచేసి ఉండటం చూసి.. అబ్బురపడుతూనే నోట పెట్టుకున్నాడు. 'ఓహో! ఈ తాంబూలంలో కస్తూరికంటే కర్పూరం ఎక్కువగా ఉంది. ఇది మగవాళ్లు వేసుకోదగినది. బహుశా దీన్ని నా కోసమే ఇక్కడ పెట్టి ఉంటారు' అనుకున్నాడు. కొద్దిసేపు నమిలిన తరువాత మనోరమ బుగ్గ మీద.. తాంబూల రసంతో ఒక పువ్వు బొమ్మ గీశాడు.అనంతరం తన పేరు చెక్కి ఉన్న ఉంగరాన్ని మనోరమ వేలికి ధరింపజేసి, ఆమె ఉంగరాన్ని తాను గ్రహించాడు. మనోరమతో కలిసి తాను విహరిస్తున్నట్లుగా ముందే గీసి ఉంచిన చిత్రపటాన్ని ఆమె తలగడ పక్కనే పెట్టేసి, అక్కడినుంచి నిష్క్రమించాడు.అంతలో తెల్లవారింది. యువరాణి మందిరం కోలాహలంగా మారింది. చెలికత్తెలందరూ చేరి, మనోరమను ఆట పట్టించసాగారు. బుగ్గపై పూసిన తాంబూల రసాన్ని, ఒంటిపై వేసిన చందన ముద్రలను, వేలికి పెట్టిన ఉంగరాన్ని పరిశీలిస్తూ రకరకాల వ్యాఖ్యలు చేశారు. కొంతసేపటికి దిండుపక్కనే ఉంచిన కందర్పుని బొమ్మను చెలికత్తె మధులిక ముందుగా గమనించింది."ఇతడెవరో నిజంగా దివ్యపురుషుడే. మనుషులలో ఇంతటి అందగాడు ఉంటాడంటే నేను నమ్మను" అన్నది మధులిక.

"మన యువరాణికి మాత్రం ఏం తక్కువ?! ఆయనకు సరిజోడీగానే ఉంది కదా!" అన్నది మరో చెలికత్తె.వారి మాటలతో మనోరమ సిగ్గుల మొగ్గయింది."సరే.. ఈవేళైనా మెలకువగా ఉండి, ఆ మన్మథుల వారిని పట్టుకోవాలి. పగటిపూట కాస్త ఎక్కువ నిద్రపో!" అని సలహా ఇచ్చింది మధులిక.ఆ రాత్రికి కావాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మధులిక ఆజ్ఞ ప్రకారం ఆవేళ రాత్రి మందిరంలో మిగిలిన వాళ్లెవరూ లేరు. యువరాణి మనోరమ తన హంసతూలికా తల్పంపై నిద్ర నటిస్తున్నది. దూరంగా తెరలమాటున మధులిక వేచి ఉన్నది. సరిగ్గా నాలుగు జాముల రాత్రివేళకు గవాక్షం నుంచి తన ఎగిరే జింకతో సరాసరిగా మందిరంలోకి వచ్చి వాలాడు కందర్పుడు. మనోరమ తల్పంపై కూర్చుని, ఆమె అందాన్ని చూస్తూ కొద్దిసేపు ఆనందించాడు. ఆ తరువాత యథాప్రకారం చందనపు గిన్నెను అందుకుని, ఆమె మేనికి పూత పూయబోయాడు.మనోరమ చటుక్కున చేయి పట్టుకుని.. "మధులికా! దొంగ దొరికాడు" అన్నది. వెంటనే మధులిక వచ్చింది. కందర్పుడు కొద్దిగా వెనక్కు తగ్గాడు. మధులిక అతనికి నమస్కరించి..

"అయ్యా! మీరెవరు?! మీది ఏ దేశం?! ఇక్కడికెలా వచ్చారు?" అని సౌమ్యంగా ప్రశ్నించబోయింది. కానీ, మనోరమ మాత్రం కోపం నటించింది.

"ఈ సాహసం ఏమిటో కనుక్కో! నిజం చెప్పకపోతే బంధించి చెరసాలలో పెడతామని చెప్పు" అన్నది.

ఆమె మనోభావాలను పసిగట్టి మధులిక..

"అయ్యా! మీ వేషధారణను బట్టి గుణశీల గౌరవాలు కలిగిన వారని అర్థమవుతున్నది. కానీ, ఎదుటి వారి మనోగతం తెలియకుండా ఇలా చేయవచ్చా?! మూడురోజుల నుంచి మీరు చేసిన పనులతో నిద్ర చెడగొట్టుకుని, మా చెలి ఎంత విరహ బాధను.. కాదు కాదు! మనోవేదనను అనుభవిస్తున్నదో తెలుసా?!" అని కళ్లు పెద్దవి చేసి అడిగింది.అందుకు కందర్పుడు అంతే మాటకారితనంతో.. "కామినీ! నేనేం చేయగలను? మన్మథుని శాసనాన్ని ఉల్లంఘించడం ఎంతవారికైనా సాధ్యం కాదు కదా! అయినా నీ సఖురాలికి ఇంత సౌందర్యమేల ఉండవలె? ఉన్నది పో.. ఆ సౌందర్యంతో నా మనసును దోచుకోవడం తగునా?! తప్పు మీ వద్ద పెట్టుకుని నన్ను నిందించడం న్యాయమేనా?!" అని ప్రశ్నించాడు.

ఆ మాటలు విని మనోరమ, మధులిక ఇద్దరూ పెదవులు బిగపట్టి కళ్లతోనే నవ్వుకున్నారు."మంచి తప్పే పట్టుకున్నారు. ముందు మీరెవరో చెప్పండి?" అని మళ్లీ గద్దించింది మధులిక.కందర్పుడు తన వృత్తాంతమంతా ఆమెకు వివరించి చెప్పాడు. మనోరమ తన హృదయాన్ని దోచుకున్న విధానాన్ని రసికత ఉట్టిపడేలా వర్ణించి చెబుతుంటే.. ఆమెకు విపరీతమైన సిగ్గు ముంచుకొచ్చింది. దూరంగా వెళ్లి, ఒక తెరమాటున నిలుచుండిపోయింది. అప్పుడు మధులిక.. "సఖీ! సిగ్గు పడతావెందుకు?! పాపం ఆయన దాచిపెట్టకుండా తన కథనంతా చెప్పాడు కదా! చేసిన తప్పునకు ఏ శిక్ష వేయాలో చెప్పు" అన్నది."తప్పు ఒప్పుకొన్నవారిని కాపాడటం మంచివాళ్ల లక్షణం" అన్నాడు కందర్పుడు.

"కుదరదు! తమరు చేసింది క్షమించే తప్పు కాదు. రాజపుత్రీ! నేనొక్కమాట చెబుతా విను. ఏ తప్పులు చేసి వీరు మిమ్మల్ని బాధించారో.. వాటినే మీరు కూడా వీరిపట్ల చేయడం ఈ నేరానికి తగిన శిక్ష" అంటూ చందనపు గిన్నెను మనోరమ చేతికి అందించింది.కందర్పుణ్ని మంచంపై కూర్చోబెట్టి, అతడి మేనికి చందనసేవ చేసింది మనోరమ. పూలమాలను మెడలో వేసి నమస్కరించింది. మధులిక మరో పూలమాలను కందర్పునికి అందించింది. దానిని అతడు మనోరమ మెడలో వేశాడు. అలా వారిద్దరి గాంధర్వ వివాహానికి సాక్ష్యంగా నిలిచిన మధులిక ఆ తరువాత అక్కడినుంచి తొలగిపోయింది. ఆ రేయి ఆ జంట ముచ్చట్లలో మన్మథుడు కృతార్థుడయ్యాడు.తెల్లవారిన తరువాత మధులిక వచ్చేసరికి ఇద్దరూ గాఢనిద్రలో ఉన్నారు. అప్పుడే చెలికత్తెలందరూ యువరాణి మందిరానికి వస్తున్నారు. వారిని ఆపడం ఎలాగో తోచక.."యువరాణీ వారికి అస్వస్థతగా ఉంది. ఈవేళ మీకందరికీ సెలవిచ్చారు" అని చెప్పింది మధులిక.ఆ వార్త ఎలాగో మహారాణికి తెలిసింది. ఆమె పరుగు పరుగున కూతురిని చూడటానికి వచ్చింది. మహారాణి రాక ముందుగా తెలుసుకున్న మధులిక యువరాణిని నిద్రలేపింది. ఆమె తడబడుతూ నిద్రలేచి, తల్లికి ఎదురువెళ్లింది. తనకు తేలికగానే ఉన్నదని, రాత్రి సరిగా నిద్రపట్టకపోవడం వల్ల కొంచెం ఎక్కువసేపు నిద్రపోయానని సమయోచితంగా చెప్పి.. తల్లిని వెనక్కు పంపేసింది మనోరమ.కందర్పుణ్ని నిద్రలేపి, రహస్యంగా జలకాలాడించి.. మధుర పదార్థాలతో భోజనం పెట్టింది. ఆనాటి నుంచి ఆరుమాసాల పాటు ప్రతిరాత్రి కందర్పుడు రహస్యంగా యువరాణి మందిరానికి రాకపోకలు సాగించాడు. ఎవరో అపరిచితుని వల్ల యువరాణి గర్భవతి అయిందనే వార్త అంతఃపురం అంతా వ్యాపించింది. ఆ వార్త వినగానే మహారాజు వీరసేనుడు ఆగ్రహోదగ్రుడు అయ్యాడు. అతికష్టం మీద మహారాణి ఆయన కోపాన్ని నిలువరించింది.

"ఇందులో నిజం ఉండకపోవచ్చు. శత్రువులెవరైనా కక్షకొద్దీ ఇలాంటి నీలివార్తలు వ్యాప్తి చేస్తూ ఉండవచ్చు. అమ్మాయిని నేను కనుక్కుంటాను" అన్నది మహారాణి.

"వద్దు! నేను చెప్పినట్లు చేయి" అంటూ వీరసేనుడు ఆమెకొక సలహా చెప్పాడు. దాని ప్రకారం బంగారపు రేకులు తెచ్చి, నువ్వుగింజలంత పరిమాణంలోకి చితక కొట్టించింది మహారాణి. వాటిని యువరాణి మనోరమ ఒంటికి పూసుకునే చందనంలో కలిపించింది. ఆ రహస్యాన్ని మనోరమ కానీ, కందర్పుడు కానీ గుర్తించలేదు. ఆ రాత్రంతా యువరాణితో గడిపిన కందర్పుడు తెల్లవారకముందే అక్కడినుంచి నిష్క్రమించాడు. రాజధాని నగరానికి పొలిమేర వరకు తన జింకపై ఎగిరి వెళ్లాడు. ఒక చెరువు గట్టున దిగి, దంతధావనం చేసుకోసాగాడు.అతను ఆకాశంలో ఎగురుతున్నప్పుడే, ఎండలో మెరిసే బంగారపు రేకుల ఆనవాళ్లను రాజభటులు గుర్తించారు. తెలివిగా అతణ్ని అనుసరించి వెళ్లి, చుట్టుముట్టారు. కానీ, బంధించేలోగా కందర్పుడు ఒడుపుగా ఎగిరిపోయాడు. చేసేదేమీ లేక విషయాన్ని మహారాజుతో విన్నవించుకున్నారు భటులు. నేరస్థుడు పట్టుబడక పోయినా, నేరం జరుగుతున్న సంగతి రూఢి అయింది. దాంతో రాజదంపతులు యువరాణిని తమ మందిరంలోనే కట్టడి చేశారు.'త్వరలోనే వచ్చి కలుసుకుంటాను' అని మధులిక ద్వారా కందర్పుడు సందేశం పంపాడు. ఆ దేశం నుంచి నేరుగా కుంభకోణానికి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులతో తన వృత్తాంతమంతా వివరంగా చెప్పాడు. కందర్పుడు మనోరమ గాంధర్వ వివాహానికి పెద్దల మద్దతు లభించింది. తొలినాటి ప్రేయసి అయిన సుభద్రను కందర్పుడు రెండోభార్యగా స్వీకరించాడు. మణివర్మ నుంచి ఎగిరే జింకను పెళ్లికానుకగా పొందాడు. మనోరమ చక్కని పిల్లవాణ్ని కన్నది. అతనికి నాగదత్తుడు అని పేరుపెట్టారు. కందర్పునికి పట్టాభిషేకం జరిగింది.కొంతకాలం తరువాత.. మళ్లీ ఎగిరేజింక సాయంతో దేశవిదేశాలు చుట్టిరావాలనే కోరిక కందర్పునిలో మొగ్గ తొడిగింది. మొదట్లో రాత్రిపూట మాత్రమే తన దేశాన్నంతా చూసుకుని, తెల్లవారేసరికి వచ్చేసేవాడు. ఆ తరువాత మెల్లిగా వారం, పదిరోజులపాటు ఇతర దేశాలకు కూడా యాత్రలు చేయడం మొదలుపెట్టాడు. కుంభకోణానికి నాలుగు దిక్కుల్లోనూ భరతఖండంలోని అన్ని దేశాల విశేషాలు కందర్పుడు తెలుసుకోగలిగేవాడు. ఆయా దేశాల్లోని మంచిని గ్రహించి, వాటిని తన పాలనకు ఉపయోగించుకునేవాడు. అలా రాజ్యక్షేమం, దేశాటన చేయాలనే కందర్పుని కోరిక ఒకేసారి నెరవేరుతూ ఉండేవి.కందర్పుడు ఒకనాడు ఎగిరే జింకతో గుర్తుతెలియని రాజ్యంలో దిగాడు. నగరంలోని వింతలన్నీ చూసుకుంటూ నడుస్తూ, అనుకోకుండా వేశ్యావాటికలోకి వెళ్లాడు. అక్కడ ఒక తగాదా కందర్పుని దృష్టిని ఆకర్షించింది. ఒక వేశ్యమాతను ఒక విటుడు బతిమాలుకుంటున్నాడు. ఆమేమో వాణ్ని ఛీ కొడుతూ, అసహ్యకరంగా తిడుతున్నది. "ఏరా దరిద్రచూడామణీ! మళ్లీ వచ్చావూ? ఎన్నిసార్లు తోలినా కుక్కలా తోకాడించుకుంటూ మళ్లీ మా గుమ్మంలోకే వస్తావేం?!" అంటున్నది."ఒక్కసారి విద్యావతిని పలకరించి పోతాను" అని బతిమాలుకుంటూ లోపలికి వెళ్ళాలని ప్రయత్నించాడా రసికుడు. వాణ్ని మెడబట్టి వీధిలోకి తోస్తూ..

"నక్క ఎక్కడ? నాకలోకం ఎక్కడ? విద్యావతి నీలాంటి దరిద్రుల ముఖమైనా చూడదు. పో ఇంటికి పో" అని తలుపేసుకుంది వేశ్యమాత."ఇంకా ఇల్లెక్కడుంది వల్లకాడు!? ఏట్లోకి పోవాల్సిందే!" అని గొణుక్కున్నాడు రసికుడు.కందర్పునికి అతనిపై జాలి కలిగింది.

"మిత్రమా! ఏం జరిగింది?" అంటూ ఆరా తీశాడు.అతడు అక్కడికి దగ్గరిలోని ఒక జనపదానికి అధికారి. ఒకనాడు దేవాలయంలో నాట్యం చేస్తుండగా విద్యావతిని చూసి, మనసు పారేసుకున్నాడు. తనకు కన్నెరికం చేయమని వేశ్యమాత అయిన రత్నావతిని బతిమాలుకున్నాడు. అలాగే చేస్తానని మాటిచ్చి, రోజూ ఇంటిచుట్టూ తిప్పించుకుంది. క్రమంగా ఆస్తిపాస్తులు, వస్తువాహనాలు లాగేసింది. కానీ, ఎన్నడూ విద్యావతి ముఖమైనా చూడనివ్వలేదు. తానామె కాలివేలైనా ముట్టుకుని ఎరగడు. తీరాచేసి ఇప్పుడేమో ఇంట్లోకి కూడా రానివ్వడం లేదు.

"దీనిమూలంగా దరిద్రుడినై చెడిపోయాను. మీరైనా కాస్త బుద్ధిచెప్పి పుణ్యం కట్టుకోండి!" అని కోరాడతను.

కందర్పుడు అతణ్ని ఓదార్చి.. "వేశ్యలు ఎంతకైనా తగినవారు. ఎంతటి పాపానికైనా ఒడిగడుతారు. వాళ్లనేం చేసినా పాపం లేదు. సరే! నేనామెకు బుద్ధి చెబుతాను. కొద్దిరోజులు ఓపిక పట్టు. నీ డబ్బంతా ముక్కుపిండి వసూలు చేస్తాను" అన్నాడు.అతడు నమస్కరించి వెళ్లిపోయాడు. ఆ తరువాత కందర్పుడు నగరంలోని ఒక కళాకారుని ఇంటికి వెళ్లాడు. తన జింకకు రంగు మార్చి, గరుత్మంతునిలా రెక్కలు కుట్టించాడు. శంఖు చక్రాలు, పద్మం, గద తయారు చేయించుకున్నాడు. ఒంటినిండా తిరునామాలు దిద్దుకుని అచ్చంగా విష్ణుమూర్తిలా వేషం వేసుకున్నాడు.

రెండుజాముల రాత్రివేళ జింకను పూరించి.. విద్యావతి శయన మందిరపు కిటికీ వద్ద ఆకాశంలో ఎగరసాగాడు.

# స్నేహం విలువ

మంగాపురంలో ఉండే శశి, లోకేష్, వివేక్, పవన్, ప్రసన్న ఐదుగురూ బాగా కలిసి తిరిగేవాళ్ళు. అందరూ కలిసే ఉంటారుబీ కలిసి తింటారుబీ కలిసి పని చేస్తుంటారుబీ కలిసి ఆడుకుంటారుబీ అందరి వయసూ ఇరవై సంవత్సరాలలోపే వుంటుంది.

అయితే వీళ్లలో ప్రసన్న మటుకు కొంచెం వేరుగా ఉండేవాడు. మిగతా నలుగురితోటే అని కాదుబీ అందరితోటీ అతను కొంత ఎడంగా ఉండేవాడు. మిగతావాళ్లంతా సహజంగా, మనస్ఫూర్తిగా కలిస్తే, ఇతను మటుకు తనదంటూ కొంత గిరి గీసుకున్నట్లు ప్రవర్తించేవాడు. మిగతా నలుగురి మధ్యా డబ్బుల లావాదేవీలు బాగా నడిచేవి. ఒకే వయసులోని యువకులు కావటంతో అందరూ డబ్బు సాయాలు బాగా చేసుకునేవాళ్ళు. కానీ ప్రసన్న మాత్రం తన సొంతం తను చూసుకునేవాడు. వేరే ఎవరికీ ఏమాత్రం సాయం చేసేవాడు కాదు. "డబ్బు విషయంలో వేరే ఎవ్వరినీ నమ్మకూడదు" అని అతని భావన.

ఒకసారి లోకేష్ వాళ్ల నాన్నకు ఆరోగ్యం పాడైందిబీ ఆయన పరిస్థితి చాలా ప్రమాదంలో ఉండింది. ఆయన్ని ఆసుపత్రికి తీసుకు వెళ్ళేందుకు డబ్బులు లేక లోకేష్ చాలా తంటాలు పడ్డాడు. ఆ సమయంలో మిత్రులు ముగ్గురూ అతనికి తమ దగ్గరున్న డబ్బులు ఇచ్చి సాయపడ్డారుబీ వాళ్ల అమ్మానాన్నల్ని అడిగి మరిన్ని డబ్బులు కూడా సమకూర్చారు. కానీ ప్రసన్న మాత్రం "నా దగ్గర ఏమీ లేవురా!" అన్నాడు తన చదువు తాను చదువుకుంటూ. ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు.

ఎలాగైతేనేమి, మొత్తానికి లోకేష్ వాళ్ల నాన్నకు ఆరోగ్యం కుదురుకున్నది. ఆయన మిత్రులందరికీ ధన్యవాదాలు చెప్పటమే కాక, లోకేష్ వాళ్లనుండి తీసుకున్న డబ్బుల్ని అణా పైసల్తో సహా తిరిగి ఇచ్చేసాడు. అయితే ప్రసన్న ప్రవర్తన వల్ల లోకేష్ మనసులో బాగానే గాయమైంది. ఒకరోజు అతను శశితో "శశీ, ఈ ప్రసన్న గాడు మా నాన్నకు ఆరోగ్యం బాగా లేనప్పుడు ఏ మాత్రం డబ్బు సాయం చేయలేదుబీ కనీసం చూడటానికి కూడా రాలేదు కదూ!" అనేసాడు. సరిగ్గా ఆ సమయానికి అటుగా వెళ్తున్న ప్రసన్న ఆ మాటల్ని పట్టుకొని మిగిలిన నలుగురి మీదా యుద్ధం ప్రకటించేసాడు. "మీరంతా ఒక్కటి కదా, అలాగే కానివ్వండి- ఇకపై నాతో మాట్లాడకండి!" అని మొండిగా వాళ్లనుండి విడిపోయాడు.

కాల క్రమంలో వీళ్లంతా చిన్నా చితకా పనుల్లో స్థిరపడ్డారు. అందరికీ ఏవో చిన్నా, పెద్దా కష్టాలు వస్తూనే ఉండేవిబీ మిత్రులు నలుగురూ ఒకరికొకరు సాయాలు చేసుకుంటూ వాటినుండి గట్టెక్కుతూ వచ్చారు.అయితే వాళ్లలో కలవని ప్రసన్న మటుకు తన సమస్యలతో తానే ఒంటరిగా పోరాడాల్సి వచ్చింది. ఒకసారి వాళ్ళ అమ్మకు ఆరోగ్యం బాగా లేక, ఇంట్లో ఉన్న డబ్బంతా హాస్పిటళ్ళకు ఇవ్వాల్సి వచ్చింది. ఎంత చేసినా ఆవిడ ఆరోగ్యం బాగవ్వక, మరిన్ని డబ్బులకోసం ఇల్లు అమ్మేయాల్సి వచ్చింది ప్రసన్నకు. అయినా పాపం, ఆవిడ బ్రతకనే లేదు.

అట్లా అనేక ఆటుపోట్లకు గురయ్యాక గానీ అతనికి తన స్నేహితులు గుర్తుకు రాలేదు. చూస్తే వాళ్ళు నలుగురూ ఇంకా కలిసి కట్టుగానే ఉన్నారుబీ అందరూ కులాసాగా ఉన్నారు! 'కలిసి బ్రతకటంలో బలం ఉంది' అని ప్రసన్నకు అప్పుడు అర్థమైంది. "స్నేహితులు ఉన్నంత కాలం వారి విలువ తెలియలేదుబీ తీరా దూరమయ్యాక అర్థమైంది- వారి విలువ!" అని పశ్చాత్తాప పడ్డాడు.వెంటనే తనంతట తానుగా మిత్రుల దగ్గరికి వెళ్ళి, తన తప్పును ఒప్పుకున్నాడతను- "నన్ను క్షమించండిరా! నేను మీతో చాలా దుర్మార్గంగా ప్రవర్తించాను. దానికి ఫలితం అనుభవించాను" అన్నాడు బాధగా మొహం పెట్టి.

వాళ్ళు అతన్ని ఊరడించి, నవ్వించి- "నలుగురికంటే ఐదుగురం ఇంకా బాగుండేవాళ్లం రా! ఇప్పటికైనా మళ్ళీ ఐదుగురం అయ్యాం! మంచిదే!" అంటూ ప్రసన్నని తమలో కలుపుకున్నారు.





# రామ చిలుకలు

ఒక చెట్టుపై రెండు రామచిలుకలు గూడు కట్టుకుని పిల్లలతో కలిసి సంతోషంగా ఉండేవి. ఒకరోజు అవి ఆహారం కోసం బయటకు వెళ్లినప్పుడు వేటగాడు చెట్టుపైన ఉన్న వాటి పిల్లలను తీసుకెళ్లాలని చూశాడు. అప్పుడు ఒక చిలుక వేటగాడి చేతికి చిక్కినట్టే చిక్కి తప్పించుకుంది. దగ్గరలో ఉన్న ఆశ్రమంలోని చెట్టుపై ఆశ్రయం పొందింది. మరో చిలుక మాత్రం వేటగాడి చేతుల్లో నుంచి తప్పించుకోలేకపోయింది. వేటగాడు ఆ చిలుకను ఇంటికి తీసుకెళ్లి పంజరంలో పెట్టాడు. కొన్నాళ్లకు ఆ రెండు చిలుకలు పెద్దవయ్యాయి. ఒకరోజు ఒక బాటసారి ఆ వేటగాడి ఇంటికొచ్చాడు. వాణ్ణి చూసిన చిలుక "ఓరి మూరు?డా! ఇక్కడ నీకేం పని. ఇంకొద్ది సేపు ఇక్కడ ఉన్నావంటే నీ తల పగలగొడతా!" అని పలికింది. దాంతో బాటసారి భయపడిపోయి అక్కడి నుంచి పరుగు అందుకున్నాడు. చివరకు ఆశ్రమాన్ని చేరి కాసేపు సేదతీరాలని నీడ



కోసం అటూ ఇటూ చూస్తుండగా, అదే చెట్టుపై ఉన్న మరో చిలుక "స్వాగతం మానవా! రండి, మా ఆశ్రమంలో సేద తీరండి"అని పలికింది. ఆ మాటలు విన్న బాటసారి "ఓ చిలుకా! నీవు ఎంత చక్కగా మాట్లాడుతున్నావు. ఇందాకే వేటగాడి ఇంటి దగ్గర ఒక చిలుకను చూశాను. ఆ చిలుక మాటలు చాలా అసహ్యంగా ఉన్నాయి" అన్నాడు. వేటగాడి దగ్గర ఉన్న చిలుక తన సోదరుడే అని గ్రహించింది. వేటగాడి ఇంట్లో ఉండడం వల్ల చిలుక అతడి లాంటి మాటలే నేర్చుకుంది. మరో చిలుక ఆశ్రమంలో ఉండటం వల్ల మంచి మాటలు నేర్చుకుంది. అందుకే మంచి సాంగత్యం వల్ల మంచి అలవాట్లు అబ్బుతాయంటారు.

# ముల్తానీ మట్టితో సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలు!



**ముల్తానీ మట్టి అనేది ప్రత్యేక సుగుణాలు గల ఓ రకమైన మట్టి పదార్థం. దీన్ని ఇంగ్లీష్ లో ఫుల్లర్స్ ఎర్త్ అని సంబోధిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా సౌందర్యం కోసం వినియోగించే ఎన్నో ఉత్పత్తుల్లో దీని భాగస్వామ్యం ఉంది. పారిశ్రామిక, మరెన్నో అవసరాలకూ దీన్ని వినియోగిస్తారు. ఈ మట్టితో ఉన్న ప్రయోజనాలేంటన్నది తెలుసుకుందాం...**

### ఈ మట్టిలో ఏమున్నాయి...?

హైడ్రస్ అల్యూమినియం సిలికేట్స్ (మినరల్స్) ఉంటాయి. వీటిలో మోంట్ మోరిల్లోనైట్, కాలినైట్, అట్టాపుల్జైట్, కాల్సైట్, డోలమైట్, క్వార్ట్జ్, క్యాల్షియం బెంటోనైట్, మెగ్నీషియం క్లోరైడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రపంచంలో అమెరికా, జపాన్, మెక్సికో దేశాల్లో దాదాపు 90 శాతం ముల్తానీ మట్టి తయారవుతోంది. చర్మ రక్షణ ఉత్పత్తిగా దీనికి పేరు. దీనిలో ఉండే మెగ్నీషియం క్లోరైడ్ తో మొటిమలు తగ్గిపోతాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా లభించే ముల్తానీ మట్టి రకాలన్నీ ఒకే కాంపౌండ్లతో ఉండవు. కొన్నింటిలో వేర్వేరు కాంపౌండ్లు ఉంటాయి. అయిన ప్పటికీ మొత్తం మీద ఈ మట్టిని సౌందర్య కోసం వినియోగించడ ం ఎక్కువగానే ఆచరణలో ఉంది. మన దేశం లో ఎక్కువ శాతం ఫేస్ ప్యాక్ ఉత్పత్తుల్లో ఇ ది తప్పకుండా ఉంటుంది. శిరోజాల సౌందర్యానికీ ఇది ఉపయోపడుతుంది. ముల్తానీ మట్టి వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు.

### ఉపయోగాలు...

సాధారణంగా ముల్తానీ మట్టిని ప్యాక్ లా వేసుకున్నప్పుడు బాగా గట్టిపడుతుంది. దీనిలో ఉన్న కాంపౌండ్లు చర్మంపైన ఉన్న మ ృత కణాలను పట్టేసుకుంటాయి. అలాగే, చర్మంలోపల ఉన్న నూనె, సెబమ్ ను సైతం తొలగిస్తాయి. ముల్తానీ మట్టిలో ఉన్న గుణాలతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం నిగారింపు, తెల్లగా మారేందుకు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ను తొలగించేందుకు ఇది ఉపయోపడుతుంది. చర్మంపైన మలినాలను కూడా తొలగించేస్తుంది. చర్మంపై ర్యాషెస్ ను కూడా తగ్గించే గుణాలున్నాయి.

### మెడపై నల్లగా ఉంటే...?

ముల్తానీ మట్టికి చర్మాన్ని పూర్తిగా శుద్ధి చేసే శక్తి ఉంది. చర్మంపై ఉన్న మురికిని శుభ్రంగా వదిలించేస్తుంది. దీంతో ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, గంధంచెక్క పొడితో కలిపి మెత్తటి పేస్ట్ లా చేసుకుని మెడపై ప్యాక్ లా వేసుకుంటే నల్లదనం తగ్గిపోతుంది. వారానికోసారి ఇలా చేస్తే చాలు.

### నల్లమచ్చలు, మచ్చలు

దీనిలో ఉన్న మినరల్స్ చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తొలగించడంలో ఉపయోగపడతాయి. ఇందుకోసం ఇంట్లోనే ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవాల్సి ఉంటుంది. ముల్తానీ మట్టి, పెరుగు, పొదీనా పొడి లేదా ఆకులు అవసరమవుతాయి. ముందుగా ముల్తానీ మట్టి, పెరుగు సమాన భాగాలను తీసుకుని పేస్ట్ లా కలుపుకోవాలి. 30 నిమిషాల తర్వాత పొదీనా కూడా ఒక భాగం తీసుకుని వీటితో కలిపేసుకోవాలి. దీన్ని నల్లమచ్చలున్న చోట ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ప్రతీ రోజూ వేసుకోతగిన ఈ ప్యాక్ తో కొన్ని రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇంకా ముల్తానీ మట్టిని, ఆలివ్ ఆయిల్, క్యారట్ గుజ్జును సమాన భాగాలుగా తీసుకుని ముఖంపై ప్యాక్ లా వేసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

### మొటిమలు

చాలా మంది యువతీ, యువకుల్లో కనిపించే సమస్య ఇది. మొటిమలను ముల్తానీ మట్టి తగ్గించడంతోపాటు మళ్లీ మళ్లీ తరచుగా రాకుండా నివారించగలదు. చర్మంలోని నూనె పదార్థాలను తీసివేస్తుంది. మొటిమలను, బ్లెమిషెస్ ను నియంత్రిస్తుంది. వేపాకుల పేస్ట్ ఒక చెంచాడు, రెండు చెంచాల ముల్తానీ మట్టి, చిటికెడు కర్పూరం, రోజ్ వాటర్ ను కలిపి పేస్ట్ లా కలుపుకోవాలి. దీన్ని మొటిమలపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. వారానికోసారి వేసుకుంటే సరిపోతుంది.

### జిడ్డు చర్మం గల వారు

జిడ్డు చర్మం గల వారికి తరచుగా మొటిమలు వస్తుంటాయి. అందుకే జిడ్డు చర్మం గల వారు ముల్తానీ మట్టి రెండు చెంచాలు, ఒక చెంచాడు టమాటా జ్యూస్, పావు చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె అన్నీ కలిపి ముఖంపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి.

కమలా లేదా నారింజ పండ్ల తొక్కల పొడి, ముల్తాని మట్టిని సమాన భాగాలుగా తీసుకుని రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖంపై అప్లయ్ చేసుకుని ఆరిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల అధికంగా ఉన్న నూనె తొలగిపోయి చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయని ఢిల్లీకి చెందిన చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ దీపాలి భరద్వాజ్ చెబుతున్నారు.

### పాలిపోయిన చర్మానికి

ఎండకు పాలిపోయిన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకురావడంలో ముల్తానీ మట్టి మంచిగా పనిచేస్తుంది. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, చెంచాన్నర కొబ్బరి నీరు, చెంచా పావు పంచదార కలిపి ముఖం, మెడపై రాసుకుని 20 నిమిషాల తర్వాత బాగా ఎండినట్లు అనిపిస్తే తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. ముల్తానీ మట్టిని, ఏదైనా సహజ నూనెతో కలిపి ప్యాక్ లా కూడా వేసుకోవచ్చు. ఎండలోకి వెళితే ముఖంతోపాటు పలు ఇతర భాగాల్లోనూ చర్మం పాలిపోతుంది. అందుకోసం ఇదే మిశ్రమాన్ని శరీరమంతా ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. వారానికోసారి ఈ విధానం కొనసాగించొచ్చు. ఎండదెబ్బ ప్రభావం బాగా ఉన్న చోట దీన్ని ప్యాక్ లా వేసుకుంటే ఉపశమనంగా ఉంటుంది. చర్మానికి కొత్త శక్తి కూడా వస్తుంది. బాగా వేడిగా ఉన్నప్పుడు ముల్తానీ మట్టిని నీటితో కిలపి శరీరమంతటికీ రాసుకుని కొం సమయం తర్వాత స్నానంచేస్తే ఉపశమనంగా ఉంటందన.



### సాగిపోయే చర్మానికి

వయసు మీద పడుతున్న కొద్దీ చర్మం సాగిపోయే గుణం పెరుగుతుంది. ముడతలు పడతాయి. అటువంటి వారు ముల్తానీ మట్టి సాయం తీసుకోవచ్చు. నేటి రోజుల్లో బాగా ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, నిద్ర తక్కువ కావడం వల్ల మధ్య వయసులోనూ చ ం ్మ ం సాగుదల కనిపిస్తోంది.

ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టి అంతే మొత్తం పెరుగుతో కలుపుకోవాలి. పెరుగు లేకపోతే నీరు వాడుకోవచ్చు. ఓ గుడ్డును తీసుకుని అందులోని ద్రవాన్ని ఈ మిశ్రమంతో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపిన తర్వాత ముఖం, ముడతలు కనిపించే చోట ప్యాక్ లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే సరిపోతుంది.

### మ ృత చర్మం తొలగింపునకు

చర్మంలోని మ ృత కణాలను తొలగించడంలో ముల్తానీ మట్టికి మంచి పేరుంది. చర్మంలోని పొరల్లో ఉన్న మ ృత కణాలను ఇది తొలగిస్తుంది. దీంతో చర్మం గాలిని పీల్చుకోగలుగుతుంది. ముల్తానీ మట్టిని తేనె, బాదం లేదా జీడిపప్పు కలిపి మిక్సర్ లో పేస్ట్ లా చేసుకోవాలి. దీంతో ముఖాన్ని రుద్దుకుంటే మ ృత కణాలు, మురికి, నూనె, వైట్, బ్లాక్ హెడ్స్ అన్నీ పోతాయి.

### చర్మం ప్రకాశవంతంగా మారేందుకు

చర్మం నిగారింపునకు ముల్తానీ మట్టి మంచి పరిష్కారం. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, ఒక స్పూను పెరుగు, ఒక స్పూను కీరదోస, రెండు చెంచాల శనగ పిండి, పాలు అన్నీ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖం, మెడపై రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

### నల్లమచ్చలు

కళ్ల కింద నల్లటి వలయాలు, మెడపై, ముఖంపై నల్లమచ్చలు కొందరిలో కనిపిస్తుంటాయి. అటువంటి వారు ఒక ఆలుగడ్డ కోరులో సగం తీసుకుని దానికి తాజా నిమ్మరసం, ముల్తానిమట్టి, ఒకస్పూను తాజా వెన్న కలిపిన మిశ్రమాన్ని కళ్లు మూసుకుని చుట్టూ కళ్లపై ప్యాక్ లా వేసుకోవాలి. అరగంట తర్వాత కడిగేసుకోవాలి.

### కొత్త చర్మం

చర్మం తాజాదనంతో నిగారింపు సంతరించుకోవాలంటే అందుకు... ఆరెంజ్ తొక్కల పొడి, మంచి గంధం పొడి, ముల్తాని మట్టి, వీటికి శనగపిండి, తులసి ఆకుల పొడిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖంపై ప్యాక్ వేసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తాజాదనంతో మెరిసిపోతుంది.

అలాగే చర్మంలోని మ ృత కణాలు, మురికి వదిలిపోవాలంటే నిమ్మరసం, పంచదార, సగ్గుబియ్యం, ఒక టీ స్పూను ముల్తానీ మట్టిని తీసుకోవాలి. ముందు సగ్గుబియ్యాన్ని, నిమ్మరసంతో కలిపి ఓ పాత్రలో ఉంచి పొయ్యి పైన తక్కువ మంటపై ముద్ద అయ్యే వరకు ఉంచి దింపేయాలి. చల్లబడిన తర్వాత దానికి పంచదార, ముల్తాని మట్టి చేర్చి బాగా కలుపుకోవాలి. ముఖంపై కళ్ల భాగం మినహా మిగిలిన ప్రాంతంలో దీన్ని రాసుకోవాలి. పది నిమిషాల తర్వాత టవల్ ను వేడి నీటిలో ముంచి దాంతో ముఖంపై ఉన్న ప్యాక్ ను మెల్లగా తొలగించుకోవాలి. తర్వాత మామూలు నీటితో ముఖాన్ని కడిగేసుకని మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

### మెరిసే జుట్టుకోసం

ముల్తానీ మట్టి శిరోజాల సౌందర్యానికీ మంచిగా ఉపయోపడుతుంది. మూడు చెంచాల ముల్తానీ మట్టిని కోడిగుడ్డు సొనతో కలిపి, దీనికి నిమ్మరసం, ఉసిరి రసం, ఒక స్పూన్ బీరు కలిపి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకుంటే సరిపోతుంది.

### అందమైన పెదాలకు

ముల్తానీమట్టిని పెదాలకు పూతలా వేసుకోవడం వల్ల వాటికి కొత్త అందం వస్తుంది. ముల్తానీ మట్టి రక్తప్రసరణ సరిగా జరిగేందుకు తోడ్పడుతుంది. దీంతో పెదాలు ఎర్రగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వస్త్రాలపై మరకలు తొలగించడంలోనూ ముల్తానీ మట్టి ఉపయోపడుతుంది. కొన్ని రకాల సబ్బుల్లో దీన్ని ఒక పదార్థంగా ఉపయోగిస్తున్నారు.

**వేసవిలో మేకప్ అంటే కాస్త అసౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ ఈ కాలంలో వేడుకలు చాలానే ఉంటాయి. అందుకే సహజ అందానికి మేకప్ తోడవ్వడం తప్పనిసరే. అయితే చెమట, ఉక్కబోత వంటివాటివల్ల వేసుకున్న మేకప్ తొందరగా చెదిరిపోకూడదంటే... కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**



# చెమటకు చెదరకుండా...

క్లెన్సర్: మేకప్ వేసుకోవడానికి ముందు నాణ్యమైన క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు పచ్చిపాలల్లో కాస్త సెనగపిండి కలిపి ముఖానికి రాసుకుని శుభ్రం చేసుకోవచ్చు.

జిడ్డు లేకుండా: కొందరి చర్మం బాగా జిడ్డుగారుతుంది. అలాంటివారు ముందు ఆయిల్ ఫ్రీ ప్రైమర్‌ని రాసుకోవాలి. దీనిలో ఫేస్ ప్రైమర్, ఐ ప్రైమర్ అని విడివిడిగా ఉంటాయి. దేనికి దాన్నే వాడుకోవాలి. ఎస్‌పీఎఫ్ లేని ఫౌండేషన్‌ను ఈ కాలంలో వాడుకోవడం మేలు. లేదంటే వేసవి ఉక్కబోతకు ముఖం అంతా తెల్లగా ప్యాచ్‌లుగా కనిపిస్తుంది.

ఈ కాలంలో మేకప్ ఎంత తక్కువ ఉంటే అంత మంచిదనే ప్రాథమిక నియమాన్ని తప్పకుండా పాటించాలి.

కళ్లకు: దీనికి ప్రైమర్ వేశాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంటే మ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ చాలా తాజాగా కనిపిస్తుంది. వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, షాడో, మస్కారా, అండర్ ఐ కన్సీలర్‌లు వాడటం వల్ల ఐ మేకప్ ఎండకు కరగకుండా ఉంటుంది.

పెదాలు: ఈ కాలంలో పెదాలకు లిప్‌స్టిక్ వేసుకోకపోవడమే మంచిది. ఒకవేళ తప్పదనుకుంటే ముందుగా పెదాలకు స్క్రబ్ చేసుకోవాలి. తరువాత లిప్‌బామ్ రాసుకోవాలి. అదయ్యాక పెన్సిల్‌తో లిప్‌లైన్ గీసుకుని లిప్‌గ్లాస్ వాడటం మేలు. తప్పదనుకుంటే గులాబీ, పీచ్, కోరల్ రంగులు ఎంచుకోవచ్చు.

సన్‌స్క్రీన్‌లోషన్: మేకప్ వేసుకునే ముందు... అంటే కనీసం గంట ముందు సన్‌స్క్రీన్‌లోషన్ వాడాలి. సన్‌స్క్రీన్ వాడాలనకునేవారు ఫౌండేషన్ క్రీమ్‌తో కలిపి రాసుకోవాలి. జిడ్డు చర్మం కలవారు మేకప్ వేసుకునేందుకు కొన్ని నిమిషాల ముందు... కాస్త సన్‌స్క్రీన్ పట్టించుకుంటే చాలు.



# వ్యాయామం తరువాత... చేయాలిలా!

**కొందరు వ్యాయామం పూర్తవడం ఆలస్యం... హడావుడిగా ఇతర పనుల్లో నిమగ్నమవుతారు. అలా చేయడం సరికాదంటారు ఫిట్‌నెస్ నిపుణులు.**

వ్యాయామం చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. శరీరం మళ్లీ మామూలు స్థితికి రావాలంటే... వ్యాయామం తరువాత దాహం తీరేలా నీళ్లు తాగాలి. అప్పుడే డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాదు.

తీవ్రంగా కసరత్తు చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతాయి. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. వీటన్నింటినీ అదుపులో ఉంచాలంటే... వ్యాయామం తరువాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. కాసేపటి తరువాత చురుగ్గా మారిపోతారు.

వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయడం మంచిది. స్వేద రంధ్రాలు మామూలు స్థితికి చేరుకుంటాయి. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటారు. చెమట పట్టిన దుస్తులు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని మరవకండి.

ఓ గంట, గంటన్నరసేపు వ్యాయామాలు చేశాక... ఇంటికి వచ్చేయడం కాదు. శరీరాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. ఒక్కో శరీర భాగాన్ని ముప్పై సెకన్ల పాటు స్ట్రెచ్ చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.



అలసిన శరీరానికి శక్తి కావాలంటే... ఏదో ఒకటి తప్పకుండా తినాలి. దీన్ని పోస్ట్ వర్కవుట్ మీల్ అంటారు. గుడ్డు తెల్లసొన, రెండు ఇడ్లీ... ఇలా ఏవో ఒకటి తీసుకోవడం అవసరం. ముఖంపై చెమట ప్రభావం పడకుండా ఉండాలంటే... చర్మానికి కొద్దిగా గులాబీనీరు రాసుకోవాలి. అవసరం అనుకుంటే... తలస్నానం చేయడం మంచిది.

# చేద్దాం సహజ సీరమ్

**జుట్టు ఆరోగ్యంగా, చిక్కుల్లేకుండా ఉండాలంటే... నిపుణులు సీరమ్ సూచిస్తారు. కానీ అలాంటి సీరమ్‌ను ఇంట్లో సహజ పదార్థాలతో తయారు చేసుకోవచ్చు. ఎలాగంటే...**



కాఫీ తేనెతో: నాలుగు పెద్ద చెంచాల కాఫీపొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో రెండు పెద్ద చెంచాల తేనె, నాలుగు పెద్ద చెంచాల వేడినీరు పోసి బాగా కలపాలి. జుట్టును తడిచేసుకుని ఈ మిశ్రమాన్ని పట్టించాలి. ఇరవై నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి. కాఫీ జుట్టును ద ృఢంగా మారుస్తుంది. రంగు కూడా ఇస్తుంది. తేనె మెరిసేలా చేసి, జుట్టును తేమగా ఉంచుతుంది.



కలబంద, కొబ్బరినూనెతో: అరకప్పు కొబ్బరినూనెలో గుప్పెడు గోరింటాకు వేసి పొయ్యిమీద పెట్టాలి. నూనె మరిగి, రంగు మారాక తీసేయాలి. తరువాత వడకట్టి, చల్లారనివ్వాలి. అందులో నాలుగు పెద్ద చెంచాల కలబంద గుజ్జు, మూడు పెద్ద చెంచాల జోజోబా నూనె, నాలుగైదు చుక్కల చొప్పున విటమిన్ ఈ నూనె, లావెండర్ నూనె కలపాలి. సీరమ్ సిద్ధమైనట్లే. దీన్ని సీసాలోకి తీసుకుని భద్రపరచుకోవాలి. తలస్నానం చేశాక దీన్ని చాలా కొద్దిగా రాసుకుంటే చాలు.



సోయానూనెతో: రెండు పెద్ద చెంచాల చొప్పున సోయా నూనె, కొబ్బరినూనె, ఆలివ్‌నూనె, జోజోబానూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి సీసాలోకి తీసుకోవాలి. గోరువెచ్చగా చేసుకుని తలకు రాసి, మర్దన చేయాలి. ఇరవైనిమిషాలయ్యాక కడిగేయాలి. జుట్టు పట్టులా మెరుస్తుంది.

